ఆంధ్రసాహిత్య
పరిషత్పత్త్రిక.

సంపుటము ౧౮. { శుక్ల నామసంవత్సరము జేష్ఠాషాఢమాసములు. } సంచిక ౨.

హర్షవర్ధనుని చరిత్రము.

శ్రీయుత్ మేడేపల్లి వేంకట రమణాచార్యులుగారు—విజయనగరము.

నవనీతాపజిహీర్షఁ గుంభమున విన్యస్తాత్మహస్తాబ్జుఁ డా
నవలోకించి సుదామ మొందు గొని రోషావిష్టయై వచ్చు మా
తవెనం జూచి చలత్పదుం డగుచుఁ దద్ధామంబున న్నిల్వఁగా
నవలం బాఱఁగలేక కంపయుతు మాయాచోరుని న్గొల్చెదన్.

మనసంస్కృతవాఙ్మయములో నున్నపురాణములు, కావ్యములు, ఇతర గ్రంథములు మాహాత్మ్యపరము లైనవర్ణనలు, ఉత్ప్రేక్షలు, అతిశయోక్తులు, అత్యుక్తులు మొదలగువానిచే నిండియున్నవి గాని వాస్తవచరిత్రమును దెలియఁజేయునవి కావు. వాస్తవచరిత్రమును జెప్పుగ్రంథము లతివిరళముగా నున్నవి. కల్హణుని రాజతరంగిణి- ఇది కాశ్మీరదేశము నేలినరాజులచరిత్రము- బిల్హణుని విక్రమాంకదేవచరిత్రము- ఇది చాళుక్యవంశపురాజులచరిత్రము- హర్షచరిత్రము- బాణకవివిరచితము. ఇది సప్తమశతకమం దుత్తరహిందూస్థానము నేలిన హర్షవర్ధనునిచరిత్రము. దీనికి గద్యకావ్యములలో నాఖ్యాయిక యనిపేరు. బాణునిరెండవగ్రంథ మయినకాదంబరికిఁ గథయని పేరు.

'కర్తృవంశప్రశంసాస్యాత్ యత్ర గద్యేనవిస్తరాత్
కన్యాహరణసంగ్రామవిప్రలంభవిపత్తయః
భవంతియత్రదీప్తాశ్చ రీతివృత్తిప్రవృత్తయః

ఉచ్ఛ్వాసైశ్చ పరిచ్ఛేదో యత్ర యా చూర్ణకోత్తరా
"వక్త్రం వా పరవక్త్రం వా యత్ర సాఖ్యాయికా స్మృతా"

అని యాఖ్యాయికాలక్షణము.

శ్లోకైః స్వవంశం సంక్షేపా త్కవి ర్యత్ర ప్రశంసతి
ముఖ్యస్యార్థావతారాయ భవేద్యత్రకథాంతరమ్
పరిచ్ఛేదో నయత్రస్యా ద్భవే ద్వాలంబకైః క్వచిత్
సా కథానామ తద్గర్భే నిబధ్నీయా చ్చతుష్పదీమ్.

ఆఱవశతాబ్దమం దున్నసుబంధునివాసవదత్తను జూచి యాశైలి ననుసరించి తన ప్రతిభావిశేషముచే విపులముగా, కాదంబరీహర్షచరిత్రములను రచించెను. మఱికొంతకాలమున కీగ్రంథముల ననుకరించి వాదీభసింహుఁడు గద్యచింతామణిని ధనపాలుఁడు తిలకమంజరిని వ్రాసిరి. కాని యవి బాణుని ప్రబంధములవలె నంతరసవంతములై యుండలేదు.

హర్షచరిత్రము గ్రంథకర్తను గుఱించి గ్రంథనాయకుఁడైన హర్షవర్ధనుగుఱించి కొంతసత్యమైనవృత్తాంతమును దెలుపుచున్నది. మొదటిమూఁడుచ్ఛ్వాసములయందు బాణుఁడు స్వీయచరిత్రను యథార్థముగా వ్రాసెను. మిగిలినయుచ్ఛ్వాసపంచకమందుఁ దనకుఁ బ్రభువు పోషకుఁడునైనహర్షవర్ధనుని వంశోత్పత్తి, వంశచరిత్రము, అతని జననము, పట్టాభిషేకము, దండయాత్రలు రాజ్యపరిపాలనక్రమము, అతనియేలుబడిలో భరతఖండముయొక్క యుచ్చస్థితి మతము, విద్య, సంఘస్థితి మొదలగు ననేకవిషయములను బ్రతిపాదించెను. బాణుఁడు హర్షచరిత్రలో వ్రాసినహర్షునివృత్తాంతము చీనదేశపుయాత్రికులగు హుయాన్ధసాంగు, యువన్ చంగ్, ఇత్సింగు మొదలగువారు ఆకాలమందీదేశమునకుఁ గష్టములకోర్చి వచ్చిచూచి చైనాభాషలో వ్రాసిన వృత్తాంతముతో సంవదించుచున్నది. ఈగ్రంథము పూర్వకాలమందు భరతఖండము నేలిన మహారాజులలో ముఖ్యతముఁడగునీహర్షునిచరిత్రమును వ్రాసిన చరిత్రకారుల కమితసహాయము నొనరించెను.

ఈకవి తనవంశమున కుత్కర్షము నాపాదించుటకు సరస్వతీసంబంధనివేదక మగునొకకథను గల్పించి గ్రంథాదియం దుంచెను. అదియెట్లనఁగా:—

ఒకకాలమందు బ్రహ్మ సత్యలోకమందు సరస్వతీసమేతుఁడై దేవతలు బ్రహ్మర్షులు సిద్ధులు సాధ్యులు మొదలగువారు తన్నుఁబరివేష్టించి యుపాసింపఁ

గాఁ బేరోలగంబున నుండె. అపుడు సభలోనున్న వా రనేకవిధములఁ బరమేష్ఠిని నుతించిరి. వారిలో నతికోపశీలుఁ డగుదుర్వాసుఁడు సామములఁ బాడుచు స్వరముఁ దప్పెను. అది విని సరస్వతి పక్కున నవ్వెను. అందుపై దుర్వాసుఁడు కుపితుఁడై మర్త్యలోకమునకుఁ బొమ్మని సరస్వతి శపించెను. అంతఁ జతుర్ముఖుఁడు సరస్వతి యొకపుత్త్రుఁడు లభించువఱకు భూలోకమం దుండవలయు ననియుఁ దరువాత మరలఁ దనలోకమునకు రావచ్చు ననియు నాదుర్వాసుని శాపమును మార్చెను. సరస్వతియు మునిశాపమును మన్నించి సావిత్రితోఁ గూడి మర్త్యలోకమును బ్రవేశించి శోణనదీతీరమం దున్నయరణ్యములో నొక యాశ్రమమును గల్పించుకొని యచట నివసించియుండెను. ఇట్లుండగా నొక దినమందు ప్రాతఃకాలమున నశ్వహేషాధ్వని వినఁబడెను. ఇట్టివిజనారణ్యమందు గుఱ్ఱపుసకిలింత వినవచ్చుటకుఁ గారణం బేమి యని విచికిత్స గలదియై సరస్వతి విపినమధ్యంబునఁ గొంతద వ్వరిగి చూడఁగా నాశ్వికబృందానుయాతుం డున్నతహయారూఢుండు రూపజితమారుండు నగునొకఋషికుమారకుని, వాని వెనుకఁ జనుదెంచుచున్న యొకవృద్ధుని గాంచెను. వారుభయులు సావిత్రిసరస్వతులను జూడవచ్చిరి. వారిరువురికి వనవాసోచితమగు నతిథిసత్కారమును జలిపి సేమం బరసి యావృద్ధు నుద్దేశించి సావిత్రి "ఆర్యా! ఇక్కుమారుం డెవ్వఁడు? ఇతనితలిదండ్రు లెవ్వరు? ఎచటినుండి యెచటికిఁ బోవుచున్నా" రని యడుగ నాస్థవిరుండు "ఇతఁడు చ్యవనఋషికి శర్యాతిమహారాజపుత్త్రిక యగుసుకన్యయందు జనించిన సుపుత్త్రుఁడు. ఇతనిపేరు దధీచి. పుట్టినది మొదలుకొని యీదిన్నవాఁడు మాతామహునియింటనే యుండెను. సకలవిద్యాపారంగతుఁడై యౌవనవయస్సులోనున్న వీనిఁ జూడవలె నని తండ్రి కోరఁగాఁ బితృసదనంబునకుఁ బోవుచున్నాఁడు. నేనాతని కానుయాత్రికుఁడను. నాపేరు వికుక్షి. చ్యవనాశ్రమ మిచటి కాసన్నమే యని పలికెను. కొంతసేపుండి దధీచి వికుక్షులు సరస్వతీసావిత్రులయభ్యనుజ్ఞ వడసి యథాభిలషితదేశంబునకుఁ బోయిరి. అంత సరస్వతి దధీచి రూపలావణ్యాదులను వీక్షించి యాతనియం దనురక్తచిత్తయయ్యె. దధీచియు సరస్వతీసక్తమానసుం డయ్యె. ఇట్లు వారిద్దఱు సంజాతపరస్పరానురాగులై యొకసంవత్సర మొకచోట సుఖముగా నుండిరి. సరస్వతిగర్భవతియై యొకపుత్త్రుని గాంచెను. వానిపేరు సారస్వతుఁడు. సరస్వతి యాతనయుని దనప్రభావముచేఁ జతుర్దశవిద్యావిశారదుని

చేసి దధీచి కొప్పగించి సావిత్రి బ్రహ్మలోకంబునకుం జనియె. దధీచియు సరస్వతీవియోగసంతప్తహృదయుండై తనకుమారుని తమ్మునిభార్య యయిన అక్షమాలయను దాని కొప్పగించి తపశ్చర్యారతుండై యరణ్యంబున కేగె. అక్షమాలయు నాసారస్వతుని జన్మదినమందే యొకసుతుని గనెను. వానిపేరు వత్సుండు. కొంతవయస్సు వచ్చినతరువాత సారస్వతుండు తనసోదరుండైన వత్సునికి సమస్తవాఙ్మయము సంక్రమింపంజేసి తప స్సొనరించుబుద్ధితోఁ దండ్రి యొద్దకుం బోయెను.

ఆవత్సుని వలన నొకపరిశుద్ధబ్రాహ్మణవంశ ముత్పన్నమయ్యె. కాలక్రమమున నావంశమందు కుబేరుం డనునొకద్విజశ్రేష్ఠుండుపుట్టెను. వాని కచ్యుతుండు, ఈశానుండు, హరుండు, పశుపతి కొడుకులు. వారిలో పశుపతికి అర్థపతి యనువాఁడు తనయుఁడు. ఆయర్థపతికి భృగువు, హంసుఁడు, శుచి, కవి, మహీదత్తుండు, ధర్ముండు, జాతవేదుండు, చిత్రభానుండు, త్ర్యక్షుండు, అహిదత్తుండు, విశ్వరూపుండునని పదునొకండ్రు తనయులు కలిగిరి. వారిలోఁ జిత్రభానుఁ డనువానికి రాజదేవియను బ్రాహ్మణియందు బాణుఁ డుదయించెను. ఇతనిశైశవమందే తల్లి మృతినొందెను. కొంతకాలము తండ్రియే యితనిని సంరక్షించి వార్ధకము రాకమున్నె యతఁడును గాలధర్మము నొందెను. బాణుఁడు బాల్యమందు వేదములను శాస్త్రములను జదివి మహావిద్వాంసుఁడై యున్నను యౌవనదశలో స్వైరవిహారము గలవాఁడై మిత్రులఁ గొందఱిని వెంటఁబెట్టుకొని దేశాటనముఁ జేయనారంభించెను. హర్షచక్రవర్తి సోదరుఁడైన కృష్ణరాజితనికి రాజదర్శనము కొఱకు రమ్మని వార్తనంపఁగా వెళ్ళి చక్రవర్తిని జూచి మరల నిజనివాసంబున కేతెంచె. ఈ బాణుని కనేకులు మిత్రులుండిరి. వారిలోఁ గొందఱు విద్వాంసులు, కవులు, పౌరాణికులు, గణకులు, మఱికొందఱు గాయకులు, నర్తకులు, ఇంద్రజాలికులు, చిత్రకారులు. వీరితో నెల్లపుడుఁ గలిసియుండెను.

ఒకనాఁ డీతనిమిత్రులలో నొకఁడైన సుదృష్టి యనువాఁడు రక్తకంఠముతో వాయుపురాణమును జదువుచుండగాఁ దక్కినవా రందఱుఁ గుతూహలముతో వినుచుండిరి. అపుడు సూచీబాణుఁ డనువండి-

“తదపి మునిగీత మతిపృథు తదపి జగద్వ్యాపి పావనం చరితమ్
హర్షచరితా దభిన్నం ప్రతిభాతి హి మే పురాణమిదమ్”

అని యొకశ్లోకమును జదివెను.

అది విని బాణునిమిత్రు లందఱు హర్షునిచరిత్రమును దమకుఁ జెప్పుమని ప్రార్థించిరి. అందుపై బాణుఁడు హర్షచరిత్ర మిట్లు వారికిఁ జెప్పఁ దొడంగె.-

స్థాణ్వీశ్వర మనునొకదేశవిశేషము కలదు. దానిలో శ్రీకంఠ మను జనపద మొకభాగము. దానిని పుష్పభూతి యనురాజు పాలించెను. అతఁడు బాల్యమునుండి పరమమాహేశ్వరుఁడు అతనిమిత్రులు సచివులు భృత్యులే కాక యతనిదేశమం దున్నప్రజ లందఱు శివభక్తులు. ఆకాలమునందు భైరవాచార్యుఁ డనునొకద్రవిడదేశపు సన్న్యాసి సకలశైవతంత్రవిశారదుఁడు శివభక్తుఁ డుండెను. అతనిప్రసిద్ధి లోకమంతట వ్యాపించెను. పుష్పభూతియు శివభక్తుఁడు గావున నాభైరవాచార్యుని జూచుటకుఁ గుతూహలము గలవాఁడై యుండెను. ఇట్లు కొంతకాలము గడచినపిమ్మట నొకనాఁ డాతనిశిష్యుఁడు వచ్చి భూపతికి భైరవాచార్యునిరాక నెఱింగించెను. రాజు భైరవాచార్యుని జూడఁబోయెను. మఱియొకసమయమునకు భైరవాచార్యుఁడు రాజుసన్నిధి కేతెంచి కొంతసేపు సంభాషించి మహారాజా తొల్లి నేను మహాకాళీహృదయ మనుమహామంత్రమును కృష్ణవస్త్రమాల్యానులేపనధరుండనై శ్మశానమందుఁ గల్పోక్తవిధిగాఁ గోటిజపముచే నుపాసించియున్నాను. వేతాళసాధనముచేఁ గాని జపసిద్ధి లభింపదు. అసహాయు లగువారు వేతాళమును సాధింపఁజాలరు. ఈపనికి మీరు సమర్థులు. మీ రఖలకార్యభారమును వహింపఁగా నాశిష్యులు మఱిముగ్గురు నాకు సహాయు లగుదురు. ఆగామికృష్ణచతుర్దశినాఁటి రాత్రికి మీరాయుధద్వితీయులై శ్మశానమునకుఁ దప్పక రావలయు నని ప్రార్థించెను. రా జయ్యకొనెను. యథాప్రతిజ్ఞాతముగా నాఁటిరాత్రి భూకాంతుఁడు శ్మశానమునకుఁ బోయి కర్మచేయుచున్న భైరవాచార్యుని గలిసికొనెను. తక్కినముగ్గురు కూడవచ్చిరి. వీరిసహాయముచే భైరవాచార్యుఁ డతిభీషణం బగుకర్మ నాచరించుచుండఁగా, కర్మవిఘ్నము సలుపుటకు వచ్చినభూతప్రేతపిశాచాదులు విఫలప్రయత్నములై తొలఁగి పోయెను. అంతలో రాత్రి యామమాత్రావశిష్టమై యుండఁగా నరపతియున్నదిక్కున భూరంధ్రమునుండి ఘోరరూపుఁ డైనయొక నాగుఁడు బయలువెడలి రాజువైపుఁ జూచి ఓరీ దురాత్ముఁడా! ఈక్షేత్రాధిపతి నైననన్నుఁ బూజింపక యిట్టిపని చేయుచుంటివా? నాపేరు శ్రీకంఠుఁడు. ఈదేశము నాపేరుచేతనే వ్యవహరింపఁబడుచున్నది. ఇట్టినన్నలక్ష్యముచేసెదవా యని రాజు నెదిరించెను. అంతనారాజు వానితో బాహుయుద్ధముఁ జేసి

నేలఁ గూర్చెను. ఇంతలో కమలగంధ మాఘ్రాణింపఁబడెను. నూపురధ్వని వినఁబడెను. మహాతేజస్సుతో నొక స్త్రీవ్యక్తి కానవచ్చెను అది గని రాజు ధైర్యముతో "అమ్మా నీ వెవ్వతెవు? ఈయపరరాత్రమం దీప్రేతభూమి కేల వచ్చితివి" అని యడుగఁగా "నేను విష్ణువక్షస్స్థలారూఢ నగు మహాలక్ష్మిని, నీ పరాక్రమముచే మిగుల సంతసిల్లితిని. నీ కిష్టమైనవర మడుగు" మని పలికెను. రాజు స్వార్థనిరభిలాషుఁడై భైరవాచార్యునకి గగనసిద్ధి నొసంగు మని ప్రార్థించెను. మహాలక్ష్మి దానికి సమ్మతించి "రాజా నీవు చంద్రసూర్య వంశములతో సమానమగు గొప్పప్రసిద్ధినొందిన రాజవంశమునకుఁ గర్తవు కాఁగల" వని వరమిచ్చి యంతర్ధానము నొందెను. శ్రీకంఠుఁడును వినీతుఁడై రాజునొద్ద సెలవు పుచ్చుకొని తాను వచ్చిన భూవివరమును జొచ్చెను.

ఇది యంతయు హర్షచరిత్ర మూఁడుచ్ఛ్వాసములలోని కథ. మూఁడవ యుచ్ఛ్వాసము కొనను పుష్పభూతికి లక్ష్మి దర్శనమొసంగి నీవు వంశకర్తవు కాఁగల వని చెప్పుట గ్రంథనాయకుని వంశమునకు గొప్పతనము నారోపించుటకు బాణుఁడు కల్పించెనని నాయభిప్రాయము. బాణునిస్వీయచరిత్ర మంతయు వాస్తవముగా నున్నట్లు తోఁచుచున్నది.

పైనఁ జెప్పఁబడిన పుష్పభూతి యీహర్షవర్ధనుని వంశమునకు మూలపురుషుఁడు- వానినుండి గొప్ప రాజవంశ ముత్పన్నమైనది. తగినగ్రంథప్రమాణము గాని శాసనములు గాని లేకపోవుటచే నాకాలపు రాజులపేర్లు గాని చరిత్రలు గాని మన కేమియుఁ దెలియవు. రాధాకుముదముఖర్జీయను పండితుఁడు వ్రాసిన (Rulers of India Series) హర్షచరిత్రలో నుదాహరించిన మధువన శాసనము హర్షునితండ్రిని, తాతను, ముత్తాతను, వానితండ్రిని జెప్పుచున్నది.

నరవర్ధన—వజ్రిణీదేవి.

|

రాజ్యవర్ధన—అప్సరోదేవి.

|

ఆదిత్యవర్ధన.—మహాసేనగుప్తాదేవి.

|

ప్రభాకరవర్ధన— యశోమతి. (మాళవరాజైన యశోధర్మని కూఁతురు)

—♦ హర్షునిజననము ♦—

ఆ పుష్పభూతివంశమునందు ప్రతాపశీలుఁ డనునపరనామము గల ప్రభాకరవర్ధనుఁ డనుమహారాజు పుట్టెను. అతఁడు హూణహరిణకేసరి, సింధు

రాజజ్వరము, గూర్జరప్రజాగరము, గాంధారాధిప గంధద్విపకూటపాకలము, లాటపాటవపాటచ్చరుఁడు. మాళవలక్ష్మీలతాపరశువు నని ప్రసిద్ధి కెక్కెను.

ప్రభాకరవర్ధనుఁడు సంతానప్రాప్తికొఱకుఁ జిరకాలము సూర్యోపాసన చేయుఁగా సూర్యుని ప్రసాదమువలన నిద్దఱుపుత్రులు నొకపుత్రిక కలిగిరి. పెద్ద కుమారునిపేరు రాజ్యవర్ధనుఁడు, చిన్నకొడుకుపేరు హర్షవర్ధనుఁడు. ఇతఁడు క్రీ. శ. 590 సం॥ జ్యేష్ఠమాసములో జనించెను. రాజ్యశ్రీ యనునది పుత్రిక. యశోవతీసోదరుఁడు భండి యనుపేరుగల తనకుమారుని రాజపుత్రులకు సేవకునిగాఁ జేసెను.

ఈరాజపుత్రు లిరువురికి వయస్సువచ్చినతరువాత మాళవదేశాధీశ్వరుఁడు మాధవగుప్త కుమారగుప్తు లనుతనకొమాళ్ల ననుచరులఁగా నొనర్చెను.

ఇట్లు కొంతకాలము నడచినతరువాత ప్రభాకరవర్ధనుని చతురంగసైన్యమును సహాయమిచ్చి హూణులను జయించుటకుఁ బంపెను. అట్లు దండయాత్రకుఁ బోవుచున్న వాని వెంబడి హర్షుఁడును గొంతదూరము వెళ్ళి కైలాసప్రాంతమున నున్న యరణ్యములో మృగయావినోదము సలుపుచుఁ గొన్నిదినంబు లుండెను. అచ్చట వేఁటాడుచున్న దినములలో నొకనాఁటిరాత్రి వేకువజామున మహాసింహ మొకటి ఘోరదావాగ్నిజ్వాలలచే దహింపఁబడినట్లును, పిల్లలను విడిచిపెట్టి యాఁడుసింహము కూడ నామంటలో దుమికినట్లును స్వప్నమందుఁ జూచెను. తెలివివచ్చినది మొదలుకొని తనకుటుంబములో నేమియనర్థము సంభవించునో యని శంకించుచుండె. అనేకదుర్నిమిత్తములనుజూచెను. ఇంతలో కురంగకుఁ డనుభృత్యుఁ డొకఁడు విషణ్ణవదనుఁడై వచ్చి దేవా మహారాజు ఘోరమైన దాహజ్వరముచేఁ బీడింపఁబడుచున్నాఁడు. మీరు శీఘ్రముగా రావలె నని చెప్పెను. అపుడు హర్షుఁడు తీవ్రశోకావిష్టుఁడై పరివారమును వెనుకనుండి రమ్మని చెప్పి హయారూఢుఁడై యాహారనిద్రలు లేకుండ మూఁడుదినములు ప్రయాణముచేసి రాజధానిని జేరెను. అభ్యంతరమునకుఁ బోయి మరణవేదనతో బాధపడుచున్న తండ్రినిజూచి ధైర్యమును గోల్పోయెను. భావిభర్తృమరణదుఃఖమును భరింపఁజాలక హర్షునితల్లి సరస్వతీతీరమం దగ్నిలోఁ బడి దేహమును బరిత్యజించెను. మఱిరెండుదినములకు హర్షునికిఁ జెప్పవలసినబుద్ధులను జెప్పి మహారాజుకూడఁ గాలధర్మము నొందెను.

హర్షుఁడు పితృమరణమునకు శోకించుచుండఁగా నింతలో రాజ్యవర్ధనుఁ

డు యుద్ధమందు హూణులను జయించి నిజపురంబుఁ బ్రవేశించెను. పితృనిధనదుఃఖోద్విగ్నమానసుఁడై తనకు రాజ్య మక్కఱ లేదనియు విరక్తుఁడనై కాషాయము గట్టుకొని తపశ్చర్య కరణ్యంబునకుఁ బోయెద ననియు నిశ్చయించెను. అంత హర్షుఁడు సోదరుని బలిమాలి దుఃఖోపశామకము లగుమాటలఁ జెప్పి యెట్టకేల కతికష్టముతో రాజ్యమేలుటకు సమ్మతింపఁజేసెను.

ఆసమయమందు హర్షుని సోదరి యయిన రాజ్యశ్రీయొక్క భర్తను గ్రహవర్మను మాళవదేశపురాజు శిలాదిత్యుఁడు వధించెననియు, రాజ్యశ్రీ కాన్యకుబ్జమందు చెఱసాలలోఁ బెట్టఁబడె ననియు రాజ్యశ్రీ భృత్యులలో ముఖ్యుఁడైన సంవాదకుఁ డనువాఁడు వచ్చి హర్ష రాజ్యవర్ధనులకుఁ దెలియఁజేసెను. ఆదుర్వార్త విని రాజ్యవర్ధనుఁ డతికుపితుఁడై భండిని కాంటఁబెట్టుకొని తానొక్కఁడే మాళవరాజు నెదిరింపఁబోవుదు నని నిశ్చయించి హర్షుని రాజధానిలోనుండి పొమ్మని నిర్బంధించి మాళవదేశముపైకి దండెత్తి వెళ్ళెను. కొన్ని దినములు గతించినతరువాత నొకనాఁ డాకస్మికముగా రాజ్యవర్ధనుని కత్యర్థప్రియుఁడైన కుంతలుఁ డనువాఁ డతిదైన్యముతో వచ్చి ‘‘మీయన్నరాజ్యవర్ధనుఁడు మొదట మహాపరాక్రమముతోఁ బోరాడి మాళవరాజసైన్యము నోడించి విజయమునుగొన్నవాఁడై యుండఁగా నానాఁటిరాత్రి రహస్యముగా నాతని జంపె నని చెప్పెను.

అందుపైని హర్షుఁడు కోపోద్దీపితుఁడై తొల్లి పరశురాముఁడు పితృవధామర్షచేఁ గార్తవీర్యునికుటుంబమునే గాక లోకములోనుండు సకలక్షత్రియజాతిని నిర్మూలముచేసి నట్లు తనసోదరుని జంపిన గౌడరాజునేగాక భరతఖండములో నున్నరాజుల నందఱిని వధించి తనరాజ్యమును విస్తరింపఁజేయుదు ననియు, కారాగృహనిబద్ధ యైన సోదరిని విడిపించెద ననియుఁ బ్రతిజ్ఞం బూని యొకశుభదినమందు దిగ్విజయార్థమై బయలుదేఱెను. హర్షునికి పితృసఖుఁడైనసింహనాదుఁ డను సేనాధిపతి యీపనికిఁ బురికొల్పెను.

ఇట్లు హర్షుఁడు చతురంగసైన్యసమేతుఁడై బయలుదేఱి మొదట సరస్వతీనదీతీరమందు విడిసెను. ఆస్థలమందు కామరూప (Assam) దేశాధీశ్వరుఁడగు భాస్కరవర్మ యమూల్యము లగువస్తువుల నుపాయనముగాఁ బంపి యుద్ధమందు హర్షునికి సహాయ మొనర్చెద నని వాగ్దానము చేసెను. హర్షుఁడా కానుకల నతిసంతసముతోఁ బరిగ్రహించి యెడతెగని ప్రయాణములతో

బద్ధదీక్షుఁడై పోవుచుండఁగా రాజ్యవర్ధనునిచే జయింపఁబడిన మాళవరాజు సైన్యమును వెంటఁబెట్టుకొని వచ్చుచున్న భండి మధ్యమార్గమందు హర్షునికిఁ గానవచ్చెను. రాజ్యవర్ధనుని రహస్యవధప్రకార మంతయును జెప్పెను. రాజ్యశ్రీవృత్తాంత మే మయ్యె నని యడుగఁగా రాజ్యవర్ధనవధానంతరము కనోజరాజ్యమును గుప్తుఁడను వాఁడు వశపఱచుకొనఁగా రాజ్యశ్రీ కారాగృహము నుండి తప్పించుకొని తనపరివారముతో వింధ్యారణ్యమును జొచ్చె నని పలికెను. అపుడు హర్షుఁడును గుఱ్ఱము నెక్కి వింధ్యాటవికిఁ బోయి వెదకి యొందొకచోట నగ్నిప్రవేశముచే దేహత్యాగమును జేసికొనుటకు సిద్ధముగా నున్న సోదరిని మరణమునుండి తప్పించి తనతోఁ దీసికొనిపోయెను. హర్షుఁడు తన సోదరుని భగినీభర్తను జంపిన రాజులను ఘోరసంగ్రామమందు సంహరించి వారిరాజ్యములను స్వాధీనపఱచికొనెను. అంతతో విరమింపక వలభిరాజును జయించి వానిని సామంతరాజునుగాఁ జేసికొని వానిరాజ్యమును వానికి విడిచిపెట్టెను. ఆనందపురము, కచ్, సౌరాష్ట్రము మొదలగుదేశముల నాక్రమించె నని యువన్‌చాంగు వ్రాసియున్నాఁడు.

హర్షుఁ డిట్లవ్యాహతపరాక్రమమునుచే నానాదేశములను జయించి స్వరాజ్యమును బెంచుచుండఁగా నాకాలమందు మహారాష్ట్రదేశము నేలుచున్న చాళుక్యవంశపురాజైన రెండవపులకేశి యితనికి లొంగలేదు. 634 సం॥న నీ పులకేశి యాస్థానమం దున్నమహాకవి రవికీర్తి వ్రాసిన అహిహోల్ శాసనమందు పులకేశిచే హర్షుఁడు పరాభూతుఁ డయ్యె నని చెప్పఁబడియున్నది. పారశీకదేశపురాజు రెండవకస్రు అనువాఁ డితనితో సంధిఁజేసికొనెను. సంయుక్తరాష్ట్రము (United Provinces) బీహార్, బంగాళాదేశము, రాజపుత్రస్థానము, ఒరిసా, పంజాబులోఁ గొంతభాగము, పశ్చిమహిందూస్థానము, మధ్యహిందూస్థానము మొదలగు దేశములు హర్షునియేలుబడిలో నుండెను. ఇతనిరాజ్యము దక్షిణమందు రేవానదివఱకు వ్యాపించినది. దక్షిణహిందూస్థానపు శాసనములలో హర్షుఁ డుత్తరాపథమునంతను నేలె నని చెప్పఁబడియున్నది.

రాజ్యపరిపాలనము.

హర్షునిరాజ్యపరిపాలనపద్ధతిని బాగుగాఁ దెలిసికొనుటకుఁ దగినయాధారములు లేవు. తనరాజ్యములో నేమూల నేమి జరుగుచున్నదో యెచ్చట వివాదములు పుట్టుచున్నవో యేప్రదేశమం దీతిబాధలు కలవో దానినంతయుఁ

గనుంగొనుట రాజ్యపాలకునికి ముఖ్యమైన కర్తవ్యము. ఈవిషయములో హర్షుని మించిన రాజు లెవ్వరును లేరు. ఏదో యొకమిష గల్పించుకొని తఱచుగా నీతఁడు స్వరాష్ట్రమందు సంచారము చేయువాఁడు. ఇతనిరాజ్యమందు భుక్తి యని, విషయ మని, గ్రామమని మూఁడువిభాగము లుండెను. గవర్నరు-గోప్త, భోజకుఁడు, భోగపతి యనియు, వైస్‌రాయ్ (Viceroy) రాజస్థానీయుఁడని యు నద్యోగస్థులు నియుక్తు లని యు, మహాసామంతు లని యు, మహారాజులనియు దౌస్సాధనికు లని యు, విషయపతు లని యు, ఉపరికు లని యు వ్యవహరింపఁబడిరి.

పట్టణముల కధిష్ఠానము లనిపేరు.

పుస్తపాలుఁడు=Record Keeper

అక్షపటలము=Record office

కరణములు=Documents

కరణికుఁడు=Registrar

అధ్యక్షమహామాత్రుఁడు=Superintendent of the inner apartment

సేనాపతి, మహాసేనాపతి, బలాధికృతుఁడు- సేనాధిపతికిఁ బేళ్ళు.

భటస్వపతి=పదాతిసైన్యముల కధిపతి

బృహదశ్వవారపతి=గుఱ్ఱపుదండున కధిపతి

మహాదండనాయక=Chief Justice

దండపాశిక=Police man

యామచేటిక=రాత్రిఫారాయిచ్చు స్త్రీ=Woman watcher of the night.

మతము, విద్య.

హర్షుని రాజ్యపరిపాలనకాలమందు భరతఖండమునకుఁ గలిగినవిద్యాధనాభివృద్ధులను గుఱించి యువన్‌చాంగు తెలియఁజేసిన వృత్తాంత మత్యద్భుతముగాఁ గానవచ్చుచున్నది. ఈచీనాయాత్రికుఁ డుదరపోషణము కొఱకు దేశాటనముచేయు సన్యాసులవంటివాఁడు కాఁడు. ప్రపంచకములో నున్న దేశము లన్నింటిలో భరతఖండ మొక్కటియే మోక్షసాధన మగు జ్ఞానసంపత్తిని గుత్తగొన్న దేశ మగుటచే నట్టి దివ్యజ్ఞానమును సంపాదించుట కొఱకే యీదేశమునకు వచ్చెను. క్రీస్తుశకము మొదలుకొని వంగదేశపు రాజైన ధర్మపాలుని కాలమువఱకు సుమారు పదిశతాబ్దము లవిచ్ఛిన్నముగా చీనదేశ

పువిద్యార్థు లా కాలమందు భరతఖండములో నున్న నలాందా మొదలగు ప్రసిద్ధవిద్యాలయములలోఁ గొంతకాలముండి విద్యల నభ్యసించి పండితులై స్వదేశమునకుఁ బోయిన ట్లనేక గ్రంథనిదర్శనము లున్నవి.

అట్టివిద్యార్థులలో ఫాహియన్ (Fa-hien) యువన్‌చంగ్ (Yuan-chewang) ఇత్సింగు (It-sing) అనువారు ముఖ్యులు. ఆకాలమందు బౌద్ధమే గాక వైదికమతముకూడఁ బ్రబలముగా నుండెను అన్నివర్ణములలోను పరిశుద్ధతములైన బ్రాహ్మణులచే భరతఖండ మంతయు నిండియుండె ననియుఁ బండితులైన బ్రాహ్మణు లందఱు సంస్కృతభాషనే వ్యవహరించుచుండి రనియు బౌద్ధమతగురువులు కూడఁ దమమతగ్రంథములను సంస్కృతభాషలోనే వ్రాసి రనియు, యువన్‌చాంగు వ్రాసియున్నాఁడు. మధ్యహిందూస్థానమందు వ్యవహరింపఁబడు సంస్కృతభాష పరిశుద్ధమై మృదుమధురమై యుండెను. దానికిఁ బైగానున్న దేశములందు వాడఁబడు భాష వికృతినొంది సంస్కారహీనమైయుండెను. కృష్ణుని గొల్చెడువారు, కాణాద, వైశేషికమతస్థులు, కాపిలులు, లోకాయతికులు, ఆర్హతులు కూడ నాకాలమం దుండి రని బాణుఁడు వ్రాసెను.

హర్షవర్ధనుఁడు మతభక్తుఁ డనియే కాక విద్వత్త్వపోషణరతుఁడనియు స్వయముగా విద్వాంసుఁడుఁ గవియు ననియుఁ బ్రసిద్ధిఁ గాంచెను. అతని యాస్థానము నున్నకవి గావున బాణుఁడు హర్షుని కవితాచాతుర్యము వర్ణింపశక్యముగాదని వ్రాసెను. పోషకు నిట్లు స్తుతించుట యాశ్చర్యము కాదు, గాని, యీయంశమును సమర్థించుటకు మఱియొకసాక్ష్యము కలదు. హర్షుని మరణానంతరము (క్రీ. శ. 679- 687) సంవత్సరములలో హిందియాకు వచ్చిన ఇత్సింగు హర్షుఁడు మహాకవి యనియు నతని యాస్థానము నున్నకవు లయిదు వందల కావ్యములను రచించి యతనికిఁ గృతి యిచ్చి రనియు నవి యన్నియు బుద్ధుని చరిత్రమును దెలుపునవి యనియు వ్రాసెను. ఇట్లు రచింపఁబడిన కావ్యములలో నార్యశూరుఁడు రచించిన జాతకమాల యొకటి.

ఆకాలమందు బ్రాహ్మణు లందఱు వేదములను శాస్త్రములను గృషిచేసిరి. ప్రథమపాఠపుస్తకమునకు "సిద్ధిరస్తు" అని పేరు. వర్ణసమామ్నాయమునకు నలువదితొమ్మిది యక్షరములు. విద్యార్థులకు వ్యాకరణప్రవేశమును గలిగించుటకొఱకు చిన్నవ్యాకరణమును నేర్పెడివారు. క్రమముగా వారిజ్ఞానము పెరిఁగినతరువాత జయాదిత్యవిరచితమైన కాశికావృత్తితోఁ బాణినిసూత్రము

లను, పిదప శబ్దవిద్య, శిల్పస్థానవిద్య, చికిత్సవిద్య, హేతువిద్య, ఆధ్యాత్మవిద్య యను నయిదువిద్యల నభ్యసింపఁ జేయువారు. నలాందాపాఠశాలలోఁ జదువుచున్నపుడు ఇత్సింగు పాలీభాషలో ననువదించిన సుహృల్లేఖయను కావ్యము, అశ్వఘోషుని బుద్ధచరిత్రము, జాతకమాల మొదలగునవి విద్యార్థులు చదువు సాహిత్యగ్రంథములు. వైదికవిద్యార్థులు బౌద్ధవిద్యార్థులుకూడఁ బూర్వోక్తమైన విద్యాపంచకమును జదివినపిదప వారివారిమతగ్రంథములను జదువవలెనని యేర్పాటు. ప్రతివాఁడును ప్రత్యేకముగా నేదో యొకశాస్త్రమందు విశేషజ్ఞానమును సంపాదించి యుండవలెను. అందుకు వ్యాకరణశాస్త్రమందు చూర్ణియను నామాంతరముగల పతంజలిమహాభాష్యము, వాక్యపదీయము, చదువవలసినగ్రంథములు- యోగశాస్త్రమందు యోగాచార్యశాస్త్రము, అసంగుని యెనిమిదిగ్రంథములు తర్కశాస్త్రమందు జినుని యెనిమిదిగ్రంథములు ధర్మశాస్త్రమందు మట్పాది- ఆగమములయందు నికాయచతుష్టయము- చదువవలెను.

సంస్కృతవాఙ్మయచరిత్రతో సంబంధించిన కొందఱుగ్రంథకర్తలు హర్షునికాలమం దుండిరి. జయాదిత్యవామనులు, ధర్మపాలుఁడు, నలాందాపాఠశాలాధ్యక్షుఁడు శీలభద్రుఁడు, సుబంధుని వాసవదత్తలోను, సర్వదర్శనసంగ్రహమందుఁ బేర్కొనఁబడిన ధర్మకీర్తి, తామ్రలిప్తి విహారాధిపతి, రత్నకూటసూత్రప్రణీతయునగు రాహులమిత్రుఁడు, నలాందాపాఠశాలలో నుపాధ్యాయులైన జినప్రభువు, జ్ఞానచంద్రుఁడు, మహాకంఠితుఁడు మహాకవియు నగు బాణభట్టుఁడు. భారవి, జానకీహరణమును రచించిన కుమారదాసుఁడు, మాఘుఁడు, బాణునికంటెఁ గొంచెము ముందువాఁడైన సుబంధువు- హర్షునికిఁ బ్రతికక్షుఁడైన రెండవపులకేశియాస్థానకవి యగురవికీర్తి, సూర్యశతకమును వ్రాసిన మయూరుఁడు మాతంగదివాకరుఁడు మొదలగువారు

హర్షుని యవసానము.

చైనాదేశపుశకమైన (Yung Hui) యంగ్‌హూయి శకాంతమం దనఁగా క్రీ- శ. 655 సం॥లో హర్షుఁడు స్వర్గస్థుఁడాయెను. 648 సం॥ మని మఱి కొందఱు చరిత్రకారులు నిశ్చయించిరి.

"సోయం సుజన్మా సుగృహీతనామా తేజసాంరాశిః, చతురుదధికేదారకుటుంబీ, భోక్తా బ్రహ్మస్తంబఫలస్య, సకలాదిరాజచరితజయజ్యేష్ఠమల్లః దేవః

పరమేశ్వరో హర్షః, ఏతేన ఖలు రాజవతీ పృథ్వీ- చిత్ర మిద మత్యమరం రాజత్వమ్. అపిచాస్య త్యాగస్య అర్థినః ప్రజ్ఞాయా శ్శాస్త్రాణి, కవిత్వస్య వాచః సత్త్వస్య సాహసస్థానాని, ఉత్సాహస్యవ్యాపారాః కీర్తే ర్దిఙ్ముఖాని, అనురాగస్య లోకహృదయాని, గుణగణస్య సంఖ్యా, కౌశలస్యకళాః, నపర్యాప్తో విషయః." అని యీతని చరిత్ర కారుఁడైన బాణుఁ డీతని ప్రభావమును వర్ణించి యున్నాఁడు.

నానావిధమైన శక్తు లతనియందు విచిత్రముగాఁ గలిసి యుండెను. మహాపండితుఁడు, పరమైశ్వర్యసంపన్నుఁడై యున్నను దీనులయందుఁ బరమ కారుణికుఁడు, సార్వభౌముఁడైన నతినమ్రుఁడు, మొదట తనసోదరుని బావమఱఁదిని జంపిన రాజులపై పగఁదీర్చుకొనుట కౌద్ధత్యమును, ప్రతాపమును జూపించినను గొనకతిప్రశాంతుఁడై బౌద్ధధర్మముల నవలంబించి స్వసిద్ధాంతమును స్వకృతి యగునాగానందమందు దాను కల్పించిన నాయకుఁ డగు జీమూతవాహనునిద్వారా ప్రకటించెను.

శ్లో॥ "స్వశరీర మపి పరార్థే యః ఖలు దద్యా దయాచితః కృపయా
రాజ్యస్యకృతే సకథం ప్రాణివధక్రౌర్య మనుమన్యే"

1 నాదాకించి ద్భవతి నియతం యచ్చ పశ్చాన్నకించి
న్నధ్యేఽకస్మా త్సపదిఘటయ త్యన్యథాన్యానురోధమ్
శిక్షితాంఘ్రి ర్నట ఇవ ముహుః కోపిజంతు ర్నటిత్వా
నోజానీమో భవయవనికాంతర్హితః క్వప్రయాతి.

2. కోన్యః కాల మతిక్రాంతుం నేతుంప్రత్యక్షతాంక్షమః,
కవిప్రజాపతిం త్యక్త్వా రమ్యనిర్మాణ శీలినమ్.

విరూపాక్షరాయ లెవ్వరు?

వఝుల చినసీతారామస్వామిశాస్త్రిగారు — విజయనగరము.

తుంగభద్రానదీతీరమున విజయనగరసామ్రాజ్యమును స్థాపించి ప్రజాపాలనము చేసిన సంగమవంశపు కిరీటధారిచక్రవర్తులలో విరూపాక్షరాయలు తుదివాఁడు. ఈయన ప్రౌఢదేవరాయలపుత్త్రుఁడని కొందఱును పౌత్త్రుఁడని కొందఱును నభిప్రాయపడియున్నారు. ఈవిషయమును విమర్శించుటకు ముఖ్యముగా రెండు శాసనము లాధారము లయి యున్నవి. అం దొకటి విజయనగరచరిత్రాధారము లనెడి (Sources of Vijayanagar History) గ్రంథములోని డెబ్బదవ పుటయందలి శ్రీరంగముప్లేటు లనెడి శాసనము. వేఱొకటి, ఎపిగ్రాఫియా కర్ణాటికా III వాల్యము మళవళ్ళితాలూకా 121 నెంబరు శాసనము. శాసనవిమర్శకులకు వీనిలో రెండవది మొదట లభించియుండదు. అద్దానిలోని విరూపాక్షరాయలను సంబంధించిన భాగము నిటఁ జూపుచున్నాను.

"...............విజయభూపతిః। సత్యనారాయణీ దేవ్యాం। ప్రాదురాసీ ద్యశోధనః। ప్రౌఢప్రతాపవిభవ। ప్రతాపాఖ్యో మహీపతిః। గుణైరనేకై రవనీతలేస్మిన్। విరాజమానః సుకృతాప్తకీర్తిః। నిజాగ్రజాప్రాప్తమనాదిరాజ్య। సాధీకృతార్థివ్రజపారిజాతః। తస్యసింహళదేవీతి। భార్యాసర్వగుణాశ్రయా...............తస్యాం శివః ప్రాదురభూ ద్గుణాఢ్యో। నామ్నా విరూపాక్ష ఇతి ప్రసిద్ధః।...............నిజప్రతాపా దధిగత్య రాజ్యమ్...... ......దివ్యం సింహాసనం ప్రాప్య పాలయన్ ధరణీ మిమామ్।............... శాలివాహననిర్ణీత శకవర్షక్రమాగతే। ఋతురంధ్రగుణైర్యుక్తే। విధునాయుతవత్సరే (1396), *విజయాఖ్యే ('సజయాఖ్యే' అని యుండవలెను.) సంక్రాంత్యాం మకరాఖ్యాతే।..............."(ఎపిగ్రాఫియాకర్ణాటికా III వాల్యము. మళవళ్ళితాలూకా. 121 నెంబరు.)

ఈశాసనములో నున్న ప్రమాదములనేమియుఁ బరిగణింపకయే రైసు

---

* "1396" అను శాలివాహన శకసంఖ్యచే గుణితింపఁబడు వత్సరము జయ యగును గాన 'స, జయాఖ్యే' అనిశాసనపాఠ ముండియుండును. శాలివాహనశకమున గతాబ్దసంఖ్యతోనే యావత్సరములను గుణితించుట జ్యోతిషగ్రంథములందే గాక శాసనములందును సంప్రదాయమయి యున్నది.

దొరగారు యథాశ్రుతముగా నందలి "అగ్రజా" అనుశబ్దమును జూచి ప్రతాపరాయలు జ్యేష్ఠభగిని (Elder Sister) నుండి ప్రాప్తమయిన యనాదిరాజ్యమనఁగా విజయనగరరాజ్యము గలవాఁడని యర్థముచేసి యాప్రతాపరాయలు ప్రౌఢదేవరాయలే యనుకొని చక్రవర్తి యగువిరూపాక్షరాయలు ప్రౌఢదేవరాయలకుమారుఁ డని వ్రాసిరి.

"విజయనగరరాజులకుఁ బురుషసంతతిలోనె వరుసగా రాజ్యము వచ్చియుండుటచేతను, ప్రౌఢదేవరాయలకుఁ దనజ్యేష్ఠసోదరి నుండి రాజ్యము వచ్చెననునది నిరాధారమగుటచేతను, బయిరీతి నర్థము చేయుట యసంగతము. అచట "నిజాగ్రజాత్" అని శాసనపాఠమై యుండును; కాఁగాఁ బ్రౌఢ దేవరాయలును బ్రతాపదేవరాయలును సహోదరు లగుటచే నచట నర్థము కుదురువడును. విరూపాక్షరాయలు ప్రౌఢదేవరాయపుత్రుఁ డగుమల్లికార్జునదేవరాయలకుమారుఁడు" అని యిట్లు హెచ్. కృష్ణశాస్త్రిగారిచే వ్రాయఁబడినట్లు విజయనగరచరిత్రపుఁ జిన్నభాగము" (A Little known chaper of Vijayanagar History) అను గ్రంథమున వ్రాయుచు డాక్టరు, యస్. క్రిష్ణస్వామి అయ్యంగా రద్దాని నీక్రిందిరీతి నిరసించిరి.

"శాసనపాఠమును సవరించుట సాహసము. మఱియు నట్లు దిద్దవలసిన యావశ్యకతయు లేదు. అట్లు దిద్దినను బ్రతాపరాయలకు రాజ్యప్రాప్తియె లేకుండుటం జేసి యాతనికిఁ దనయన్న యగు ప్రౌఢదేవరాయలనుండి యనాది యగురాజ్యము వచ్చిన దని లభించెడునర్థము కేవలము నసంగతమె యగును. మఱియు నట్లు దిద్ది యావాక్యమును ప్రౌఢదేవరాయలతమ్ముఁ డగు ప్రతాపరాయలపరముగా నన్వయించునపుడు తర్వాత నున్న "తస్య సింహళదేవీతి భార్యా..........." అనుభాగముచే సింహళదేవి ప్రతాపరాయలకు భార్యయనియు విరూపాక్షరాయ లాదంపతులకుఁ బుత్రుఁ డనియు నర్థము లభించును గాన నది విరూపాక్షరాయలు మల్లికార్జునరాయలకుఁ బుత్రుఁ డని వాదించెడి కృష్ణశాస్త్రిగారి వాదమునకు సంగతము కానేరదు." అని యిట్లు కృష్ణశాస్త్రిగారి వాదమును డాక్టరు యస్. క్రిష్ణస్వామి అయ్యంగారు నిరసించిరే గాని యెట్టియర్థము చెప్పుట కయినను బయిశాసనము సమన్వితమె యయియుండలే దనియు నాశాసనపుఁ బ్రతిబింబము తీయుటలోఁ గొన్నిచోట్ల బ్రమాదములు వడినవనియు గ్రహింపక పైని మీఁద నీ క్లిష్టి యందు సవరణము చేయుట సాహసమని కూడ

నాక్షేపించిరి. అట్లు పయిశాసనమునం దేమియు సవరింపనపు డందలి "సాధీకృతార్థివ్రజపారిజాతః" అనుదాని కేమియర్థము గల దని శాసనవిమర్శకు లనుకొనిరో తెలియకున్నది. మఱియు "ప్రతాపాఖ్యో మహీపతిః" అనుదానికి విశేషణము లయియున్న "విరాజమానః సుకృతాప్తకీర్తిః" అనువానికిఁ దరువాతను, "సాధీకృతార్థివ్రజపారిజాతః" అనుదానికి ముందును గల "నిజాగ్రజాప్తమ్" అనుద్వితీయాంతమునకును "అనాదిరాజ్య" అను ప్రాతిపదికమునకును నన్వయ మెట్లు లభించు ననుకొనిరో తెలియరాకున్నది. ఈరీతి ననర్థకమును ననన్వితమును నైయున్న శాసనభాగమును బట్టికొని యొక్కొక్కరొక్కొక్కవిధముగ నర్థాని నన్వయింపఁ బూనుటెల్ల గగనారవిందసౌరభ్యమును బరిశీలించునట్లు పరిహాసనీయమై యున్న దని సంస్కృతభాషాజ్ఞానము గలవిమర్శకులకుఁ దోఁచకమానదు గదా !

తుది కదృష్టవశమునఁ బయిశాసనమునకు మూలమె యనఁదగు శ్రీరంగముప్లేటు లను శాసనము లభించుటచే వెనుకటిశాసనమునందలి ప్రమాదముల రూపుమాపుట కవకాశము గల్గినది. కాన నిట శ్రీరంగముప్లేటు లనెడి శాసనములోని విరూపాక్షరాయలను సంబంధించిన భాగము నిటఁ జూపుచున్నాను.

"………విజయభూపతిః । తస్య నారాయణీ దేవ్యా ముత్పన్న శ్శుభలక్షణః । ప్రతాపరాయ ఇత్యాఖ్యా మగమ త్పార్థివోత్తమః । గుణై రనేకై రవనీతలే స్మిన్ విరాజమానః సుకృతాప్తకీర్తిః । నిజాగ్రజాత్ప్రాప్త ఘనాదిరాజ్యః । సాధీ ("సార్థీ" అని యుండియుండును) కృతార్థో జనపారిజాతః । తస్య సిద్ధలదేవీతి భార్యా లక్షణసంయుతా । ………,తస్యాం శివః ప్రాదురభూ ద్గుణాఢ్యో । నామ్నా విరూపాక్ష ఇతి ప్రసిద్ధః ।………నిజప్రతాపాదధిగత్య రాజ్యమ్………పిత్ర్యం సింహాసనం ప్రాప్య । పాలయన్ ధరణీమిమామ్ ।………*వస్వష్టగుణభూయుక్తే (1388) పార్థివాఖ్యేచ వత్సరే ।

* '1888' అను శాలివాహనశకసంఖ్యచే గుర్తింపఁబడు వత్సరము పార్థివ కానేరదు. కాన పార్థివకు సరిపడునట్లుగ శాసనమున "వస్వష్ట" అని గాని "వస్వబ్ద" అని గాని పాఠ ముండియుండు నని గ్రహింపవలెను. (వసుశబ్దము వైవస్వతమనువాచకము గాన సప్తసంఖ్యను బోధించును) పై శాసనము దిట్టసవరణము చేయ నగునని యే ఆనరబుల్ దివాన్ బహదూరు యల్. డి. స్వామికన్నుపిళ్ళగారు కూడఁ దలంచినట్లు డాక్టరు యస్. కృష్ణస్వామిఅయ్యంగారి యాకిందివ్రాఁతవలన విశదమగుచున్నది.

"I am obiliged to the Hon'ble Diwan Bahadur L D. Swamy kannu Pillai for the equivalent Christian date which is Friday 8th November A. D. 1465…………………"

కార్తికాఖ్యేచ మాసే........" (విజయనగర చరిత్రాధారములు శ్రీరంగము ప్లేటులు_70 పుట)

ఈశాసనమును, వెనుకటిశాసనమును, సరిచూచువారి కీశాసనములోని శ్లోకములే చాలవఱకు వెనుకటిశాసనములోఁ జొనుపఁబడిన వని తోఁచక పోదు. అక్కారణమునఁ జాలవఱకుఁ బరిశుద్ధముగ నున్నదీనినిబట్టి వెనుకటి శాసనములోని పాఠప్రమాదములను సవరించుట సాహసముకానేరదు. కాఁగా వెనుకటిశాసనములో హెచ్. కృష్ణశాస్త్రిగారు దిద్దినదిద్దుపాటే గాక మఱి కొన్ని సవరణములు నైతము కర్తవ్యములే యనియు నట్లు సవరించుట డాక్టరు యస్. క్రిష్ణస్వామి అయ్యంగారు చెప్పినట్లు సాహసకార్యము కాదనియు నీ శాసనము శాసించుచున్నది.

చాలవఱకుఁ బరిశుద్ధముగ నున్నయీ శ్రీరంగపుశాసనము లభించినను డాక్టరు క్రిష్ణస్వామిఅయ్యంగారు వెనుకటిశాసనపరిశీలనమువలనఁ గలిగినసంస్కారమును వీడఁజాలక యిందలి ప్రతాపరాయలు ప్రౌఢదేవరాయలే యనియు విరూపాక్షరాయలు ప్రౌఢదేవరాయుల రెండవకుమారుఁ డనఁగా మల్లికార్జున రాయలతమ్ముఁ డనియు వీరు తలంచిరి. వీరు తమయీయభిప్రాయమునకు శాసనములోని "నిజాగ్రజా త్ప్రాప్తఘనాద్రిరాజ్యః" అనువాక్యము సందర్భపడుటకయి "ప్రౌఢదేవరాయల కెవరో పేరులేని యన్నగా రుండి రనియు నాతఁడు ఘనాద్రి యనఁగాఁ బెనుగొండరాజ్యమును జయించి చక్రవర్తియై తమ్ముఁడును నగుప్రౌఢదేవరాయుల కొసంగె ననియు నావాక్యమున కర్థము చేసికొనిరి. కాని ప్రౌఢదేవరాయలకు జ్యేష్ఠసోదరుఁడు గలఁ డనుటకు శాసనాధార మెచ్చటను లేదు. శాసనాధారమే యననేల? ఏయాధారమును లేదు. ఇఁకఁ బ్రౌఢదేవరాయల కన్నగారె యుండునపు డాయనకుఁ బిత్ర్య మగువిజయనగరరాజ్యము సంక్రమింపక తమ్ముఁడగు ప్రౌఢదేవరాయలకు వచ్చుటెట్లు? అట్టి జ్యేష్ఠసోదరుఁ డనామకుఁడై రూపుమాయు టెట్లు? మీఁదుమిక్కిలి యట్టియనామకుఁడు చక్రవర్తికి సాధ్యముగాని పెనుగొండరాజ్యమును జయించి తనరాజ్యము నాక్రమించిన తమ్మునకుఁ బ్రసాదించుటెట్లు? అట్టియన్నగారి రాజ్యము నాకర్షించిన ప్రౌఢదేవరాయలు నాపెనుగొండరాజ్యమును జయింప నేరమి యెట్లు? ఇట్టి నిరాధారవిరుద్ధాంశములకు లోనయిన యర్థము విమర్శకాగ్రగణ్యులయియున్న డాక్టరు క్రిష్ణస్వామిఅయ్యంగారిచే నెట్లంగీకరింపఁబడెనో తెలియకున్నది.

పయిరీతిని కేవలము నసంగతమై యున్నయర్థమును విడిచి పైరెండుశాసనములలోని ప్రతాపరాయలు ప్రౌఢదేవరాయలతమ్ముఁ డనియు, నాతఁ డన్నగారివలనఁ బెనుగొండను జాగీరుగఁ బొంది యుండె ననియు నట్టిప్రతాపరాయలకు సిద్ధలదేవి, లేకసింహళదేవి యందు జన్మించిన యాతఁడే విరూపాక్షరాయలనియు, నతఁడు ప్రౌఢదేవరాయలపుత్త్రుఁ డగుమల్లికార్జునదేవరాయలయనంతరమున రాజ్యము నాక్రమించుకొని చక్రవర్తియయ్యెననియు మల్లికార్జునరాయలసంతతినుండి రాజ్యము నాకర్షించుటచేతనే యాతని దానశాసనములు పైరెండిటిలోను, మహాప్రసిద్ధుఁ డగుప్రౌఢదేవరాయలు సైతము పేర్కొనఁబడలేదనియు నర్థము చేసికొనుట యెంతయు సమంజసముగ నుండునుగదా? ఈకథకు "నిజాగ్రజాత్ప్రాప్త ఘనాద్రిరాజ్యః" అనుశాసనద్వయస్థవాక్యము ప్రబలాధార మగుచుఁ జక్కఁగా సమన్వితమగుచున్నదిగదా! ప్రౌఢదేవరాయలకుఁ బ్రతాపదేవరాయ లనెడి తమ్ముఁడు గలఁ డనుటకీక్రింది శాసనసాక్ష్యమగుపడుచున్నది. "వీరో విజయ భూపతిః । ...... దయానిధే రభూత్తస్య । దేవీనారాయణాంబికా......పుత్రరూపం తయోశ్శ్లాఘ్యం । పూర్వజన్మతపః ఫలం । దేవరాయమహీపాలో । దాతా విజయతే భువి। ...... ప్రతాపదేవరాయేణ । ప్రఖ్యాతేనానుజన్మనా । మహేంద్రస్యేవ యస్యశ్రీ । రుపేంద్రేణ ప్రకాశతే......"

(ఎపిగ్రాఫియా ఇండికా, III వాల్యము. సత్యమంగళముప్లేటులు. 35 పుట)

పయిసందర్భమును బట్టియు వెనుకటి శాసనద్వయములో నున్న "నిజాగ్రజాత్ప్రాప్తఘనాద్రిరాజ్యః" అను వాక్యమును బట్టియుఁ, దచ్ఛాసనద్వికములోని ప్రతాపరాయలు ప్రౌఢదేవరాయల తమ్ముఁ డగు ప్రతాపదేవరాయలే గాని ప్రతాపదేవరాయనామాంతరము గలప్రౌఢదేవరాయలు కాఁ డని సిద్ధాంతిత మగుచున్నది. కాఁగాఁ గిరీటధారి యగువిజయనగరచక్రవర్తి విరూపాక్షరాయలు ప్రౌఢదేవరాయలతమ్ముఁ డగు ప్రతాపదేవరాయలపుత్త్రుఁ డని నిశ్చితమగుచున్నది.

త్రిలింగము-తెలుఁగు-తెనుఁగు.

—◆ విద్యాప్రవీణ, బులుసు వేంకటరమణయ్యగారు, రామతీర్థము ◆—

మనము నివసించుచున్న యీయాంధ్రదేశమునకును, వాడుకొనుచున్న భాషకును "ఆంధ్రము-త్రిలింగము-తెలుఁగు-తెనుఁగు" అనువ్యవహారములు వాడుకలోను మాత్రమే గాక గ్రంథములయందును గన్పించుచున్నవి. ఈవ్యవహారములను విమర్శించుచుఁ జాలమంది విమర్శకులు తలకొకరీతి నభిప్రాయము లిచ్చియున్నారు. అందు "త్రిలింగము-తెలుఁగు-తెనుఁగు" అనువ్యవహారముల యాథార్థ్యమును దెలుపుటయే యీవ్యాసరచనమునకుఁ గల ముఖ్యాభిప్రాయము.

మూఁడుశివలింగములు మూఁడెడల సరిహద్దులు కల దగుట నీయాంధ్రదేశము త్రిలింగదేశ మని వ్యవహరింపఁబడుచున్న దని యు, "తెలుఁగు, తెనుఁగు" లీత్రిలింగముయొక్క వైకృతము లనియుఁ (అనఁగాఁ ద్రిలింగము నుండి తెలుఁ గుత్పన్నమైన దనియుఁ, దెనుఁగు తెలుఁగు యొక్క రూపాంతర మనియు) జాలమంది యభిప్రాయపడియున్నారు. ఆమూఁడులింగములఁ దెలియఁజేయుచు శబ్దరత్నాకరకారులు "శ్రీశైలదాక్షారామకాళేశ్వరములనడుమఁ గలదేశమగుట నియ్యది త్రిలింగ" మని చెప్పుచు—

క. శ్రీక్షితిధర కాళేశ్వర, దాక్షారామంబు లనఁగఁ దనరారెడు నీ
త్రిక్షేత్రంబులలింగము, లీక్షితిని త్రిలింగసంజ్ఞ నెన్నికకెక్కున్.

అని త్రిలింగనిర్వచనము చేసినయప్పకవిని

"శ్రీశైలదాక్షారామకాళేశ్వరమధ్యవర్తిత్వే నాంధ్రదేశస్య త్రిలింగదేశ ఇతి ప్రసిద్ధిః" అని వివరించిన యహోబలపండితుని బ్రమాణభూతులనుగా నిచ్చియున్నాఁడు. సంస్కృతమునఁ బ్రతాపరుద్రయశోభూషణ మనునలంకారగ్రంథమును రచించిన విద్యానాథమహాపండితుఁడు కూడ—

యైర్దేశ స్త్రిభి రేష యాతి మహతీం ఖ్యాతిం త్రిలింగాఖ్యయా
యేషాం కాకతిరాజకీర్తివిభవైః కైలాసశైలాః కృతాః
తే దేవాః ప్రసరత్ప్రసాదమధురాః శ్రీశైలకాళేశ్వర
ద్రాక్షారామనివాసినః ప్రతిదినం త్వచ్ఛ్రేయసే జాగ్రతు.

(ప్రతాపరుద్రీయమ్-నాటకోదాహరణమ్. 5 అంక 22 శ్లోక)

అని వర్ణించి పై యభిప్రాయమునే సూచించియున్నాఁడు. బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశికాకారులు నీరీతినే చెప్పుచు నీశ్లోకముయొక్క వ్యాఖ్యను గూడ గ్రంథస్థము చేసియున్నారు. త్రిలింగమునుండి తెలుఁగుత్పన్నమైన దనియు, దెనుఁగు తెలుఁగు యొక్క రూపాంతర మనియు గుప్తార్థప్రకాశికాకారులు కూడ వ్రాసియున్నారు. మఱికొందఱు త్రిలింగమునుండి తెలుఁగుపుట్టలే దనియు ఉత్కలింగమునుండి యుత్కళము పుట్టినట్లే తలకళింగమునుండి తెలుఁగు పుట్టిన దనిచెప్పుచున్నారు. కాని దానినివిశ్వసింపఁదగిన ప్రమాణములులేవు.

ఇందు శ్రీశైలద్రాక్షారామములు ప్రసిద్ధము లగుటచే వానివిషయమై వివాద మక్కఱ లేదనియుఁ, గాళేశ్వరమనఁ బెద్దతిరుపతిచేరువఁగల సుప్రసిద్ధక్షేత్ర మగు కాళహస్తియా, లేక మఱివేఱుగ నున్నదా! యని సందేహము కలుగవచ్చు ననియు నెంచి, "నామైకదేశే నామగ్రహణ"మ్మను న్యాయంబునఁ గాళహస్తీశ్వరుఁడే కాళేశ్వరుఁ డనియు, గాళహస్తియే కాళేశ్వర మనియు శబ్దరత్నాకరకారులును, గుప్తార్థప్రకాశికాకారులును సిద్ధాంతీకరించిరి, కాని, నిజాంరాష్ట్రమునఁ గలచాలభాగము తెలుఁగుదేశ మగుటచే దానింగూడఁ ద్రిలింగమునఁ జేర్చుట యుక్త మనియుఁ, ద్రిలింగవ్యవహారము దానింబట్టియే వచ్చిన దనియు నిశ్చయించి నిజాంరాష్ట్రమునందలి మంథెన సమీపమునఁ గలకాళేశ్వరమునే కొందఱు గ్రహించిరి.

"మీఁద జేర్కొనఁబడిన మూఁడులింగముల నడుమఁ గలదేశమే త్రిలింగ (తెలుఁగు) దేశ మనియు, నందు వాడుకొను భాషయే తెలుఁగనియుఁ జెప్పినచో, నీయెల్లలలోఁ జేరనట్టియు, గోదావరిజిల్లాలోని కొంతభాగమును, విశాఖపట్టణముజిల్లాయును, గంజాముమండలములోని కొంతభాగమును, చెంగల్పట్టుజిల్లాయందలి కొంత భాగమును, అనంతపురముజిల్లా బళ్ళారిజిల్లాలలోని సగము భాగమును, ఇంక నిట్లే చిన్నచిన్న తెలుఁగుభాగములు పరిమితికలిగినట్టియుఁ దెలుఁగుభాష వ్యవహరింపఁబడుచున్నట్టియు, భాగములు తెలుఁగుదేశమునఁ జేరకపోవచ్చును మఱియుఁ ద్రిలింగమనుపదము నన్నయభట్టారకాదిప్రాచీనులగ్రంథములలోఁ గనుపింపక కేవలము పదునాల్గవ శతాబ్దపువాఁడగువిద్యానాథుని గ్రంథముననే గన్పడుటచే నిదివిద్యానాథునికల్పితసంజ్ఞయే యనిచెప్పనొప్పును. ఓరుగంటిరాజ్యమున మూఁడుదిక్కులయందు మూఁడులింగము లుండియుండవచ్చును. దానింబట్టియే యానడుమఁ గలదేశము త్రిలింగమని విద్యా

నాథమహాకవి కల్పించి యుండవచ్చును. కావునఁ బై కారణములచేతఁ ద్రిలింగమునుండి తెలుఁగు పుట్టిన దని చెప్పరాదు. మనయాంధ్రదేశమునకుఁ దెలుఁగు దేశమని తొలుతనుండియు వ్యవహారము కలదు. ఆవ్యవహారము సంస్కృతము లోనికి వచ్చునరికి త్రిలింగమై సంస్కృతగ్రంథములలోని కెక్కినది. కాఁగా తెలుఁగునుండియే త్రిలింగము పుట్టినదని చెప్పవలె" నని సుప్రసిద్ధవిమర్శకులును, జరిత్రకారులునగు, కీ. శే. కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావుపంతులుగా రొకవ్యాసమును వ్రాసి యుండిరి.

శ్రీలక్ష్మణరావుగారిసిద్ధాంత మన్నివిధముల నూహకు సరిపడియున్నది. కాని విద్యానాథుఁడే త్రిలింగమనువ్యవహారమును గల్పించె ననుటకు మాత్రము ప్రబలప్రమాణము కానరాదు. నన్నపార్యాదులు కేవల వేంగీమండలాధీశ్వరులు మొదలగు వారి యాస్థానములం దుండుటచేఁ ద్రిలింగము మొత్తము విషయమై వారు ప్రస్తావించి యుండకపోవచ్చును. నేఁటివఱకు వెలువడిన వాఙ్మయ మంతయు మనకు లభించియుండదు గదా! లభింపనిగ్రంథములలోఁ ద్రిలింగవ్యవహార ముండిన నుండవచ్చును గదా! మఱియు విద్యానాథుఁడు "యైర్దేశస్త్రిభిరేష యాతి మహతీం ఖ్యాతిం త్రిలింగాఖ్యయా" అని త్రిలింగమను వ్యవహారము చాలదినములనుండి వచ్చుచున్నదిగా నిరూపించుటచే నావ్యవహారము విద్యానాథకల్పిత మనియే చెప్పవలను పడదు గదా!

ఇంకను బ్రహ్మాండపురాణమునందలి

"శ్రీశైలభీమకాళేశ మహేంద్రగిరిసంయుతమ్ ।
తత్రాలప్రభృతిక్షేత్రం త్రిలింగ మితి విశ్రుతమ్"

అను శ్లోకముంబట్టి త్రిలింగవ్యవహారము చాలకాలమునుండి వచ్చుచున్నట్లు తెలియుచున్నది. పురాణము లనేకము లసంగతములతోఁ గూడి యుండుటచే వానిని బ్రమాణముగ గ్రహింపఁగూడ దనులక్ష్మణరావుగారును బ్రహ్మాండపురాణము A. D. 14 వ శతాబ్దమునకంటెఁ బ్రాచీన మైనదని యొప్పుకోవలెను. పురాణము లన్నింటిలోను బ్రహ్మాండపురాణమే ప్రాచీనతమ మైన దని శ్రీలక్ష్మణరావుగారి సిద్ధాంతము కూడను. కావునఁ దెలుఁగుదేశమునకుఁ ద్రిలింగదేశ మనువ్యవహారము విద్యానాథునికిఁ జాలపూర్వమునుండియు నుండిన దని చెప్పవలెను. కాఁగా "త్రిలింగమునుండి తెలుఁగు పుట్టిన" దనుట కొక యాధారము లభించినది.

4 ఇట్లు త్రిలింగమునుండి తెలుఁగుపుట్టిన దని యంగీకరించినను త్రిలింగము లనునవి యీదిరీతిని శ్రీశైల ద్రాక్షారామ కాళేశ్వరములే యైనచోఁ దక్షిణతెలుఁగుదేశపు టుత్పత్తి యాలోచనీయమే యైయున్నది. కాన నా త్రిలింగము లనునవి యేవో ప్రకారాంతరమున నిర్ధారణ చేయవలెను. అట్లు నిర్ధారణ చేయుటలో మిక్కిలిగా నుపకరించు తెనుఁగును విమర్శించినచోఁ ద్రిలింగములయంశమును దేటపడును కావునఁ దొలుత దానిని విమర్శింతము.

త్రిలింగభవ మగుటవలనఁ దెలుఁగు దేశ మనుట సరియగును. కాని, విలక్షణముగఁ దెనుఁగనువ్యవహారము కనుపించుటచేఁ దెనుఁగునకుఁ గూడ నొకప్రకృతి యుండవలెను. త్రిలింగము తెలుఁగైనరీతిఁ ద్రినగము తెనుఁగగుట యుక్తియుక్తముగ నున్నది. మఱియుఁ ద్రిలింగతద్భవ మగు తెలుఁగుయొక్క రూపాంతరమే తెనుఁ గనుటకంటెఁ ద్రినగశబ్దభవమే తెనుఁ గనిన లాఘవము కలదు. ఈరీతివాదము లిదివఱ కున్నట్లు గుప్తార్థప్రకాశికాదిగ్రంథములంబట్టి తెలియుచున్నది.

తెలుఁగులో వలెనే తెనుఁగు నందును బిందువు కనుపించుటచేతను, త్రినగములో లేని (ప్రకృతి) బిందువు వికృతిలోఁ గన్పించ నవకాశము లేకుండుటవలనను, త్రిలింగోత్పన్న మగు తెలుఁగు రూపాంతరమే తెనుఁగనుట పాడియే యగునని కొందఱు వాదింపవచ్చును. కాని యదియుక్తిదూరము. వికృతి యందు బిందు వున్నచోఁ బ్రకృతియందును బిందు వుండవలె ననునియమము లేదు. అట్లు ప్రకృతిలో బిందువు నొందక, వికృతియందు బిందువును బొందు రూపము లనేకములు కనుపించుచున్నవి.

ప్రకృతి - నిరనుస్వారము.	వికృతి - సానుస్వారము.
పీఠము	పీఁట
పూగము	పోఁక.
వ్యాఘ్రము	వేఁగి.
వైశాఖము	వేసఁగి.

కావునఁ ద్రినగశబ్దమునుండియే తెనుఁగుపుట్టిన దని చెప్పవచ్చును. ఇఁకఁ దెలుఁగు, తెనుఁగులు పరస్పరపర్యాయపదము లగుటచేఁ ద్రిలింగ, త్రినగములు రెండింటికిం గూడఁ బరస్పరసంబంధ ముండవలయును. అనఁగాఁ ద్రిలింగములుండుచోటఁ బ్రసిద్ధము లగుమూఁడుకొండలు కూడ నుండితీరవలె

ను. ఇదివఱకుఁ ద్రిలింగము లనివ్యవహరింపఁబడు వానిలో ద్రాక్షారామమునఁ బ్రసిద్ధికెక్కిన పర్వత మేదియును లేకపోవుటచేఁ ద్రిలింగములలో నది యొక టనిచెప్పవీలుపడదు. ఇంకను ద్రాక్షారామమును సరిహద్దుగా నంగీకరించినచో గోదావరిలోసగము, విశాఖపట్టణము, గంజాములోనిసగము మండలములు తెలుఁగుదేశము కాకపోవచ్చును. కావున నీకారణముచేతం గూడ సరిహద్దును బొడిగింపకతప్పదు. అట్లు పొడిగింపనెంచిన మీఁద—

> "శ్రీశైలభీమకాళేశ మహేంద్రగిరిసంయుతమ్ ।
> తత్కాలప్రభృతిక్షేత్రంత్రిలింగమితివిశ్రుతమ్॥" (బ్రహ్మాండపురాణము)

అనువచనప్రామాణ్యమునఁ ద్రిలింగములలో గంజాముమండలము నను మఁగల మహేంద్రగిరియొకటి యని నిశ్చయింపవచ్చును. మహేంద్రగిరికూడఁ బ్రసిద్ధికెక్కిన శివక్షేత్రము. శివరాత్రి మొదలగు గొప్పయుత్సవములకు వేన వేలు యాత్రికులు నింగినంటు నామహేంద్రగిరి నెక్కి దేవదేవుని దర్శింతురు. కాఁగా మహేంద్రగిరి త్రిలింగములలో నొకటి యని నిశ్చయింపవచ్చును. కానఁ బ్రసిద్ధ మగుపర్వతమును, శివక్షేత్రమును గలచోటే త్రిలింగములలో లెక్కకు రావలెను. తక్కిన శ్రీశైల- కాళేశ్వరములు ప్రసిద్ధపర్వతములును, శివలింగములును గల వనుట నిర్వివాదాంశము.

ఆత్రిలింగములఁ బట్టి తెలుఁగను వ్యవహారమును, త్రినగములంబట్టి తెనుఁగను వ్యవహారమును గలిగిన దని తుట్టతుదకుఁ దేలిన సారాంశము.

తారానాథుఁ డనుబౌద్ధగ్రంథకర్త తెలుఁగుదేశమునకుఁ ద్రిలింగ మను నామధేయము కలదనియుఁ గళింగము దానిలో (తెలుఁగు) నొకభాగ మనియుఁ జెప్పియుండుటచేఁ గళింగము తెలుఁగులోఁ జేర్చుట దోస మని భ్రమింప రాదు. కాళేశ్వర మనఁగా నిజాంరాష్ట్రమునందలి దనియే చెప్పవలెను. కావున నిజాంరాష్ట్రమునందలి తెలుఁగుదేశము త్రిలింగములోఁ జేరఁగలదు. కర్నూలుజిల్లాలోని శ్రీశైలమును గ్రహించుటచే నించుమించుగ నది తెలుఁగు దేశమున కొకచివర యని చెప్పవచ్చును. హద్దుదాఁటినపిదపఁ గొంచెము తెలుఁగు దేశముండవచ్చును. హద్దనఁగా నించుమించుగా హద్దనియే తాత్పర్యము. కావున బళ్లారిలో సగముభాగముకూడఁ దెలుఁగులోఁ జేరవచ్చును. ఇంచుమించుగా హద్దని గ్రహించుటచేతనే గంజాముమండలములోని ఛత్రపురపర్యంతము తెలుఁగుదేశమే యని గ్రహింపవలయును.

ఈశవిద్యానాథకవిసార్వభౌమునియుక్తిని విమర్శింపవలెను. శ్రీలక్ష్మణరావుగారు వ్రాసినట్లు కాకతీయసామ్రాజ్యమునకు మూఁడునైపులఁగల క్షేత్రములను హద్దులుగా నిర్మించుకొనెను, గాని, యుపపత్తి నాలోచించి కాదు. అతనిమతమే నిశ్చయ మని యంగీకరించినచో సం దంతర్భవింపని తెలుఁగు దేశము తెలుఁగుదేశమే కాకపోవలసివచ్చును.

కావున నీపైకారణములవలనఁ ద్రిలింగమునుండి తెలుఁగు, త్రినగము నుండి తెనుఁగు పుట్టినవనియుఁ, ద్రిలింగత్రినగములకు సంయోగసంబంధము కలదనియుఁ, లింగ, నగము లొకచోట ప్రసిద్ధము లగునవి యుండుస్థలములే త్రిలింగదేశపుటెల్లలను నిశ్చయింప నుపయోగించు ననియు నాయాశయము ను దెలియఁజేయుచున్నాను.

జయాశీర్వాదము.

— కావ్యకళానిధి శతావధానిచిదంబరశాస్త్రిగారు, పిఠాపురము —

ఉ. సత్యమునందు నిల్చి నిజసత్త్వముఁ జూడఁ గొనంగఁ జేసి దా
ర్మత్యము రూపుమాపి మతిమంతుల శ్లాఘలకెల్లఁ బాత్రమై
నిత్యము ధర్మనిర్వహణనీతి నెసంగుచునుండు నాంధ్రసా
హిత్యసభావతీమణికి నీశ్వరుఁ డభ్యుదయం బొసంగుతన్.

సీ. గ్రాంథికభాషాపరంజ్యోతి నెలుఁగ నాంధ్రనిఘంటుబోధ మేర్పఱిచినావు
గ్రామ్యవాదకుభృన్నికాయంబు నడఁగింపఁ బత్త్రికాభిదుర మేర్పఱిచినావు
ప్రజ్ఞావిలోకనప్రాభవం బొదవ సద్గ్రంథాంజనంబు లేర్పఱిచినావు
విద్యాభిరుచిసుధావిర్భావ మెసఁగ నుపన్యాసవార్ధు లేర్పఱిచినావు
ఆంధ్రదేశసమాభ్యుదయంబుకొఱకు, నిజకృపాసారమును గరుణించినావు
నీకుఁ బూర్ణాయు విడుఁగాత లోకసాక్షి, యాంధ్రసాహిత్యపరిషదార్యామతల్లి.

సీ. ప్రాచీనధర్మసంరక్షణక్రమమందుఁ బూర్ణమైనవ్రతంబుఁ బూనినావు
భాషావిశేషానుపాలనంబునయందుఁ గంకణంబును గేలఁ గట్టినావు
ఆంధ్రదేశమహోదయాపాదనమునందు నెనలేని దీక్ష వహించినావు
గ్రామ్యభాషానిరాకరణకార్యమునందు దిట్టమైనప్రతిజ్ఞ పట్టినావు
ఆంధ్రమసిరొడివామమే యంతరించు, కాలమునకడ్డుపడి నిల్వఁజాలినావు
నిత్యకళ్యాణివై నీవు నెగడుమమ్మ, యాంధ్రసాహిత్యపరిషదబ్జాయతాక్షి!

బేరీజు పద్యములు.

— విస్సాప్రెగడ కామరాజకవి. —

ఉ. శ్రీవెలయంగ హస్తమున జింక చెలంగ శిరంబుమీఁదఁ దా
రావిభుఁ డిం పెసంగ నగరాజతనూభవ మై వెలుంగ రా
జీవభవాబ్జలోచనులు చెంగట మ్రొక్కులిడంగ నొప్పు న
ద్దేవుఁడు భక్తరక్షణుఁడు తెల్లనివేలుపు మమ్ముఁ బ్రోవుతన్. ౧

మ. కరపద్మంబునఁ బువ్వుబంతివలె శంఖం బుప్పతిల్లంగ నా
సిరి మాణిక్యమురీతి వక్షమున భాసిల్లంగఁ బైమీఁద బం
గరునిగ్గు ల్గలవల్వ కేలుకరణిం గ్రాలంగ శోభిల్లుఁ దా
మరసాక్షుండు దయాసముద్రుఁ డగుచు న్మమ్ముం గటాక్షించుతన్. ౨

చ. అమరనుతప్రసంగునికి హంసతురంగునికి న్సరస్వతీ
కమలముఖీమణీహృదయకంజపతంగునికి న్మహోజ్జ్వల
ద్విమలదయాంతరంగునికి దివ్యశుభాంగునికి గరారవిం
దములు మొగిడ్చి మ్రొక్కెద ముదంబున ధాత్రిఁ జిరాయు వొందఁగన్. 3

చ. కరకమలంబు లెత్తి యొడికంబుగ మ్రొక్కి నుతింతుఁ బార్వతీ
శ్వరులతనూజునిం గనకసన్నిభ తేజునిఁ బద్మసంభవాం
బురుహనిభాక్షముఖ్యసురపూజితపాదపయోజు నుజ్జ్వల
త్పరమదయాకటాక్షపరిపాలితభక్తసమాజు నర్మిలిన్. ౪

చ. కవులకుఁ బాదభక్తులకుఁ గల్పమహీరుహవల్లి కేకిసైం
ధవునికిఁ గన్నతల్లి గిరిధన్వికిఁ బద్మముఖీమతల్లి కే
శవునివెలందికి న్నలువసారసగంధికి నల్లిబిల్లి మై
యవని వెలుంగు గౌరి యనయంబు మముం గృపఁ జూచి ప్రోవుతన్. ౫

చ. విరివిలుకానియమ్మ యరవిందదళాక్షునిముద్దుగుమ్మ క
ర్బురగిరికార్ముకాంబురుహభూశపయోధరవాహముఖ్యని
ర్జరులను బ్రోచుకొమ్మ బహుసంపద లిచ్చు పసిండిబొమ్మ న
త్కరణవహించి మాధవనకంజముఖునందు వసించుఁగావుతన్. ౬

చ. అతికరుణాలసన్మతికి హాటకశైలధనుర్ధరాది దై
వతనుతసద్గుణోన్నతికి వాగ్జపుస్తకవల్లకీకళా

రతికి సరస్వతీసతికి రాజపటీరతుషారహారగౌ
ఘలితరుసన్నిభాకృతికి భారతి కంజలి చేసి మ్రొక్కెదన్. ౭

క. రాముసిశిష్యుం డగు నా, రాముని కథ లుర్విమీఁద రంజిల శ్రీమ
ద్రామాయణంబు చెప్పిన, యాముని వల్మీకభవుని నాత్మఁదలంతున్. ౮

ఉ. చారుతర ప్రభాజిత క్రమణిం గలుష ప్రభంజన
క్రూరఫణిన్ సుపర్వమునికుంజరనేత్రచకోరపూర్ణసీ
హాంఘృణిం బరాశరసమాఖ్యమునీంద్రతనూభవాగ్రణిం
గూరిమితోడ నాహృదయకోకనదంబున నిల్పి మ్రొక్కెదన్. ౯

ఉ. భాసురకీర్తిశాలి యగుభారవికిన్ భవభూతి కాళిదా
సమయూరచోరులకు దండికి బాణునకి న్నయంబున
వ్యాసిగ నామనోబ్జమున వందనము ల్పదివేలొనర్చి నేఁ
జేసితిఁ బద్యముల్ రసికజిహ్వలయందు నటింపుచుండఁగన్. ౧౦

క. మన్ననఁబడినకవులకు, నన్నయ్యకు శంభుదాసునకుఁ దిక్కనకుం
జెన్నొందు భాస్కరునకు, న్నన్నించి నమస్కరింతు మత్కృతి వెలయన్. ౧౧

ఉ. కొన్ని తెనుంగుఁగబ్బములు గూర్చినవారల కల్లసాని పె
ద్దన్నకు సింగసానినరసన్నకుఁ బిల్లలమఱ్ఱి చిన్నవీ
రన్నకు నందితిమ్మనకు హర్షమెలర్పఁగఁ గూచిమంచి తి
మ్మన్నకు జగ్గనార్యునకు హస్తసరోజము లెత్తి మ్రొక్కెదన్. ౧౨

ఉ. మన్ననచేసి మ్రొక్కి పలుమాఱు మదిం బ్రణుతింతు భాగ్యసం
పన్నుని వీరరాఘవునిపట్టి యశోజితపూర్ణచంద్రు వి
ద్వన్నుతశీలు మద్గురు నుదారగుణాఢ్యుని జేటరాతి ల
క్ష్మన్నను రాజపూజితుని నాంధ్రకవిత్వకళాధురీణునిన్. ౧౩

సీ. మున్ను జమీందారి మొగలాయిపాకుల యందంబులెఱిఁగి వ్రాయంగ నేర్చి
పొగడొందు(నట్టి)మా భూసురోత్తములకు నాగవరపు వేంకటాహ్వయునకు
వినుతశీలుఁడు కంచి వేంకటరామన్న కలరావికంటిజగ్గప్పమణికి
భాసిల్లు తుమ్మలపల్లియంకన్నకు శ్రీకాశీభానయ్యశేఖరునకు
ధీసమస్వతకూరాడతిరుపతయకుఁ, జిత్తమున హస్తకమలంబులెత్తి మ్రొక్కి
ప్రతిదినముఁ గౌతుకంబునఁ బ్రస్తుతింతు, వారికృపచేత నాకవిత్వము వెలుంగ

చ. బకములు హంసము ల్గగనభాగమున న్విహరించుకైవడిం
గుకవులు సత్కవీశ్వరులఁ గూడుకురా సభలందుఁ గావునం
గుకవులకుం గవీంద్రులకుఁ గూరిమితోడ నమస్కరించెద
న్సకలజనాభిరమ్యముగఁ జల్పినసత్కృతి విస్తరిల్లఁగన్. ౧౭

గీ. మీఁదఁగలజీడిదీసిహూమిడిఫలంబు, రసముగ్రోలెడుచందాన రసికజనులు
తప్పువిడళించి వాకవిత్వమునఁగల్గు, సుగుణసముదాయమెంతురుచోద్యములర

వ. అని యిష్టదేవతానికరంబునకుఁ గవిజననికరంబునకు దెందంబున వందనంబు
గావించి శ్రీమదీయమందిరంబున స్వేచ్ఛావిలాసంబుల విహరించుచున్న
నొక్కనాఁడు రాత్రి సంధ్యాకాలంబునఁ బాదప్రక్షాళనంబు చేసి ధౌతపరి
ధానం బవలంబించి పద్మాసనంబునం బ్రాఙ్ముఖుండనై యాచమనంబొనరిం
చి సంధ్యావందనంబు దీర్చి నామనఃపద్మంబునఁ గొంతసేపు మహేశ్వర
ధ్యానంబు గావించి మృష్టాన్నంబులు భుజియించి యంతట లేచి హస్తా
బ్జంబు నీరార్చి గండూషంబు లొనర్చి శుద్ధాచమనంబు గావించి యంతః
పురంబున కేఁగి కార్పాసతూలికాతల్పంబున నత్తమిల్లి కర్పూరతాంబూల
భాసురవదనారవిందుండనగుచు సుఖగోష్ఠిం గొంతప్రొద్దుపుచ్చి యున్మీలిత
లోచనుండనై యించుక నిద్రించుసమయంబున, ౧౮

సీ. వజ్రపుసరిఫేషువలె మస్తకంబునఁ గలునలపాసుపాకళి వెలుంగ
సొగసైనకుంకుమచుక్క తెలుంగున శుభ్రుండు మకుటిపై శోభిలంగ
బలభేదినీలంబుపగిదిఁ గంఠమునందు డంబైనగరళకూటంబెసంగ
విరిసిన మల్లెక్రొవ్విరిదండకైవడి ఫణిరాజు బొజ్జపై భాసిలంగ
మించు వెలియాలరా తేజి మీఁదనెక్కి, సకలకల్మషహరుండు శంకరుండు
శీతలగ్రావపుత్రీసమేతుఁ డగుచు, నప్పుమనువచ్చినాఁబోల నివ్వటిల్లె ౧౯

క. మీనుసిగదొర యివ్విధమునఁ, గనుపట్టినఁ గేలుఁదమ్మిగవ ముకుళింప
న్ననుఁజూచి యానతిచ్చెను, మనమునఁ గౌతూహలంబు మఱియుం బొంగన్.

గీ. సుజనహితుఁడగు మీతండ్రి జోగిరాజు, పూజగావించె మత్పదాంభోజయుగళి
చేడిములు మెచ్చ మీతల్లి చెల్లయాంబ, పార్వతీపూజ గావించెఁ బ్రతిదినంబు.

క. మీయన్న యెపుడు మిక్కిలి, మాయందున్ భక్తిగలిగి మానసపూజల్
చేయుచును బైఁడిపువ్వులు, చేయించెను భక్తజనులు సెబాసనఁగన్. ౨౦

క. కావున నను మీఁదుదిర, దేవుఁగా మదిఁ దలంచి ధీయుతు లెన్న
న్నీవొనరించెదు కబ్బము, గావింపుము కావ్య నేఁడు గైకొందుఁగృపన్. ౨౨

క. తలిరువలె నువ్వుగ్రొవ్విరి, వలె నవనీతంబువలె దవనమార్దవమై
విలసిల్లు నీకవిత్వము, చెలువము మాకర్ణంబు సేయుకుమారా. ౨౩

చ. అన విని మేలు కాంచి హృదయాబ్జము నందు నమస్కరించి స
జ్జనులకు నిత్తెఱంగు కథనంబునఁ దెల్ప దయాంతరంగుఁడై
నినుఁ గరుణింపవచ్చు నలనీలగళుం డని వారు పల్కినన్
మనమున సంతసిల్లి కృతినాథునిఁ జేసితి విశ్వనాథునిన్. ౨౪

వ. అనంతరంబ మదీయ వంశావతారం బభివర్ణించెద. ౨౫

క. వనజభవసముఁడు కశ్యప, మునికులమునఁ బుట్టెఁ బాలమున్నీటనుగ్రొ
న్ననవిల్తుమామకైవడి, జనమాన్యుఁడు జోగిరాజు సద్గుణమణియై. ౨౬

చ. సకలనృపాలపూజితుఁడు చంద్రసమానయశోధనుండు పా
వకరవిసన్నిభప్రభుఁడు వైరిపయోజగకేంద్రుఁ డబ్జసా
యకరిపుపాదపంకజసమర్పితకోమలచిత్తపద్ముఁడై
సుకవులు మెచ్చ రంజిలెను జోగయమంత్రిపురందరుం డిలన్. ౨౭

సీ. తెలివేల్పుసన్నిధి దీపము ల్వెలిఁగించుఁ గుటిలచిత్తులమీఁదఁ గోపగించుఁ
పెద్దలపట్లఁ జెప్పినమాట జరిగించు బీదవారలలేమి పెల్లగించు
సరవి బంధువులింట సంపద ల్గలిగించు శివకథల్ హరికథల్ చిత్తగించుఁ
గడువేడ్క బహురాజకార్యము ల్పొసఁగించుఁ బగరైననృపులపైఁ బంతగించు
సరులు గొనివచ్చి తనతేజి కప్పగించు, నర్థి కావదరాకుండ నడ్డగించు
భూసురులనెల్ల సేప్రొద్దుఁ బుజ్జగించు, సుజను లెన్నంగ వెలుఁగొందు జోగిరాజు.

క. రసికుఁడగు జోగిమంత్రికి, బిసరుహరిపుబింబవక్త్ర పేరాంబికకుం
గుసుమశర సన్నిభాంగుఁడు, బసవామాత్యుండు గలిగె భాగ్యాన్వితుఁడై

చ. శుభచరితుండు నిర్మలయశోజితచంద్రుఁడు సూర్యసన్నిభ
ప్రభుఁడు సుధీవరుగ్గురుఁడు బంధుచకోరవిధుండు సత్కళా
విభవచతుర్ముఖుండు పృథివీవరకార్యధురంధరుండు నై
యభినవలీల నొప్పె బసవాహ్వయమంత్రిసురేంద్రుఁ డిమ్మహిన్. ౩౦

సీ. కనికరంబున నుపాకన్యాధిపుని తాత భాసిల్లుమాతాత బసవరాజు
క్షితి శూరతకుఁ బరీక్షిన్నరేంద్రుఁ తాత భాసిల్లుమాతాత బసవరాజు

అసమానధృతికి నవ్యసునృపాలునితాత భాసిల్లుమాతాత బసవరాజు
నలువొందుతేజంబునకు యుధిష్ఠిరుతాత భాసిల్లుమాతాత బసవరాజు
భూరిగాంభీర్యమునకు సద్బుధునితాత, బుద్ధికలితకు జాంబవత్పుత్రితాత
కడుమహాభోగములకు సంగదునితాత, పరిఢవిల్లెడి మాతాత బసవరాజు.

క. బసవామాత్యశిఖామణి, యసమానగుణాన్వితాత్మ నన్నమ్మను బెం
పెసఁగఁ గరగ్రహణంబై, వసుధాధిపు లెన్న వెలసె వడిగలవాఁడై. ౩౨

సీ. సోమశేఖరునకు కుమారుల తెఱఁగునఁ గల్పభూరుహపంచకము విధమున
సజ్జముఖీరత్నమగు నన్నమాంబకు శ్రీబసవామాత్యశేఖరునకుఁ
గాత్మనందను లైదుగురు జనించిరి వధూపంకజాతశరుండు శంకరుండు
సుగుణవారిధిరాజు జోగిరాజు విభావరాజితగ్రహరాజు రామరాజు
పృథువచోజితఫణిరాజు పేకరాజు, కలితధీరత్వగిరిరాజు గంగరాజు
సుజనమిత్రులు వారిలో జోగిరాజు, రాజుచేనిమ్మపం డనఁ దేజరిల్లు. ౩౩

చ. మతికిఁ జతుర్ముఖుం డనఁగ మాటలకున్ ఫణిరా జనంగ ధీ
రతకు గిరిప్రభుం డనఁగ రమ్యతరాకృతికిన్ హరిప్రియా
సుతుఁ డనఁగన్ గభీరతకుఁ జక్కలతేఁగురుం డనంగ భూ
పతులసభాంతరాళముల భాసిలు జోగయ మంత్రిరత్నమై. ౩౪

సీ. ఏసుందరాంగి ధాత్రీసురాంగనలకు నోసలఁ గుంకుమబొట్టు లొసంగుచుండు
నేపద్మగంధి గౌరీపదాబ్జములకుఁ జిత్తాబ్జమునఁ బూజ సేయుచుండు
నేమీనలోచన మొలమి నోములు నోఁచి విప్రుల కన్నంబు వెట్టుచుండు
నేబాల చేడియల్ చేబాసనంగను గాటంపు పతిభక్తి గలిగి యుండు
నేజలజపాణి శ్రీభావ (పెసఁగ) సరవ, రాజమంత్రికిఁ బుత్రియై తేజరిల్లు
నట్టిశుకవాణి జోగయ్యయనుంగురాణి, చెలఁగు సద్గుణనికురుంబ చెల్లమాంబ

సీ. ఉదయాద్రి రవిచంద్రు లుదయించుకైవడి జలజాక్షునకు సరోజాతభవుఁడుఁ
గమ్మవిలుతుఁడును గలుగువిధమ్మున రాజమాన్యుఁడు జోగిరాజునకును
మానవతీలలామము చెల్లమాంబకు భ్రాజితగ్రహరాజు బసవరాజు
కామరా జనుపేరు గలవాఁడ నగు నేను బురవైరిపదభక్తిపుంగవులము
చారుసద్గుణమాణిక్యసాగరులము, సుజనహితులము సత్కళాశోభితులము
శ్రీసమన్వితరాజపూజితుల మగుచుఁ, గలిగితిమి తల్లికన్నుల కఱవుదీఱ.

క. రాజశ్రీ బిరుదాంకుఁడు, రాజీవనిభాననుండు రజతాద్రిమరు
ద్భూజకవినమనమాఖ్యుఁడు, రాజిలు మాయన్న బసవరాజాహ్వయుఁడై.

ఉ. అందమెలంగి పాకెలఁగి యందలి కింపొనరించుకల్పనల్
పొందుగ లెక్కవ్రాయుఁగలపూజ్యుఁ డితం డని మేదిని న్సకు
ద్బృందముచే మహీవరుల బృందముచే నుతికెక్కి మించె స
న్మందరధీరుఁడై బసవమామ్మంత్రి శిఖామణి యివ్వసుంధరన్. ౩౮

సీ. పోయుగంబునకు నచ్యుతుతలోదరి యన్న భాసిల్లు మాయన్న బసవరాజు
సత్యంబునకు నభస్వత్సుమారుని యన్న భాసిల్లు మాయన్న బసవరాజు
నలువొందువిభవంబునకుఁ గుబేరునియన్న భాసిల్లు మాయన్న బసవరాజు
కలితసత్కళలకుఁ గార్తికేయునియన్న భాసిల్లు మాయన్న బసవరాజు
ప్రబలబుద్ధికి నలవీరభద్రుసన్న, మహితదాతృత్వమునకు ధర్మజునియన్న
ధీరతకు శూలికట్టుపుదేవి యన్న, వఱిఁగవిలుచున్న మాయన్న బసవరాజు.

క. శివపాదకమలభక్తుఁడ, నవనీరజముఃఖుఁడఁ జంద్రవగధీరుఁడ నేఁ
గవివిద్వద్వదనాంబుజ, రవి విస్సాప్రగడ కామరాజాహ్వయుఁడన్. ౪౦

— షష్ఠ్యంతములు —

ఉ. రాజకళావతంసునికి రమ్యయశోజిత కౌముదీమరు
ద్భూజఫణీంద్రహాంసునికి భూరికృపారసదృష్టిపాలిత
భ్రాజితభక్తవర్గునికి భర్గునికిన్ ముఖనిర్జితాబ్జపం
కేజునికిన్ నతాజునికిఁ గిల్బిషహర్తకు లోకహర్తకున్. ౪౧

చ. వరకరుణాంతరంగునికి వార్ధినిమంగునికిం దరస్వికృ
ద్బురభుజగర్వభంగునికి భూతిసితాంగునికిన్ సమస్తని
ర్జరనుతపుణ్యసంగునికిఁ జారుపదాబ్జసమర్చితాష్టది
క్పరివృఢచిత్తభృంగునికి గపర్దికిన్. ౪౨

ఉ. ఈశునికి న్సమస్తభువనేశునికిన్ శతకోటిసూర్యసం
కాశునికిన్ గిరీశునికిఁ గర్వవినాశునికిం గచీకృతా
కాశునికి న్నకేశునికి గ్రావనివేశునికిం గృతాంతకీ
నాశునికిన్ హుతప్రమదనాగకలాశునికిం ద్రిశూలికిన్ ౪౩

చ. వనజదళాక్షమిత్త్రునికి వారిజనేత్త్రునికిన్ సుభద్రప
త్త్రునికి నదీకళత్త్రునికి దుర్భరదోష వనోగ్రవీతిహో

త్రునికి ననంగశత్రునికిఁ దోయజనాభప్రముఖ్య దేవతా
వినుతలసచ్చరిత్రునికి విస్మయగాత్రునికిం బురారికిన్. ౪౩

చ. హరునకుఁ ద్రి   భిదాదినిలింపచిత్తముం
దిరునకు దివ్యకాంతిజిత దేవనదీకుముదాబ్జభార్గవీ
గురునకు శ్రీమహేశ్వరునకున్ మునిపుంగవలోచనాబ్జభా
స్కరునకు వేడ్క నర్పణము సల్పెద మత్కృతి తేజరిల్లఁగన్. ౪౪

చ సురుచిరశోభనాకృతికి సూనృతవాక్తతికి న్మనోజ్ఞపు
ష్కరనయనాంఘ్రిజారతికిఁ జారులసద్ధృతికి న్మహాకవీ
శ్వరనుత సద్గుణోన్నతికి శత్రుభయోజగజేంద్ర కాశికా
పురపతి విశ్వనాథునికి భూతసనాథునికిన్ హితంబుగన్ ౪౫

చ. సలలితమైన కాగితము సాకుతెలుంగు లెఱింగి వ్రాయఁగా
వలయునటంచు మీకడకు వచ్చితి మిర్యోగమంచుఁ జిత్రగు
ప్తులు పలుక న్వినాయకుఁడు భూరికృపారసదృష్టిఁజూచి వా
రల కెఱిఁగించె నవ్విధము రంజిలఁజేసెద నివ్వసుంధరన్ ౪౬

చ. వలగొని లెక్కపత్రములు వ్రాయుటకున్ బహుమార్గము ల్మహిం
గల వనుమాట నే నెఱిఁగి కల్పన చేసితి నొక్కపద్ధతిన్
సులభముగా సుధీజనులు చూచి గ్రహింప ననేకమార్గముల్
గలుగఁగ జాతివా రిపుడు కాశికిఁ జేసిన త్రోవకై వడిన్. ౪౭

సీ. ముద్దుగుల్కెడు జంకె మునదరు బింతీలు నవ్యశాఖావితానములుగాఁగ
విరివిగా నచ్చోట విలసిల్లు తబిసీళ్ళు దట్టమై తనరిపత్రములు గాఁగ
విబుధు లెన్నం దగు విశదాతురంబులు వికసించునట్టి క్రొవ్విరులుగాఁగ
లతులకోలఁదిచెలంగును నెలబారు పరిపక్వఫలకదంబములుగాఁగ
ధరణిలోపల మందారతరువువోలెఁ, గాగితపులెక్కపత్రంబుపా కెఱిఁగి
వ్రాయఁగాఁదగు పదివ్రాయు వారికెల్ల,నీప్సితార్థంబులొనగూర్చునిదిః జంబు.

సీ. దొరగారినామంబుతో నుల్లసిల్లంగ సంవత్సరంబుతో సంధిలంగఁ
దగుమాసతిథివారతతులతోఁ జొనుపంగఁ దులలేని మద్దులతోఁ జెలంగ
గాముగానాలతోఁ గడు విరాజిల్లంగఁ దొడరి యూసామీలతో నెనంగఁ
దోరంపు తబిసీళ్ళతో నివ్వటిల్లంగ లావుబేరీజులతో వెలుంగ

సొనగు పెనుకొండ్రిగట్లతో శోభిలంగ
వ్రాయవలె లెక్కపత్రంబు వ్రాసిరేని
నృపులు గని మెత్తు రదియెంత నిఖిలసురలుఁ
జూచి మది నగ్గడింతురు సొంపుగులుక. ౪౯

చ. మనదరు మస్తకం బగుచు మద్దు కరాబ్జములై జిరేలు పెం
పెనఁగు దుచమ్మ కన్నులయి యొంపెసలారు రకాన లంఘ్రులై
యనదృశ మైనబింతి నడుమై తగు నంకెలు మంజులోక్తులై
పొనఁగును లెక్కపత్ర మనుపూర్ణసుధాకరసన్నిభాస్యకున్. ౫౦

చ. సిరులు లభించుఁ బుణ్యములు చెంతవసించు నృపాలకోటిస
త్కరుణఘటించు శత్రుజనదర్పము లెల్ల హరించు సౌఖ్యముల్
విరివిగ సంభవించుఁ గడు వేడ్క మనోరథము ల్ఫలించు నా
వరునను లెక్కపత్రములు వ్రాయుసమర్థుల కివ్వసుంధరన్ ౫౧

సీ. సిరి యనుగల్వక్రొవ్విరికిఁ బున్నమనాఁటి పూర్ణచంద్రబింబం బనంగఁ
దగుమనోరథమిళిందములకుఁ బారిశాసనభూజపుష్పగుచ్ఛం బనంగ
నిబిడదరిద్రతానీరేజపాళికి రాణించుమదకుంజరం బనంగ
వితతవివత్తిదర్వీకరశ్రేణికిఁ గమలలోచనతురంగం బనంగఁ
దేజరిలు లెక్కపత్రంబు దీనిమహిమ, నలువ కైనను వర్ణింప నలవి గాదు
చెప్పఁబూనితి నాకుఁ దోఁచినవిధంబు, రసికజనులార మీ దయారసమునొంద

ఉ. ఎన్నికఁ జెందినట్టిఘను లెన్ని తెలుంగు లెఱింగియుండినం
గొన్ని తెలుంగు లేర్పఱిచి కొన్ని తెలుంగులు దెల్పుకున్న వా
రన్ని తెలుంగులందు ససమర్థు లటన్నప్రసిద్ధి వచ్చు నం
చున్న తెలుంగు లన్ని విభుధోత్తము లెన్నఁగ నేర్పరించిరన్. ౫౩

ఉ. కొందఱు పాఠపద్ధతియుఁ గూర్మి నెఱుంగ రెఱింగిరేని వా
రంద మెఱింగి వ్రాయవలె నంచు నెఱుంగ రెఱింగిరేని మె
చ్చం దగినట్టి కల్పనలు సల్పనెఱుంగరు వానిపద్ధతుల్
పొందుగ నెల్లవారలకు బోధపడన్ రచియింతు నిమ్మహిన్. ౫౪

కం. అందము లెఱిఁగినకల్పన, చందము లెఱిఁగినను పాఠసరియౌ విరామన్
డెందమున బుద్ధిమంతులు ముందుగ పాఠంబుఁ గవలయు మొదలిడి గనుకన్ ౫౫

చ. పనివడి తాబుదెచ్చి నలుబారులుగా నొనరించి బందు వే
ష్టనుగొని నాల్గువైపులను గత్తెరచే సవరించి పొంకమై
లవరేకు బందుపట్టు ప్రమదంబున నల్గకులెల్పతించి యిం
పొనరఁగ లెక్కవ్రాయవలయున్ మతిమంతులు దానిమీఁదటన్. ౬౦

సీ. లేమలు కడకొత్త లెక్కపత్రము వ్రాయ మున్ను తురుష్కులు వన్నెకెక్క
కణపకలంబు యోగ్యమటంచు నెంచిరి జాతివారలు సీమబాతుకలము
క్షేమంబటంచు నంగీకరించిరి నృపుల్ విలసిల్లు నివిరెండు విధములైన
కలములఁజూచి మిక్కిలి పసందొనరించి గణుతించి రదిగాన కణపకలము
సీమబాతుకలమ్ము ప్రసిద్ధిఁజెందె, వానితో లెక్కవ్రాయంగవలయుఁ గాని
కడమ కలములు దెచ్చి ముఖ్యములటంచు, వసుధ నెవ్వరుఁ జేపట్టి వ్రాయరాదు

చ. గణపతియిచ్చు సత్కళలు కంజభవుండు చిరాయువిచ్చు స
ద్గుణుఁడగు పద్మలోచనుఁడు కోరిన కోర్కెలిచ్చు నాగభూ
షణుఁడు విభూతులిచ్చు శరజన్ముఁ డుపేంద్రుఁడు శక్తులిచ్చు నా
గణపకలంబు హస్తమునఁ గైకొనివ్రాయ సుధీజనాళికిన్. ౬౧

ఉ. ధాళవెలంది సత్కృపకుఁ దానకమై శరదిందుచంద్రికా
జాతవిభాసమానములు శత్రుమనోజ్ఞమదేభహస్తమై
వ్రాఁతకుమూలమై సకలవైభవముల్నమకూర్ప మూలమై
బాతుకలంబు పెంపెసఁగఁ బల్మఱుఁ గైకొని వ్రాయ మేలగున్ ౬౩

ఉ. కమ్మనివింటి ఒల్టొరను గన్నవజీరు కృపారసంబు చొ
క్కమ్ముగఁ దాల్చెనంచు నొడికంబుగ హస్తమునందు నిల్పి న
య్యమ్ముగ వ్రాయునక్షరములంచు మహీదివిజుల్ నుతింపఁగా
నెమ్మికలమ్ము భాసిలెను నెమ్మి జనంబులు వ్రాయ మేలగున్. ౬౪

చ. కణపకలంబు బ్రహ్మకనికారముఁ నెమ్మికలంబు పంకజే
క్షణుని దయారసంబు రభసంబున బాతుకలంబు నాగభూ
షణు కృపగల్గి మించెనసి సర్వజనుల్ ప్రణుతింప మానవా
గ్రణులు కరారవిందములఁ గైకొని వ్రాయుదురక్షలంబులన్. ౬౫

చ. జిగిగలపెంకులోపలను చేరెఁడు బియ్యము వోసి తెచ్చి చ
క్కగఁ బ్రొయిమీఁద నుంచి యొడికంబుగఁ గ్రింద దృఢాగ్నిఁజూపి పొం

దుగ నది తప్తమైనతటిఁ దోయము లోఁ దగినట్టుపోసి రొ
ప్పఁగ నది తెల్లగుడ్డ వడపోసినఁ బాకమవంగఁ జెల్వగున్. ౬౬

సీ. పరికించి తెల్లని పావసన్నపుగుడ్డముక్కలో బెత్తెఁడుముక్కఁదీసి
కుంకుఁరవిభాన్నచే నొకవత్తిచేయించి ప్రమిదెలోపలనుంచి చమురుపోసి
దీపంబువెలిఁగించి తెల్లసున్నమ్మునఁ బూతఁబెట్టిన పెంకుమూఁతవేసి
పెంపొందవానిపైఁ జేఁడముద్దయమర్చి దివ్వెపట్టిక్కులఁ దేజరిల్లి
యున్నఁ గన్గొని కొంతసే పూరకుండి
యొక్కగడియకు మిక్కిలి యుంచకపుడు
పొంకుఁదీయంగ దానిలోఁ బెరసియున్న
యమ్మసి వెలుంగుఁ గాటుకయన మహేశ. ౬౭

ఉ. చేరెఁడు గుడ్డలో మిసిమిఁజెందిన కాటుక తెచ్చియుంచి బ
ల్గారిమి నాల్గుదొంగులుపు గూర్చికరంబునఁ బూని లోఁతు వి
స్తారము లేని పళ్ళెమునఁ జల్లని పాకముపోసి దిద్దినన్
మీఁటి సిరాయనంగ నది మేదినిపైఁ జెలువొందుఁ బూజ్యమై. ౬౮

చ. తెలుపుగలట్టి చాకుఁగొని తెల్లని బాతుకలంబుచెక్కి క్రొం
జిగి దళుకొత్త మూది మొనఁజేసి సమత్వముఁ గాఁగనొక్కి కొ
ద్దిగఁ దగుపాళిమొత్తి యిరుదిక్కుల రొండవమూఁటు చెక్కినన్
సొగసుగవ్రాయు మేల్కలముమూది నృపుల్మది నెంతు రర్మిలిన్. ౬౯

సీ కమలాక్షునవక్త్రకంజమునందు నొక్కటి యనలుని నేత్రములందు రెండు
డంబైన శక్తిపీఠత్రయంబున మూఁడు నలువ నెమ్మోముదమ్ములను నాల్గు
వలరాజుపగవాని వదనాబ్జములనైదు శరజన్మమోముఁ దామరలనాఱు
మరువొందుసప్తర్షిముఖపద్మములనేఁడు వసుముఖాబ్జములందు వఱలుదచ్చి
నరవిధులందుఁ దొమ్మిదిజనవముండె, పిదప నోంకారమునయందు బిందువొకటి
యుదయమైసంఖ్యబిందువు నుర్విమీఁద, గణనదుర్లభమైయొప్పి కానఁబడియె.

గీ. సన్నుతింపఁగఁ దగినట్టి సున్నయందుఁ
గలమహత్త్వంబు చెప్పశక్యంబుగాదు
చెప్పఁబూనితి నాకుఁ దోఁచిన విధంబు
దొరలు నుతియింప బుద్ధిమంతులు గ్రహింప. ౭౦

ఉ. చేవ కలాశిలోపలను జెన్నువహించినరీతిఁ బుష్పలోఁ
దావి వెలుంగుమాడ్కిఁ గలధౌతములోపల వన్నె మిక్కిలిం
దావిలసిల్లునట్టివిధితంబుగఁ గొబ్బరకాయలోపలన్
జీవనమొప్పుచందమునఁ జెల్వగుఁ దొమ్మిది సున్నలోపలన్. ౭౨

చ. తనజతఁగూడి నివ్వటిలుదాని ఘనత్వము నొందఁజేసి తా
ఘనతవహించుఁ దానొకతెగాఁ జెలువొందిన సర్వశూన్యమై
తనరెడు నర్థమిచ్చు విధితంబుగ సున్న మహత్త్వమెన్నఁగా
వనరుహగర్భురాణియగు వాణికిఁ గాదని నాకుశక్యమే. ౭౩

గీ. రూపుమీఱుగఁ దనలెక్క చూపఁబడుచు
నెంతమట్టుకు సంఖ్య పెంపెక్కియుండు
ముద్దుగుల్కుచు నన్ని తొమ్మిదులు దాల్చు
నుప్పతిలు సున్నమహిమంబుఁ జెప్పఁదరమె. ౭౪

— నగదుజమాఖర్చు —

సీ. నగదుచిట్టావ్రాయఁదగురీతి జమ ఖర్చు వేర్వేఱ నావఱ్ఱ వేయుదారి
నెలజమాఖర్చు వక్కిలి వ్రాయుపద్ధతి వేఱ్ఱఁజెందిన ఖద్దు వేయుసూటి
వరికించి మునరపుబారుసేయు తెఱఁగు సాలుజమాఖర్చు సలుపువిధము
వరఁగజమా వసూల్బాకీ జమాఖర్చు వరుసవసూల్వాకివ్రాయునేర్పు
లోకు లెన్నంగఁదగు చెల్లుబాకి సరణి
యువని జమకట్టి సిహాసీయునట్టిక్రమము
చెప్పఁబూనితి నాకుఁ దోఁచినవిధంబు
రసికజనులార మీద మోదనము నొంద. ౭౫

— చిట్టావ్రాయుపద్ధతి —

సీ. నాడెంపుబాడులు నలుగడల్ కత్రించి కడుబందుబందు సల్గకులుచేసి
వలసినబందులు వరుసగా సమకూర్చి సీమబాతుకలంబు చేతఁబూని
తగినపాయిగాకలందాను చెంతనునిల్పి సాటిముసద్దీలు సన్నుతింప
నందమైతగు మీఁదిబందుపై ముందుగా మవ్వంపు ముసదరు మద్దులిపి
నలువొందు పరగణానామంబు లిఖియించి పిమ్మటయజమానుపేరు వెనుక
రాణించు సంవత్సరముపేరు తరువాతఁ జెంపొందు మాసంబుపేరు వ్రాసి
దీనికి బెత్తెఁడు దిగువ జిలేగొని వన్నెమీఱఁగరోజువారముంచి
తబిసీళ్ళతోనొప్పతాలూకదేహాయయాసామివారితో భాసిలంగ

వ్రాసి యీతర్వాత వచ్చు జుల్మానాలు వట్టముల్ రుసుములు బాజుగస్తు
కజ్జలు మొదలుగాఁ గలవస్తు జమకట్టి పేరోజు మజుకూరు వెరసి చేసి
వరుఁగ రోజుగుజస్తు బాకి విసోకించి యున్న చోకట్టు రెం డొకటిచేసి
దీనికి బెత్తేఁడు దిగువ జిలే గొనిఖర్చును(?)
మర్దుగొని తబశీళ్ళతో నొప్పకొమరురుగుల(?)
దాఖలు సర్కారు తౌజీవివాములు భత్యఖర్చులు బరాతములురద్దు
ఖర్చులు మొదలైన ఖర్చులు...వేక్క శోలిఖయించి వెరసిచేసి
కూర్చి జమయందు నీఖర్చు కొట్టివేసి, పైకిఁ దేలిన శేషంబు బాకియంచి
యుటులు జరిగెడు పద్ధతి ననుసరించి, వ్రాయుచుంపాడునగడు చిత్తాయనంగ.

—♦ జమ ఆవర్జా వేయుపద్ధతి ♦—

సీ. తనరారు నొక్క తెల్లని తాబుగైకొని చెలువైన కత్తెరచేతఁబూని
వన్నె మీఱఁగ నాల్గువైపుల కత్తిరించి యొనిమిది గడులుగా నేర్పరించి
తురుమగా వ్రాయు బాకుకలంబు చేపట్టి నిండుపాయిఁబుడ్డి దండనునిచి
చెలువొందు దావుపై చిత్తావులిఖియించి బారామునద్దిలు ప్రస్తుతించి
నాడె మై చెన్నొందు నగడు చిత్తాఁజూచి కూరిమిరోజుమజ్కూరు వేసి
తొలిగడియందుఁ బొందుగ బారు గావించి కడువేడ్కమిగిలిన గడులయందుఁ
దెలియంగ తాలూకు దేహాయ ఖర్చులు వట్టముల్ రుసుములు బాజుగస్తు
లోదవు జుల్మానాలు మొదలుగాఁ గలవస్తు బత్తబిసీళ్ళతో బారుచేసి
వాని బేరీజు లన్నియు వన్నెఁగూడి, దేని బేరీజు దానికిఁ దేటపఱచి
మొత్తు బేరీజు గల్పినరి కెట్టియున్న(?) నదివసుంధర నావర్జ యని వెలుంగు.

—♦ ఖర్చు వెరసి-ఖర్చు ఆవర్జా వేయుపద్ధతి ♦—

సీ. తనరారు నొక్క తెల్లని తాబు గైకొని నల్గడల్ కత్తిరించి నాల్గురెండు
గడులుగా నొనరించి పిదపనా తాబుపై రాణించు చిరునామ వ్రాసి వెనుక
నాడెపై చెన్నొందుఁ నగడు చిత్తాఁజూచి కడువేడ్క ప్రతిరోజు ఖర్చు వెరసి
తొలిగడియందుఁ బొందుగ వ్రాసి మిగిలిన గడులలోపలను సర్కారుచెల్లు
తలజులు రద్దు ఖర్చులు భత్యఖర్చులు తౌజబరాతముల్ ధర్మఖర్చు
లాదిగాఁ గలఖర్చు లన్ని విమర్శించి బత్తబిసీళ్ళతో బారుచేసి
వాని బేరీజు లన్నియు వరుసఁ గూడి, దేని బేరీజు దానికిఁ దేటపఱచి
మొత్తుబేరీజుకలిపినరికట్టియున్న(?) వఱలుచుండును ఖర్చునావర్జయనఁగ.౭౮

—♦ ఫర్దువేయుపద్ధతి ♦—

సీ. గొనబైనఫరుకులు గొని మీఁద సిరినామ మరగున వ్రాసి ఫేషాణివిలిపి
భవ్యమై తగు మీఁది ఫరుదుపై ముంటుగా మవ్వంపుమునదరు మస్దుదెచ్చి
ఖరదారు నిల్పి యాక్రింద బింతీగొని తాలూకుదేహాయ గీలుకొలిపి
దానిక్రిందను మునదరులుగా పరగణాల్ లిఖియించి వాని జిల్లెల యందుఁ
దగుగ్రామములువ్రాసి తరువాత నొకబింతి మళ్ళిగైకొని తతిమ్మా లిఖించి
తనరారు దానిక్రిందను గొన్ని మునదరుల్ దొరకొని బాజగుస్తులు శివాయ
ఖర్చు మొదలుగాఁగఁ గలవికతాయించి మేలైన వానిజిల్లెలయందు
వ్రాయంగఁ దగు నివ్వి వానిపేరులు వ్రాసి బారామునద్దీలు ప్రస్తుతింప
మాఁదులొమ్మిదిమానముల జిలేఖర్చులఁ గగ్గొని యాజమాఖర్చులందు
మురువొంద దేహాయ మొదలైన జమలెల్ల బత్తబిసీళ్ళతో బారుచేసి
వెనుక జమకట్టి శహాదెచ్చి వేర్పఁ గలిపి, వాని బేరీజు లన్నియు వరుసఁగూడి
చేని బేరీజు దానికిఁ జేటపటిచి, మొట్ట బేరీజు పైదాని మీఁదనిలుపఁ
బరిఢవిల్లుచునుండు మొఫర్దనంగ. ౨౯

—♦ మునసరఫు వేయుపద్ధతి ♦—

సీ. పాటించి తెల్లని ఫరుకులుగైకొని వానిపై సిరునామవ్రాసి క్రిందఁ
బొసఁగంద సొగసుగా ఫేషాణి లిఖియించి భవ్యమైతనరుమైఫరదు మీఁద
మవ్వంపుమునదరు మస్దుగా ఖరదారు నిల్పి యాక్రింద బింతీ యమర్చి
నరగున దాఖలు సర్జారు గీల్కొల్పి దానికిందరులుదెచ్చి(?)
వాతౌజీబరాతముల్ తైనాతి దారా...నిలుకసాల్మొదలైన వెంచివ్రాసి
వానితర్వాతను వానిజిల్లెలవ్రాయఁగనొప్పు భాసిల్లు నామముల్ పాదుకొల్పి(?)
మాఁదులొమ్మిదిమానముల జమాఖర్చులఁ గగ్గొని యాజమాఖర్చు లందు
సంధిల్లుదాఖలు సర్జారు మొదలుగా బత్తబిశీళ్ళతో బారుచేసి
వెనుక జమకట్టు శహాదెచ్చి వేర్పఁ గల్పి, వాని బేరీజులన్నియు వరుసఁగూడి
చేని బేరీజు దానికిఁ జేటకటిచి, వ్రాయు మునసరఫనంగ బాగైమెసంగు. ౩౦

శ్రీరామార్పణమస్తు.

[ఈపద్యము లింకను గొన్నియుండునో యింతటితో సరియో తెలియ రాదు. ఇది శ్రీపిఠాపురముమహారాజావారి పుస్తకభాండాగారములోని ప్రతి నుండి ప్రకటింపఁబడినవి.]

కీర్తిశేషులైన వేదము వేంకటరాయశాస్త్రిగారు.

మహోపాధ్యాయ కళాప్రపూర్ణ బిరుదాంచితులగు వేదము వేంకటరాయశాస్త్రిగారు గొప్పపండితులు. ఈపండితులు చెన్నపురిలో 1853 సం॥రము డిసెంబరు నెల ది 21 తేదికి సరియైన ప్రమాదీచనామసంవత్సర మార్గశీర్ష బ ౬. బుధవారమున జన్మించిరి. వీరికుటుంబము పండితకుటుంబము. వీరిపితామహులు వేదము వేంకటరాయశాస్త్రిగారు తాతగారిపేరే వీరశాస్త్రిగారికిఁ బెట్టఁబడినది. తండ్రిగారు వేంకటరమణశాస్త్రిగారు. వీరునర్సాపురము విశాఖపట్టణము మున్నగుతావుల నుపాధ్యాయులుగా నుండిరి. సహస్రమాసజీవి. ఎనుబదిమూఁడుసంవత్సరములు జీవించిరి తల్లి లక్ష్మమ్మగారు. శతంజీవినియని చెప్పవచ్చును. తొంబదియెనిమిదేండ్లవయసున మొన్న మొన్ననే పుత్త్రులచేతులలోఁ బరమపదించిరి. వీరియొక్క తమ్ములు వేంకటాచలయ్యగారు, బి. ఏ. బి. యెల్. నెల్లూరిలో వకీలు వీరివంశమునం దందఱు దీర్ఘాయుష్మంతులు. కావుననే వీరును డెబ్బదిమూఁడువత్సరములు భూలోకము నలంకరించిరి. వీరిద్వితీయసతీమణి శేషమ్మగారు. ఈయిల్లాలికి సర్వసాధారణస్త్రీసహజమైన వైధవ్యము వార్ధకదశలో సంప్రాప్తమగుట శాస్త్రిగారిమరణముతోపాటు మాకు దుఃఖహేతువైనది. వీరికుమారుఁడు మాత్రము కౌమారవయస్సుననే తల్లిదండ్రులకుఁ బుత్త్రశోకమును గలిగించిరి, గాని, ఓదార్పునకుఁ బౌత్త్రులను శాస్త్రిగారికప్పగించిరి. ఈయన ప్రసిద్ధవిద్వాంసులగు ప్రొఫెసరు శేషగిరిశాస్త్రిగారి యల్లుఁడట. శాస్త్రిగారు పుదూరుద్రావిడశాఖాబ్రాహ్మణులు, చాలకాలమునుండి యీశాఖాబ్రాహ్మణతల్లజులవలననే సంస్కృతాంధ్రభాష లభివృద్ధినొందుచున్నవి. వావిళ్ల రామస్వామిశాస్త్రిగారు, వీరియల్లుఁడగు చదలువాడ సుందరరామశాస్త్రిగారు, వీరిబంధువు లగుదండిగుంట సూర్యనారాయణశాస్త్రిగారు, వేంకటరాయశాస్త్రిగారివలెనే యాంధ్రభాషకు సంస్కృతభాషకు నెట్టిసహాయముచేసిరో జగద్విదితము. మాటమాత్రమునకే వీరు ద్రావిడులు గాని యాంధ్రభాషాపోషణమే వీరివ్యాపారము.

వేదము వేంకటరమణశాస్త్రిగారు చెన్నపట్టణమునుండి వచ్చి గోదావరి, విశాఖపట్టణము జిల్లాలలో నుపాధ్యాయులుగానుండిరి. అపుడు వేంకటరాయశాస్త్రిగారిది బాల్యము. నర్సాపురములో విద్యాప్రారంభ మని చెప్ప

వచ్చును. విశాఖపట్టణములో మెట్రిక్యులేషను, ఎఫ్. ఏ. పరీక్షలకుఁ జదివి గెలిచి కలక్టరుకచేరిలోఁ గొంతకాల ముద్యోగము చేసిరి. తర్వాతను రాజమహేంద్రవరము టౌనుహైస్కూలులో ప్రధానోపాధ్యాయులైరి. పిమ్మట చెన్నపురి ముత్యాలపేఁట స్కూలులో హెడ్మేష్టరుగా నుండిరి. అనంతరము క్రిస్టియన్ కాలేజీలోఁ బండితులుగా నియమింపఁబడి సమర్థి రంగయ్యచెట్టిగారి యనంతరము వారిపదవి నధిష్ఠించిరి. ఆకళాశాలనుండి విశ్రాంతిపొందినపిమ్మట 1911 సంవత్సరములో ఆంధ్రసాహిత్యపరిషత్తు స్థాపింపఁబడినపుడు దానికిఁ గార్యదర్శిగానుండిరి. శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యము ప్రారంభింపఁబడినపుడు వీరు దానికి 1915 సంవత్సరము నవంబరునెలనుండి ముఖ్యసంపాదకులుగానుండిరి. నెల 1 కి రు 225 రూపాయలజీతముపై వీరాపనిని 1918 సం॥రము జనవరినెలవఱకుఁ గావించిరి. నెల్లూరిలో జరగిన యెనిమిదవపరిషద్వార్షికసభకు 1919 సంవత్సరము జూన్ నెలలో నధ్యక్షులైరి. 1929 సంవత్సరము జూన్ 18 తేదీని వీరు మరణించువఱకుఁ బరిషద్గౌరవసభ్యులుగా నుండిరి. ఈపదునెనిమిదియేండ్లును శాస్త్రిగారు పరిషత్తు ననేకవిధముల గౌరవించిరి.

వీరు కొంతకాలము జ్యోతిష్మతీముద్రాక్షరశాలను స్థాపించిరి. అందు ముద్రింపఁబడిన గ్రంథములు సుందరముగాను నిర్దుష్టముగా నుండెననుట యెల్లలకు విశదమే. పరిషత్పత్రికకూడఁ గొన్నినాళ్ళాముద్రాలయముననే ముద్రింపఁబడినది.

శాస్త్రిగారిపాండిత్యము సంస్కృతాంధ్రములయందుఁ గూలంకషమైనది. దానికిఁదోడు మాతృభాషయగు నఱవమును, రాజభాష యగునింగిలీషును వచ్చినవారగుటచే మిగుల వారి పాండిత్యము రాణించినది. ఆకొండి వ్యాసమూర్తిశాస్త్రిగారు, పురాణపండ మల్లయ్యశాస్త్రిగారు, కల్లూరి వేంకటరామశాస్త్రిగారు, కస్తూరి శివశంకరశాస్త్రిగారు మున్నగుపండితులు వీరితోఁదుల్యులు నధికులు నుండిరిగాని రాజభాషాదిసహకారము వారికిఁ దక్కువ. ఒక్క యింగ్లీషునే వీరు పాఠశాలలో గురువులయొద్ద నేర్చిరిగాని సంస్కృతాంధ్రములు స్వయంకృషిచేతనే సంపాదించి వృద్ధిచేసికొని రనిచెప్పుదురు. సముయానుగుణముగ నాయాగ్రంథములు విశేషవిమర్శతోఁ జదివియుండిరి. వీరి శాస్త్రపాండితి శృంగారనైషధము, ఆముక్తమాల్యదల వ్యాఖ్యానములం దిలకించినను, ఇతరగ్రంథములం గాంచినను దెలియవచ్చును.

వీరనేక సంస్కృతాంధ్ర గ్రంథములను ముద్రించి ప్రకటించి యుండిరి. వాని వివరము కొంత యీ క్రిందఁ జూపుచున్నాము.

1. పూర్వకవుల సంస్కృత గ్రంథములు.

రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, వీనికి సంస్కృత వ్యాఖ్యయుఁ బూర్ణాంధ్రటీకాతాత్పర్యములును.

అమరుకము, పుష్పబాణవిలాసములకు వ్యాఖ్య, టీకలు.

భర్తృహరిశతకత్రయమునకు, సం. వ్యా. తెనుఁగుటీకాతాత్పర్యములు.

హితోపదేశపంచతంత్రదశకుమారచరిత్రలు- మూలము.

విక్రమార్క-భోజచరిత్రలు - బిల్హణీయములకు, టీకాదులు.

రసమంజరి - తెనుఁగుసంపూర్ణటీక.

ప్రియదర్శికానాటిక స., తెనుఁగు.

శబ్దమంజరీతిబంతమంజరులు.

2. పూర్వకవుల యాంధ్రగ్రంథములు.

శృంగారనైషధమునకు సర్వంకషవ్యాఖ్య

విజయవిలాసము సారంగధరచరిత్రములకు టీకలు టిప్పణులు.

ఆముక్తమాల్యదకు సంజీవనీవ్యాఖ్య

విన్నకోట పెద్దన కావ్యాలంకారచూడామణి 1-7 ఉల్లాసములు.

ముక్కుతిమ్మన్న పారిజాతాపహరణము-మూలము.

మడికి సింగన్న జ్ఞానవాసిష్ఠరామాయణము.

గారన హరిశ్చంద్ర ద్విపద - సటిప్పణి.

ఆంధ్రబిల్హణీయము - మూలము.

3. శాస్త్రిగారు రచించిన గ్రంథములు.

రత్నావళి, ప్రియదర్శిక, నాగానందము, విక్రమోర్వశీయము, ఉత్తర రామచరిత్రము, మాళవికాగ్నిమిత్రము, అభిజ్ఞానశాకుంతలముల శాంధ్రీకర ణంబులు గావించిరి. ప్రతాపరుద్రీయము, బొబ్బిలియుద్ధనాటకము, ఉషానా టకము, నివి వీరిస్వతంత్రనాటకములు హితోపదేశము, భోజచరిత్రము, బే తాళుని యద్భుతకథలు, కథాసరిత్సాగరము, దశకుమారచరిత్రము అను నాం ధ్రీకృతవచన కావ్యములు.

శిక్షకనవిజయము, ప్రసన్నరాఘవనాటకవిమర్శనము, విమర్శవినోదము మొదలగు విమర్శగ్రంథములు.

అలంకారశాస్త్రసంగ్రహము.

స్త్రీపునర్వివాహదుర్వాదనిర్వాపణము - మతవిషయము.

భగవద్గీతలు - సాహిత్యదర్పణము - కాదంబరి మున్నగునవి యముద్రితములు నసంపూర్ణములును గలవని వదంతి.

వీరికి మహోపాధ్యాయబిరుదమును వీరివిద్వత్తకు మెచ్చి నెల్లూరిలో నొక పీఠాధిపతులిచ్చిరి. అప్పు డేమో శాస్త్రిగారికి శాశ్వతధనసహాయము చేయఁబడినట్లు చెప్పుకొందురు గాని యిప్పటియాందోళనము గాంచిన నది యున్నట్లు కనఁబడదు. కళాప్రపూర్ణ బిరుదమును బెజవాడ, ఆంధ్రవిశ్వకళాపరిషత్తువా రిచ్చినది.

ఇంతటి గొప్పపండితునియింట లక్ష్మీసరస్వతుల తగవులాట జరిగినది. ముసలిదియగు నత్తను కోడలు నిలువనీయ లేదు. కావుననే ఉన్నతాధికారులగు రెడ్డిమిత్రులు, సర్వాధికారములు గలయున్నతోద్యోగులగు శిష్యులు ధనికులగు బంధువులును గలశాస్త్రిగారియింట నన్నివిధములను సరస్వతీవిజయధ్వజమే లేచినది. పోరునష్టము - అత్తగారితోఁ బోరినది కావుననే, శాస్త్రిగారి శారద, తనకాంచిక కాలుకింకిణులకంబు నెక్కువఁగాఁ జేయించుకొనలేక పోయినది.

ఈవిద్వద్వర్యుని మృతి యాంధ్రభాషకు గొప్పనష్టముం దెచ్చినది. ఆంధ్రభాషకు మహోపకార మొనర్చియు, నొనర్చుచును, నొనర్పఁబోవుదును, నాంధ్రలోకమును విచారమగ్నము చేసి స్వర్గస్థులయిన వీరియాత్మశాంతికిఁ బలువురు పత్త్రికాధిపులు సూచించినట్లు గా వీరిగ్రంథములను గొనియు నచ్చు వేయించియు, వీరికుటుంబమునకు సాయపడుట తప్ప నితరమార్గము లేదు.

కవిగజాంకుశము.

(భైరవకవి)

క. శ్రీమత్పరమసితానన, తామరసవికాసలీలఁ దగిలి భ్రమరాం
బామధుమత్తభ్రమరిక, నామనసరసీరుహంబునన్ భ్రమియించున్. ౧

వ. అని యిష్టదేవతాప్రార్థనంబుఁ జేసి, ౨

క. నిరుపమమతివిస్ఫురణం, బరఁగినసత్కవులఁ దొల్లి బహువిధముల న
చ్చెరువొందఁ జెప్పఁబడిన, వరనుతసాహిత్యలక్షణగ్రంథములన్. 3

క. సందడి కడు లక్షణమును, బొందుగ దవళించి జాగు వోవిడిచి సుధీ
బృందంబు మెచ్చ నేనొక, చందమ్మునఁ గవిగజాంకుశమ్ము నుపేరన్. ౪

గీ. లక్షణగ్రంథ మొనరించి లాగు మీఱ, దానిఁ గొని యేను కుకవిమాతంగములను
మదము దూలంగఁ గీల్పట్టములపు వాఁడ, నని ప్రతాపించి పలికిన పలుకు కవినుఁడు.

క. భ్రమరాంబికామనోహర, సముదితనిరవద్యహృద్యసాహిత్యకళా
క్రమవిమలప్రతిభాచం, క్రమణక్రమశాలినైన గౌరనసుతుఁడన్. ౬

క. భైరవుఁడ నుభయభాషా, పారీణుఁడ లోభిధవనధవభూమివ్యా
పారనవికారకుమ్మలి, ఘోరపిశాచములకు దుర్భరకాము భైరవుఁడన్. ౭

క. క్షత్రగ్రహగణభూ, తాక్షరగణదోషనిర్ణయం బొనరింకన్
దక్షులుగా గిడిగా దని, శిక్షించినఁ గన్ను లెత్తఁ జేతురు కుకవుల్. ౮

క. కిరుకుచు లక్షణ మెఱుఁగక, కొరుకుచు వడిఁ బ్రాస యతిని గూడక మిన్నుల్
వెరకుచుఁ బదసంధులు చెడ, నరుకుచు నరకవిత చెప్పునతఁడు గవియే.

క. నెఱయ గురులఘువివేకము, లెఱుఁగని వసగూటులెదుర నెక్కొఁగవిత
ల్లోఱగెదు కుకవులఁ బద్యపు, దఱటులఁ గొట్టించె భువల దెకద్జ్ఞులునథలన్.

క. సేవించిన ధనపతిఁ గా, దీవింప వహ కరించి తిరిగిన భిక్షుం
గావింప లక్షణజ్ఞుఁడ, భావింపఁగ నన్ను నెన్నఁ బవిలే దింకన్. ౧౧

వ. లక్షణం బెట్టిదనిన, ౧౨

సీ. అవనిగణాళి గణాళికి నధిదేవతలు గ్రహంబులు గ్రమంబులును వాని
కులములు ఫలములు గూడుమర్యాదలు నక్షత్రజంతువులు నచ్చువులు నెఱిఁగి
పిదప మహాభూతి బీజచింతనమును వర్ణవర్ణగ్రహనిర్ణయంబు
లక్షరభేదము పరిమిత్రశోధన క్రమముఁ దత్త్వలవిచారమును దెలిసి

తనకు నెనరులేక దర్పించినసుమతి, విభులసభల బుధులు వివిధవిధులఁ
జెలఁగిపొగడఁ గవితసెప్పెడివారు సత్కవులపేరుపాటుకవులుగలరె. ౧౩

క. ఈ యెన్నినలక్షణము ల,మేయప్రతిభఁ రచింతు మృదుతరకావ్య
శ్రీ యొనఁగఁ బోనఁగనది బళి,రే యనుచు న్సుకవులాదరించి నుతింపన్.

క. జగతీజలానలానిల, గగనసుధాకరవరోష్ణకరవరమాత్మల్
మగణాదుల కధిదేవత, లగజావల్లభుని మూర్తులవి యెనిమిదియున్. ౧౫

క. రవితురగరజతవిద్రుమ, కువలయహారినీలశకలకురువిందసుధా
నవకనకనికష రేఖా, ప్రవిమలకాంతులఁదనర్చు బరువడిగణముల్. ౧౬

క. రజనికరతనయభార్గవ, కుజతరణిజదితిజరాజగురుగురుగ్రహముల్
నిజముగ మయరసతలకును, భజలకు నెన్న న్నిజాధిపతులు గ్రహంబుల్.

క. పలితయలును నగ్రజకుల,ములు రజలవనీశసుకులములు భగణము వి
ట్కులజము మగణము నాలవ,కులముది నగణమ్ము హీనకులమునితలఁపన్.

క. పరసాన్నరుచిరభూషణ, పరితావస్థానచలనబహుసుఖరుజా
పరమాయురచలలక్ష్మీ, కరములుయమరసతభజనగణములు వరుసన్. ౧౯

క. నన్నుతగణాధిదేవత, మన్నగణగ్రహము సత్త్వమా బలిమిఁగదా
మున్నుఁ గవిభానుఁడనియెను, పన్న మతింగినిసి తాయువగులం దిట్టెన్. ౨౦

క. మహి వేల్పులు నెరసినశిల, లహితహితంబుల నొనర్చు నాగతిగణముల్
మహితశ్లోకముఖంబున, గ్రహవశమున మేలుఁగీడుఁ గడువడిఁజేయున్. ౨౧

క. తొలుతగణగ్రహమైత్రులు, తలపోయని దుడుకుఁగవుల తరమే హర్షం
బొలసిన మన దీపింపం, గలుషించిన బద్యవహ్నిఁ గాల్చఁగఁ దిట్టన్ ౨౨

గీ. ఏయవస్థనుండి యేవేళ నేగ్రహం,బేశుభాశుభంబు లిచ్చుచుండు
నాయవస్థనుండి యావేళ నాగణం, బాశుభాశుభంబు లందఁజేయు ౨౩

గీ. గ్రహము ములికిగణము గరి యతురముపింజ, పద్యమెనఁగుకోలచోద్యమైన
జిహ్వవిల్లు మనసు శింజిని లక్ష్యంబు, ధూర్తజనుఁడు సుకవి వార్తజోదు. ౨౪

క. మగణాదిగణంబులకును, బగయును మైత్రియును నెఱుకపడు సుకవులకున్
జగమునఁ దత్తద్గ్రహముల, పగయును మైత్రియును శాస్త్రపద్ధతిఁ గనినన్

గీ. గ్రహముపొత్తుకలిమి గలగణసంగతి, నుండిదుష్టగణము నొనఁగుశుభము
గ్రహముపొత్తులేని గణముతోఁ బద్యాదిఁ, గూడి మంచిగణముఁ గీడుసేయు.

వ. గ్రహమైత్రిప్రకారం బెట్టిదనిన, ౨౭

క. తొలుగణము గ్రహము మిత్రులు, దలఁప ద్రికోణాధిపతులఁ దత్తద్గ్రహరా
సులగణము లాదిగణమునకుఁ, గలసినచుట్టంబు లివియె గ్రహగణమైత్రుల్.

క. మించు గిరిగొన్న ముత్తెము, కాంచనమునఁ గదిసినట్టిగతి నలమగణం
బంచితముగఁ దనుగూడిన, మంచిదయై లక్ష్మి కొసఁగు మగణముపతికిన్.

క. మగణముతోఁ బద్యాదిని, రగణము గదిసినను జావు రయమున వచ్చున్
తగణము డాసినఁ గృతిపతి, పగలకు వెన్నిచ్చి మానభంగముఁ బొందున్.

క. ముందటనిలిపిన మగణము, క్రిందట జగణంబుఁ గదియఁ గీలింగిన మే
లొందును నగణము నటువలెఁ, బొందించినవిభుఁడు రిపులఁ బోరజయించున్.

క. యగణముతోఁ బద్యాదిని, మగణము గదియింప ధరణిమండలమెల్లన్
బొగడొందఁ దేలుఁ గృతిపతి, నగణము గదిసినను (కీర్తి) చదలకు నెక్కున్.

క. ఉదకగణంబును రగణము, నదవదవడి చెడి కృతీశుఁ డవలందిరుగన్

*   *   *   *   *

క. శంకింపక యగణముతోఁ, బంకజహితగణముగూర్చి పద్యము చెప్పం
బొంకము చెడి విభుఁడరులకు, లెంకంబడి కూలి దిక్కులేక చరించున్.

క. ఇంగలపుగణము జగణము, సంగతముగనొంది తగణసంగతినొందన్
మంగళకరమని సుకవులు, ముంగల నిలుపుదురు పద్యములకుం గృతులన్.

క. యగణము గూడిన నిమ్ముల, మగుడ మగణము గదియఁ బ్రాణహాని యొనర్చున్
రగణము నగణముఁ బొందై, భగభగయని పతిగృహంబు భస్మము సేయున్.

క. మారుతగణంబు నంటి, త్తారణ మంభోగణంబు గదిసినయపు డం
గారకగణంబు గదిసినఁ, జోరులచేఁ బతిగృహంబు చూఱంబోవున్. ౩౬

క. నేరక దుష్టపు లల్లుతు, టారపుఁ బద్యముల మొదల డాసినఁ దనలో
నారవిగణంబు గూడిన, మారుతగణ మధిపు బ్రదుకు మట్టము సేయున్. ౩౭

క. తగణము మగణము గదిసిన, పగపగు నగణంబు గదియ నైరిధయుంబు
న్నగణము గదిసినఁ దేజము, రగణము గదిసినను గర్తరాజ్యము సేయున్.

క. మొగవాగ, తగణముండఁగ, పగపగు యగణంబు దానిపదిగఁడి కిరుకం
దెగి తన్నుఁ జంపఁగడఁగెను, పగవానికినైనఁ జనునె పద్యము చెప్పన్.

గీ. ఆదితగణ మొప్పు నధిదేవతా ఫలం, బరసి చూడ దాని కమరగురుఁడు
గ్రహముగానఁ బద్యగద్యముఖంబుల, మంచి దనుచు భీముఁ డెంచినాఁడు.

క. ఆరోగ్యప్రదుఁడగునినుఁ, డారయ జగణమున కొడయఁ డది మొదలిడఁగా
నీరోగము గైకొన దా, చేరువచుట్టంబు గణముఁ జెప్పఁ జాలర్. ౪౩

క. రవిగణమును గగనగణము, కవి మొదలిడి పద్య మొసఁగఁ గలదిన నేలా
భువిజెదరములు (?) గతమును, శివశివనరులిట్టి తపము సేతురు మొదలన్

క. రాజులకు జగణరగణము, లోజం గదియించి సుకవి యొసఁగిన పద్యం
బాజుల జయమీఁజాలదె, తేజులు నేనుఁగులు భటులుఁ దేరులు నేలా ౪౪

చ. ఉడుపతి యేగ్రహంబు పది నున్నను దానును వానివన్నెయై
నడచి శుభాశుభంబుల నొనర్చును లోపల నేగణంబునం
గడి భగణంబు నిచ్చునధికంబగు నాఫలమిచ్చు నవ్విధుం
డొడయఁడు గాన దానికది యుక్తమె యొన్న వృథోక్తులేటికిన్. ౪౫

గీ. శుక్రశశులు తెలుపు... వర్ణులు, తరణికుజులు బుధుఁడు సురగురుండు
పసిఁడివన్నెవారు భానుజరాహులు, సజలజలధరంబుచాయవారు. ౪౬

ఉ. వారిజమిత్రసూనుఁడును వారిజమిత్త్రుఁడు భూమిపుత్త్రుఁడుం
గ్రూరులు వారిఁ జేసెనెడఁ గ్రూరుఁడు చంద్రతనూభవుండు బ్రుం
దారకరాజమంత్రియును దైత్యగురుండును సౌమ్యు లవ్విధుం
డారయఁ గృష్ణపక్షతిథులందు శుభప్రదుఁ డెన్నిచూడినన్ ౪౭

సీ. శ్వేతచంద్రుఁడైన సేమంబు చేకూరు, రక్తచంద్రుఁడైన రణము చేయుఁ
గృష్ణచంద్రుఁడైనఁ గెడయించు భగణంబు, పీతచంద్రుఁడైనఁ బ్రియము సేయు.

క. చందనతరుసంగతిఁ బిచు, మందంబులు పరిమళించు మాడ్కిన సుం దా
నందము ... గణము, పొంకున నష్టగణవర్ణములు ప్రియ మొసఁగున్. ౪౯

క. రగణముతో రగణంబును, సగణముతో సగణమునను జగణముతోడన్
జగణంబును దగణముతోఁ, దగణంబును గూర్చి చెప్పఁ దగ దెల్లెడలన్.

క. శత్రుగణంబులు నొప్పవు, మిత్రసమగణంబులైన మేలోకజోకై
మిత్రగణంబులు మనుపును, శత్రుగణంబులు కృతిసఁ జయ్యనఁ జంపున్.

క. శశిముఖజలపావకమా, రుత జీవాద్యమృతసారరుక్తారలు స
న్నుతముగ మగణాదిగణ, ప్రతతికిఁ దారకలు గ్రహములా గణుతింపన్.

క. హరిణజబలిముఖమేషీ, వరసైరిభధేనుమహిష వాతాశనముల్
వరనమయురసతభజలకు, నరుదుగ నక్షత్రయోనులై విలసిల్లున్. ౫౩

క. ఉరగంబును మంగిసయును
హరిణంబును గుక్కుటంబు నావును బులియుం

దరుచరమును మేమంబును
దురగము మహిషమును జెలిమిఁదోరయపు మఱియుర్. ౫౪

క. నరగణము లర్యమాఁభో, ధరరసతారకలు శక్రహస్తము లా
సురగణము లనిలగురుహిమ, కరనక్షత్రములు దేవగణములు వరుసర్. ౫౫

క. సురరజనీచరగణములు
కరకరివసుదనుజమనుజగణములు మఱియు
న్నరసురగణములు వోరయును
నరిఁబ్రియమొనరించు నొక్కచందపుగణముల్. ౫౬

క. కమలహితుఁడున్న నక్షత్రము మొదలుగ నేఁడుదోషతయములు నమూనం
బ్రమదప్రదములు పంక్తిం, దమరఁగ శుభములు తొమ్మిదింటంబద్యాదిన్ (?)

క. మొదల సజీవగణంబిది, గొదలేకకృతిస్రబ్రకుకు కొనసాఁగు మది
న్వాదకక నిర్జీవగణం, బదికినయప్పుడు భయంబు నాయువు దరుగుర్.

క. కృతిమొదలి దగ్ధతారక, పతి నతిదారిద్ర్యుఁ జేయుఁ బ్రజ్వలితము దు
ష్కృతి నొందించును మఱి దు, ర్మితనక్షత్రంబు రుజల మొయి నలయించుర్.

క. పతితారకుఁ బద్యముఖ, స్థితతారకుఁ గీడుమేలుఁ జింతింపక దు
ర్మతిఁ గవితఁ జెప్పఁ దొడఁగెను, నతఁడుచు మిాకవిపిశాచ చూరయనుర్వీర్.

ఉ. వర్ణము నిర్ణయించి కృతివక్త్రమునం గదియింప నాయకుం
డర్ణవవేష్టితావని సమస్తము నేలుఁ గవీశ్వరుండు నా
పూర్ణమనోరథుం డగుచుఁ బొల్చు సుఖస్థితిఁ గావ్యముల్ బుధు
ల్వర్ణన సేయనొప్పు దిశలన్వసుధేశనభాంతరంబులర్. ౬౧

మ. క్షితిబీజంబులు సంపదల్పొదలఁ బోషించుం బయోబీజముల్
సతతంబుం బ్రమదంబొనర్చు శిఖబీజంబుల్ మృతిం జేయు మా
రుతబీజంబులు శోకవారిధిఁ బడఁద్రోచు న్నభోబీజముల్
పతి నత్యంతదరిద్రుఁ జేయు వరుసం బద్యాది నొందించినర్. ౬౨

వ. తత్ప్రకారం బెట్టిదనిన, ౬౩

సీ. అఇఉఋలును నాదీర్ఘవర్ణంబు లైదు నేకారంబు నైదునవల
వరుసం గవర్ణాది వర్గపంచకమును యాదులైదును పాదు లైదుఁగూడఁ
బదివర్గములు వర్ణపంక్తులు నొండొంటి క్రిందఁ బొందుగనిల్పనందులోన
బ్రథమాక్షరంబులు వవనబీజంబులు నవలివి దహనబీజాక్షరములు

అవి బీజాక్షరంబులకు ద్వితీయాక్షరములు, వానిబీజంబులౌతరవాతిలిపులు
గగ; బీజంబు లైదవకడలవెల్ల, వాని మేలునుగీడును వలయు దెలియ.

క. పొందొంద నంశచక్రము,నందలి తారాపదాక్షరావలి వెదలం
బొందుగ నుండగ వీంద్రులు, ముందట నిడవలయు బద్యముఖమున నిలుపన్.

గీ. అక్షరంబుమంచిదైన సౌరగ్రహ, వేధ బొంది గుణమువిడిచి చెఱచు
నక్షరంబు దుష్టమైన సౌమ్యగ్రహ, వీక్షణమున గీడు విడిచిమనుచు. ౬౬

వ. అది యెట్టిదనిన. ౬౭

సీ. అశ్విని పాదాక్షరాదిగా నఖిలతారాపదాక్షరములు క్రమముతోడ
నింద్రుని దెసనుండి యిరువదియైదేసి నలుదిక్కులందును నిలిపివాని
నవపంచరాశివర్ణములతో నాగ్నేసి వాగ్నేసి రేఖలం దగులొనర్చి
నడుముల మిగులువర్ణములకు... నేడింట రేఖలు గూడదీసి
అర్ధ్యుడాదిగాగ నంశచక్రంబుల, రాసులందు సుస్థిరముగ నిలిపి
వేధ దెలిసి చూపు వివరించి వర్ణంబు, వలయు నిలుప బద్యవక్త్రములను.

చ. గురుతరసిద్ధకాష్ఠముల నున్న నమంచిత వర్ణసంకులం
బరుగును సిద్ధకాష్ఠముల బ్రస్తుతికెక్కిన యక్కరంబులం
గరకరిలేకకూడి కవికర్తల కభ్యుదయంబొనర్చు నే
వెరవుననైన శత్రువిధ బృందము జంపక తక్క దెక్కడన్. ౬౯

వ. మిత్త్రారివర్ణశోధనక్రమం బెట్టిదనిన. ౭౦

సీ. చదుములైపదియారు చౌకపిండ్లగల యదియబోడశచక్రమందులోన
మొదలింటమూటను బకునొకంటనుదొమ్మిదింట రెంటను నాలుగింట బదియు
రెంటను బదియు నాఱింట నెనిమిదింట నలిబదాఱిట బద్నాలుగింట
నేనవతావున నేడవింటను బదియేనింట బమూట నిట్లుగలయ
నక్షరంబులుగలయంగనైదు పదులు, నిలిపిపడికాష్ఠముననుండివలయుముగను
సిద్ధసాధ్యసుసిద్ధాది చింతవెలయగాంచి లిపులోలి నక్షవంగ నెంచవలయు

వ. మఱియును, ౭౧

క. ఇలనక చటతపమాఖ్యల, గలిగిన లిపివర్గనత్తకమున కధీశుల్
జలజహితభౌమబుధకవి, కులిశాయుధసచివసౌరికులవలయమిత్త్రుల్. ౭౩

క. బహుసంశోధితవర్ణ, గ్రహమునకు బ్రసిద్ధపద్యగద్యాదిగణ
గ్రహమునకు గర్తరాశి, గ్రహమునకును మైత్త్రి దెలియగలుగగవలయున్

వ. గ్రహంబు లెట్టివనిన. ౭౫

సీ. విభుఁడు మేషమునకు వృశ్చికరాశికిఁ గ్రూరస్వభావుఁ డంగారకుండు
నాథుండు మిథునకన్యారాసులకు జనానందవర్తనుఁ డిందునందనుండు
అధిపతిమీనబాణాసనరాసుల కతులప్రభావుఁ డయ్యమరగురుఁడు
రాజు తులావృషరాసులు రెంటికిఁ బరమతపోనిధి భార్గవుండు
మకరకుంభములకు మార్తాండసూనుఁడు, పతి త్రివేదమూర్తి భాస్కరుండు
కర్త సింహమునకుఁ గర్కటరాశికి, సకలలోకవంద్యుఁ డమృతకరుఁడు ౭౬

వ. అని యివ్విధంబున. ౭౭

మ. గణవర్ణాదుల మేలుఁ గీడు వెలయంగాఁ జెప్పె సాహిత్యల
క్షణదీక్షాగురుఁడైన గౌరనసుధీసత్పుత్రుఁ డత్యుల్లస
ద్గుణరత్నాభరణుండు *భైరవకవీంద్రుం డొందుఁ దద్జ్ఞల్ దనం
బ్రణుతింపం గవిరాడ్గజాంకుశము భూప్రఖ్యాతమై మించఁగన్. ౭౮

* రత్నపరీక్ష, శ్రీరంగ మాహాత్మ్యమును రచించినకవి
ప్రతికిమూలము మానవల్లి రామకృష్ణకవిగారిచ్చినది.

గ్రంథస్వీకారము.

---

1 పెద్దాపురముముట్టడి.

ఇది సమవాకారము. మూఁడంకములు. చిరకాలము పెద్దాపురములో నివసించి ప్రస్తుతము కాకినాడలో నివాసముచేయు మ॥ బుద్ధవరపు పట్టాభి రామయ్యగారిచే రచింపఁబడినది 1714 సం॥ నుండి పెద్దాపురములో శ్రీమదుద్దండరాయ జగపతిరాజుగారిపట్టమహిషి శ్రీరాగమ్మదేవిగారు పరిపాలనము చేయుకాలములో నాసంస్థానమున జరిగిన యుద్ధము ముట్టడి యిందు వర్ణింపఁబడినవి. కథ చరిత్రములలోఁ బ్రసిద్ధమైనది ఈసమవాకారమునకు మ॥ విస్సా అప్పారావుపంతులు ఎం. ఏ. గారుపోద్ఘాతము వ్రాసిరి. అవతారికలోఁ గథాభాగము, (పూర్వభాగము నుత్తరభాగము) వివరింపఁబడినవి కథానుకూలములగు చిత్రపటము లందందుఁగలవు. దీనింజదువువారి కాహ్లాదము నుద్రేకమును గొన్నితావులం బుట్టుచుండును.

“మఱియు నేటిపాఠకులకు గాని ప్రయోక్తలకు గాని చదువరులకు గాని యక్కరలేని యర్ధానుస్వార నియమమును పాటింపక ధ్వనిప్రధాన మగు పట్టులమాత్ర ముపయోగించితిని.” అని కవిగారు లిఖించినారు. అక్కఱలేని వారు పాటింపరు. తామేల మానవలయునో? నాటక మందఱకుఁ గావలయునా. వలసినవారు చదువుకొందరు. తక్కినవారు మానుదురు.

“చిన్నపామునైనను పెద్దకఱ్ఱతో కొట్టవలయును.”

“పరాజితులజేయజాలినను పెద్దాపురమునం దడుగుపెట్టినచో ప్రాణములతోఁ బోఁగలరా, పన్నవలసినతంత్రముల్ పన్నినాము” ఇట్టితావుల వీరి యర్ధానుస్వారనియమము పాటింపఁబడకపోయినను సంధిసలుపుటలోను మానుటలోను వీరియభిప్రాయమేమో ?

ఇతరమెఱుంగక, మాటెఱుంగక, యొండెఱుంగక, దక్షతేమి పొఱబడి ఇట్లు పలుతావుల ఆకార ముపయోగింపబడినది, యిది యిపు డెవ్వరుకోరుచున్నారో? ప్రేక్షకులకుఁ బ్రదర్శనకాలమున నర్ధానుస్వార మెవ్వరికిని గనఁబడదు. అది ధ్వనిప్రధానముగనుక దాని నచటఁ బెట్టినారని సంతోషించువారుండరు. చదువువారికే కావలయును. “కవులకును ముద్రాశాలలవారికినిఁ

గూఢ నక్షత్రాలేని యర్థానుసార్యకటకటరేఫములు" అని కూడనుండిన మేలు. ధ్వనిప్రధానభాగము లెచ్చటనో తెలిసికొనలేకపోయితిమి.

పృథ్వీశ్వరుంకు—పృథ్వీశ్వరుండు అవిశుద్ధపత్రములోఁ జేర్చినారు. ఈకడపు కోబా ట్లిప్పు డెవ్వరికిఁ గావలసివచ్చినది. భీభత్సము - బీభత్సముని దిద్దలేదు. పైనియమవాక్యములను కవిగారు సూచింపవలసిన యవసరము కనఁబడదు. ప్రసిద్ధులగు కవులే యిట్టి తిరస్కరించిన నింకనెవ్వరు వాని నాదరింతురు ?

రంగాంతములలో "తెరపడును" అని సూచించుట యనవసరము. ఆదిలోఁ దెర యెత్తఁబడినట్లు సూచించినారు గారుగదా?

"నాటి మొదల్ లింగవలకు కప్పీట బ్రతికి-ఒకవంకన్ మహారాష్ట్రనాయక రిపువ్యూహంబు" - ఇట్టిచో "నాఁడు మొదలు," "మహారాష్ట్రనాయక" యని యుండుట యుక్తము. "రాజమహేంద్రవరము సర్కారునకు వర్ లష్కర్‌గా నియమించుచున్నాను (ఆజ్ఞాపత్రము వ్రాసియిచ్చి)" ఇచ్చట "నొకయుద్యోగిచే వ్రాయించియిచ్చి" యనిన నుచితముగా నుండును "తోటపల్లినుంచి గూఢచార్డూవోర్డ్గా." ఈవాక్యములో గూఢచార్డ పాత్రోచితముగా నుండదు. నైజాముగారి సేవకుఁడు—అచ్ఛా, అని నిష్క్రమించును. అంతకంటె—హుజూర్—జోహుకుమ్--ఇట్లని నిష్క్రమించుట యుచితము.

ఇవి మేముచూపుస్వల్పవిషయములు—పద్యగద్యములు హృద్యములుగా ధారాళములుగానున్నవి.

ఉ. చూచెదరేమి యచ్చపడి చోద్యముగా వరిసేనమీఁద నా
రాచపరంపరల్ విడిచి రాలఁగఁగొట్టుదు శత్రుశీర్షముల్
రాచబలంబు, వెల్మలపరాక్రమముం గనఁబోయెసేనపై
శాచికవిక్రమంబు నొకసారి విజృంభణ మొందనీయరే.

ఉ. నాఁడట సీతశీలము ననంతదయన్ బ్రకటించి యాపెగా
పాడిన వాడవీవు కడుపావనమూర్తివి మమ్ము నింకగా
పాడెడు వేళవచ్చె నిక వత్సవయాస్వయగౌరవంబుగా
పాడుము నిన్ను జొచ్చెద మపారముదంబున పావకేశ్వరా.

వెల రు 1—0.—0 కవిగారియొద్దఁ గాకినాడలో దొరకును.

---

2 ఈ క్రిందివి భోగరాజు నారాయణమూర్తిగారిచే రచియింపఁబడినవి.

(1) భారతనీతికథలు:—1, 2 భాగములు. బెజవాడ వెంకటరామ్ అండ్ కో వారు ప్రకటించిరి. ప్రతిభాగమునందును 24 చొప్పునఁ జిన్నచిన్న భారతకథలు- ఉపమన్యుఁడు- గురుభక్తి; అగ్నిభట్టారకుఁడు- సత్యవ్రతము; కద్రువ-మత్సరము; అని యిట్లు శీర్షికలతోఁ గలవు. ప్రతివిషయముచివరను భారతములోని నీతిపద్య మొక్కటి చేర్పఁబడినది. పెద్దతరగతులబాలురకు బడులలోను చదువుకొనుట కర్హములుగ నున్నవి. వెల 1 కి రు 0—6—0

(2) కృతజ్ఞత- (కిడాంబి రామానుజాచార్య నిర్యాణతారావళి) ఆంధ్రగ్రంథమాలలోఁ బ్రకటింపఁబడినది. రెండుమచ్చుపద్యములు-

1. కవితాతత్త్వము తావకీనఘనసాంగత్యంబునన్ నేర్చితిన్
గవితాశక్తి మరింత వృద్ధిపరుపం గాఁగల్గితిన్ వ్రాసితిన్
నవకావ్యంబులు భావభాసురరసానందంబునం దిల్ల మ
త్కవితాచార్యుఁడ వీవ నీకిదె నమస్కారంబు రామానుజా.
2. కవు లెవ్వా రెటువంటి మేటికృతులం గల్పించి విన్పించిరో
సవరింపందగుచోట్లు తెల్పెదవు విస్పష్టంబుగా నీవు నా
కవితన్ మాత్ర మొకప్పుడే నిది యిటుల్ గాదంచుఁ బల్కాడ వెం
తవిశేషం బగుపక్షపాతమతివో నాయందు రామానుజా.

(3) విమలాదేవి:—దీనిని వెనుక విజ్ఞానచంద్రికా గ్రంథమండలివారు ప్రకటించిరి. ఇది ద్వితీయముద్రణప్రతి. మూలకథ యబలాసచ్చరిత్రరత్నమాలలో నుండి గ్రహించిరి. కీ॥ శే॥ కొమర్రాజు లక్ష్మణరావుగారు మరాటీలోనున్న విమలాదేవి యనునవలనుండి తెనుఁగుచేసి చెప్పినందున నిందుమూలకథకు మరాటీగ్రంథమునుండి విశేషాంశములు చేర్చి యక్కన్న మాదన్నగార్ల చరిత్రాదికమును స్వయముగఁ జేర్చి వన్నెగలిగించియున్నా మని కవిగారు తెల్పుచున్నారు. 336 పుటలు 40 ప్రకరణములుగల నవల. వెల రు 1—8—0

(4) కందుకకట్నము- ఇయ్యది సాంఘికవిషయపద్యకావ్యము- హాస్యరసప్రధానము. హాస్యరసప్రధానము లగుపద్యకావ్యములు స్వల్పము లని తలంచి దీనిని కవిగారు రచించిరి.

క. "పొన్నాడ కామరాజని, యున్నాఁ డొకచిన్నవాఁ డయోగ్యుఁడు కాఁడే
మన్నను నొక్కఁడె; తమ్ములు, నన్నలు లే రాస్తి యెల్ల నతనిదె సుమ్మీ."

క. "పదిగరిసెల రాఁబడి గల, దదిగాక పైనాలువేల కధికము నగదు
న్నది యఁట.........గట్నముఁ గుఁడుఁట కాసైనన్."

క. "కలువదియేండ్ల వయస్సని, కలికొదరే గాని మూఁడువదులకు దాటు
గలయీఁడున్నటు తోఁచదు, కలిపించినమాట నమ్మఁగా రాదుకదా."

పాలకొండ, రాజేశ్వరీబుక్కు డిపో వారు ప్రకటించిరి. హాస్యరసప్రధానము కావున నేయుపోద్ఘాతము చివరను వేసినారు. 80 పుటల గ్రంథము వెల అ-౧

(5) నారోజా:—ఐదంకముల చరిత్రాత్మక మగు స్వతంత్ర నాటకము. కవితాకల్పలతాప్రచురములలో రెండవది. సంపాదకులు పసుమర్తి వీరభద్రస్వామిగారు బి. ఏ. విజయనగరము. చిత్తూరుముట్టడియే యిందలికథ. "రాజపుత్రులలో ప్రతాపసింహుని తలమానికము, మహమ్మదీయులలో "అక్బరు" విశ్వజనీనుఁడుగ నెన్నఁబడుచున్నాఁడు అట్టిమహాపురుషులకుఁ గలపరస్పరవైషమ్య మెన్నఁడును హింసాపరమును దేశజన్యమును గానేరదు. వారిహృదయముల నేవో మహత్తరావేశము లావరించుకొని యుండును. అవి తుదకు సఖ్యముతోడను, హిందూమహమ్మదీయైక్యముతోడను బరిసమాప్తి చెందినట్టు లీనాటకము సూచించుచున్నది" అని యుపోద్ఘాతములో రా. సీ రామచంద్రరావు ఎం ఏ ఎల్. టి గారు వ్రాసిరి. "నాటకములో సూచింపఁబడిన ప్రత్యంశమును చరిత్రయొక్క గీటురాతికిఁ బరీక్షకు నిల్చునా?......ప్రమదాక్బరులవివాహము చరిత్రచే నామోదింపఁబడునా......మొదలగు ప్రశ్నల కన్నిటికి నొక్కటియే ప్రత్యుత్తరము. ఈయది సారస్వతసంబంధమైన నాటకము గాని చరిత్రభాగమున కుపయోగింపఁబడు వాచకము కాదు." అని యుపోద్ఘాతములో నున్నది. సారస్వతసంబంధమున గీటురాతి కెంతవఱకు నిలుచునో సారస్వతాభిమానులు పరిశీలింతురుగాక. కవిత్వశైలికై కొన్ని పద్యములు.

చ. పలుకులలో మృదుత్వమును భావమునం గృప రాజ్యకార్యముల్
నలుపునెడన్ వివేకము స్వశత్రులమేలిగుణంబు లేనియున్
దలఁపున మెచ్చికొంట నిజధర్మమునం దనురక్తి యిన్నియున్
వెలసెను సార్వభౌముఁడు లభించుట దుర్ఘట మెట్టివారికిన్.

ఉ. మాజనకుం దురాత్మభటమధ్యమునుండి నృపాలపుత్రక
వ్రాజము లబ్బురంపడఁగ వాడనిపూవటు దేఁకలాడ, నేఁ

డా జయచంద్రుఁ గావ వెలయుస్వలయుఁ గగనంబుననుండి ఘో
రాజి మురారిచక్రము పురారిత్రిశూలము, వజ్రివజ్రమో.

దీని వెల రు 1—0—0.

3. శ్రీ బాలాత్రిపురసుందరీ స్తవమ్,

ఎఱ్ఱమిల్లి ప్రకాశకవిగారిచే రచింపఁబడిన సంస్కృతము

54 ఆర్యావృత్తములు- కడపట-

గంగాధరరామమహీపతిహితకృత్ త్రిపురసుందరీకృపయా
భవ్యమిదం దేవ్యాస్తాదార్యాశతకం ప్రకాశకవ్యుదితమ్

అనియున్నది కాఁబట్టి యీకవి పిఠాపురసంస్థానపోషితుఁడు- కలనంది కలోని హనుమచ్ఛతక మీకవిరచించినదే- ఈ స్తవములోని యొక్క శ్లోకము.

అంబ తవకంఠహారాచ్ఛలసన్ముక్తాకాయితాబ్జజాండశతే
కేనాకర్పేదాహమనల్పామిహ కల్పయామి తాం ప్రీతిమ్. వెల అ-౨

4. సుందరి-(నవల.)

గ్రంథకర్త—చెన్నపురిలోని బె.టిక్ హైస్కూలు సీనియర్ తెనుఁగు పండితుఁడు; విద్వాన్ మంకాల శ్రీపతిగారు- ప్రకాశకులు- టి. వి చెల్లప్ప శాస్త్రి అండు సన్సు (మదరాసు) వారు. వెల 0—10—0

కథ-గ్రంథకర్తగారు వ్రాసినట్లుగా స్వకల్పనావిశేషావహాపూర్వవృత్తము. పీఠికలో "నిందలికథాప్రణాళిక శ్రుతపూర్వ మయ్యు-నశ్రుతపూర్వస్వకపోలకల్పనంబుల నియ్యది యొకనూతనగ్రంథ మని పాఠకమహాశయు లెఱుంగఁగలరు" అనిచెప్పిరి. నిజమే, షేక్స్పియర్ మహాకవి "టెంపెస్టు" నాటకము కథననుసరించి- ఇక్కాలమున సర్వజనాదరణీయమైన పరిశోధకనవలక్రింద మార్చి గ్రంథకర్త శుద్ధమైనభాషలో దీనిని సమకూర్చెను. క్రౌనుసైజు 159 పుటలు- ఇరువది యధ్యాయములు- శైలిసర్వసాధారణ మగునవలలశైలికంటె బిగువుగ నున్నది కావున నిదిపెద్దతరగతులలోఁ బాఠ్యపుస్తకముగా నియమింపఁదగియున్నది. భాషావిషయములకుఁ జకువుకొనుటకు మనసుపుట్టునట్టి కల్పనలుకొన్ని గలవు. అన్నినవలలలోవలె నిందును సందేహములు కొందఱికిఁ గొన్ని కలుగవచ్చును. ఉదా.

"సుందరీమణి చేత నొకభూతదర్పణమున్నది. దూరముగా నున్నవస్తువుల నయ్యది దగ్గఱనున్నట్లు కనఁబఱుచును. తననేత్రములకు సరిగా దాని నుంచుకొని యామె సముద్రమునే చూచుచుండెను. నీట మునుంగుచున్న యోడను

జూచెను. జనులయార్తరావము వినెను." వాన, గాలి, తుఫానులలో భూతదర్పణము పనిచేయునేమో! ఆర్తరావమువినఁబడునేమో!

264.(డిటెక్టివునవల) 1-2 భాగములు.

ఆంధ్రప్రచారిణీగ్రంథమాల ౧౨౮-౧౨౯ పుష్పములు. గ్రంథకర్త కొమరవోలు నాగభూషణరావుగారు. ఇది యేయితరభాషలకును భాషాంతరీకరణముగాక నాగభూషణరావుగారి కపోలకల్పితమే కావచ్చును. "రెండువందల యిరువదినాలుగు" అను నీనవల మేము ప్రకటించిన పరిశోధకనవలలన్నిటికంటెను విలక్షణమై యద్భుతములగునట్టి సత్యకల్పితఘటనలతో నిండి నిమిషనిమిషమునకుఁ బాఠకులయుత్సాహమును అభిరుచిని వర్ధిల్లఁజేయఁగలదని విశ్వసించుచున్నాము......ఈగ్రంథమునందలి విశేషములను మేమే యుగ్గడించుటకంటె పాఠకులే గ్రహించి యానందింపఁగల్గినచో మాయుద్దేశము చరితార్థము కాఁగలదు." అని ప్రకాశకులగు వేంకటపార్వతీశ్వరకవులు వ్రాయుచున్నారు.

వెల ౧ కి ౧-౮-౦

6. మోక్షసోపానములు.

కర్త- కాకినాడనివాసులు ఎ. వి. కామేశ్వరశర్మగారు. ప్రకాశకులు, కాకినాడ రాధాకృష్ణ అండు కో వారు- సమర్పితము శ్రీకృష్ణసేవానిరతులగు భావరాజు లక్ష్మీనారాయణరావుగారికి- వెల ౦-౧-౦

ఇందు సత్యమేవజయతి 2 సత్యముగొప్పదైనది. ఇట్లు 50 జ్ఞానసూత్రములుగలవు. మఱియుసద్గుణాభ్యాసోపాయములు, మాతృభక్తి, పితృభక్తి యిట్లని బహుశీర్షికలక్రింద విషయములున్నవి. "కటకటా మనజీవితమెట్లు వ్యర్థమై పోవుచున్నదో- తుద కీశరీరమును మృత్యుదేవత కర్పించునంతటి వెఱ్ఱులమైతిమి. కాలసర్పము మృత్యుముఖము తెఱచుకొని యున్నది." ఇట్లిందలివిషయము బోధించును. "శ్రద్ధగలిగి యిందుఁజెప్పినవానిని। ప్రేమతోడ నధికభక్తితోడ। నలుపుచున్నవారు సౌఖ్యంబులొందవును। మోక్షమబ్బు సత్యమయ్యె వినుఁడు" అని యీరామభక్తుఁడుగీతముపాడుచుఁ దన్మయత్వమున యతిభ్రంశమైనది యు నెఱుఁగఁడయ్యెను. 36-వ పుటలోనిసీసపద్యమును ముఖపత్రము 4-వ పుటలోనిసీసపద్యమును గూడఁ జాలఁదప్పులతోనిండియున్నవి.

7. శ్రీపమిడిపాటిమహాలక్ష్మీశతకము.

సచ్చిదానందగ్రంథమాల- ౯ అనుబంధము. కర్తలు- (1) గౌరావఝ్ఝుల రామకృష్ణశాస్త్రిగారు, (2) సీతారామశాస్త్రిగారు- వీరు శతావధానులు, ఆశుకవిచక్రవర్తులు, అభినవబాణకవులు, నైయున్నారు. కర్నూలుజిల్లా గజ్జలకొండపోస్టు అనంతరవరాగ్రహారనివాసులు, ఒంగోలుతాలూకాలో

ఉప్పుగుండూరు రైలుస్టేషనుకు సమీపమున నున్న పమిడిపాడు గ్రామములోని మహాలక్ష్మీ యనుదేవతపై నీశతకమును రచించిరి.

“ఈశతకము త్వరితముగా వ్రాయుటచేతను చిత్తువ్రాసిన కాగితములే ముద్రణ కిచ్చుటచేతను ప్రూఫుదిద్దుటలోను కొన్ని ప్రమాదములు బడినవి...... ప్రమాదములు మన్నింపఁ జదువరులః ప్రార్థితులు” అనికవులు వ్రాసికొనిరి. కావున నేమనుటకును సందు లేదు. గ్యాసులైట్లు, ఓట్లు మొదలైనయన్యభాషా ప్రయోగము వచ్చుటవారు కోరిరఁట కాఁబట్టి “ఉల్లాసంబివ్వవు, ౧౦౩-మును గుంటో ? తిరణాలలో జరుఁడు ౧౦౭ ఇష్టాగోష్టి ౯౯-మాట్లాడః దీరదు-౧౦౬ మొదలైనపదములను ప్రమాదముల క్రింద నెంచవచ్చును. ఇరుపురుకవులు రచించుచు “కవితాపట్టాభిషేకంబుమాకొదవెఁ దల్లి శతావధానముల నెన్నో చేసితింగాని.౯ పద్యము- సెలవామా కిఁకఁ బోయివచ్చెదము......పోఁగలాడదయ్యోఁ నతుల్ సలుపంగాఁగలఁ బైడిపాటి.౧౧౩ పద్యము-ఇట్టివానిని త్వరితముగా వ్రాయుటలోఁ జేర్పవలయును. ఆశుకవిచక్రవర్తులు త్వరితముగా వ్రాయుటచేతఁ బ్రమాదములు గలిగినవని చెప్పుట తగియుండలేదు. ప్రతిపద్యమునందునఁ జతుర్థపాదాదిని లకారయురానూహించిచెప్పుపద్యములు త్వరలో నూహించిచెప్పిన పాట కష్టము. మచ్చుపద్యములు.

మ. యతియేతప్పునో ప్రాసమేచెడునో శబ్దార్థంబులే దోఁచవో
గతిభంగం బగునో యటంచు వెనుకం గన్వేయ కీరీతిగా
శతకంబుల్ రచియింపఁ బూనితిమి నీసాయంబు లోఁగమ్మి మే
ల్గతిచేకూర్పుము పైఁడిపాట్పురమహాలక్ష్మీ త్రిలోకావనీ. ౯

మ. తొలిజన్మంబునఁ జల్లిగవ్వయిన సాధుశ్రేణి కర్పింపనం
దులకేమో యిటులయ్యె నాబ్రదుకు చేతుల్ రెండు పైకెత్తి మొ
క్కులనర్పించెద నాదునేరములఁ గైకొకుండ నన్నేలుమా
లలితాలంకృత పైఁడిపాట్పురమహాలక్ష్మీ త్రిలోకావనీ. ౧౦౬

శతకముపేరు కూడ పైఁడిపాటిమహాలక్ష్మీశతకమనియున్న వానియేమో తోఁచదు. ఈశతకమును శ్రీపమిడిపాటి అప్పయ్యగారు, రావినూతల కోదండయ్యగారు, పిన్నక నాగయ్యగారు, వల్లభోతు వీరయ్యగారును నూజిళ్ళపల్లె కండ్లగుంట గ్రామస్థులును ధనసహాయము నొనరించి ముద్రింపించిరఁట. దీని వెల ౦-౨-౦. ఇదియేకాక యనేకగ్రంథము లీకవులయొద్ద దొరకఁగలవు. సూచీపత్త్రమునకై వ్రాయుఁడు.

సంస్కృతదూతకావ్యోత్పత్తివికాసములు.

(పూర్వపత్రికావశేషము)

యీయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులుగారు.
(ఆన్ధ్రగీర్వాణసాహిత్యపరిషదధ్యక్షుఁడు; విజయనగరము.)

IX చన్ద్రదూత:— 1

గోపీకాన్తభట్టాచార్యసూనుఁ డగుకృష్ణచంద్రతర్కాలంకారకృతము. శ్రీరాముఁడు లంకాలంకారమగుజానకియొద్దకుఁ జంద్రుని దూతగాఁబంపుట, యింతలో నితఃపూర్వమే ప్రేషితుఁ డగుహనుమంతుఁడు జానకీసందేశమును జానకీజానియొద్దకుఁ దెచ్చుట యిం దభివర్ణింపఁ బడియున్నది.

X చన్ద్రదూత:— 2

జమ్బూకవినిర్మితము. ఇందు 23 మాలినీవృత్తములు గలవు. ప్రతిశ్లోకము నంత్యయమకాలంకారము నుదాహరించును.

XI చన్ద్రదూత:— 3 వినయప్రభువిరచితము.

XII చాతకసన్దేశము:— 4

ఇందు 141 శ్లోకములు గలవు. ఒకానొకభూసురుఁడు తిరువనంతపురాధిపతి యగురామవర్మమహారాజునొద్దకుఁ జాతకమును (Cucculus Melanoleucus) దూతగాఁ బంపుట యిం దభివర్ణితము. ఈవిప్రుఁ డుత్తరమలబారులో నివసించుచుండి, మలబారుమీఁద 'టిప్పుసుల్తాను' దాడి రావచ్చుటఁ బ్రజలతోపాటితఁడును జన్మస్థలమును వీడి తిరువనంతపురమునకు వచ్చెను. అట నాతనికి మహారాజసందర్శనభాగ్య మబ్బెను. కాని కొలఁదికాలమున కా బ్రాహ్మణుఁ డాకస్మికముగ రుజాగ్రస్తుఁడై ప్రభువు నాజ్ఞం గొనకయే జన్మస్థల

అధోజ్ఞాపిక—1. "Notices of Sanskrit Manuscripts." Haraprasada Sastri Vol. II. p. 153.

2. "A Third Report of operations in Search of Sanskrit Manuscripts" Bombay Circle (Peterson, April 1884—March 1886) page. 292.

3. "Report on the Search for Skt. MSS. during the years 1884-85, 1885-86, 1886-87-R. G. Bhandarkar, No.354.

4. "Journal of the Royal Asiatic Society" 1884, P. 451.

పునర్గమనోత్కంఠచే వెడలిపోయెను. రోగముక్తుఁడైన పిమ్మట నాతఁడు ప్రభుక టాక్షపునఃప్రసారమునకై యీకావ్యమును రచించె నని తెలియుచున్నది.

XIII చేతోదూత:— 5

ఈకావ్యమున 129 శ్లోకములు గలవు, సంపూర్ణముగా నున్నది. ఆచార్యునియొద్దకు సంతేవాసి నిజచేతస్సును దూతగాఁ బంపుట యిందలివస్తువు. కవి యిందు నిజసమస్యాపూరకప్రజ్ఞాద్యోతకముగఁ గాళిదాసీయ "మేఘదూత" యందలి తురీయపాదములఁ దనశ్లోకములకుఁ దురీయపాదములుగాఁ జేసికొని పైమూఁడుపాదములఁ దాను రచించెను. ఈకృతిచతుష్టయి యీక్రింద వివరింపఁబడు విక్రముని "నేమిదూత" (సంఖ్య XVI) యందును, మేఘవిజయుని "మేఘదూతసమస్యాలేఖ" (సం. XXXIII) యందును, చారిత్రసున్దరగణికృత మగు "శీలదూత" (సం. XXXVI) యందును, జినసేనుని "పార్శ్వాభ్యుదయము" నందును గూడఁ జూడనగు.

XIV జైనమేఘదూత:— 6

మేరుతుఙ్గకృతము; ఇతఁ డచ్చలగచ్ఛనివాసి. క్రీ. శ. పంచదశశతాబ్దిలో విలసిల్లియుండెను. "ప్రబన్ధచిన్తామణి" (Translated into English by Prof. Tawney in the Bibliotheca Indica Series') మొదలుగాఁ గలగ్రంథముల రచించిన (Vide J. B. B. R. A. S. Vol. IX. P. 147) మేరుతుఙ్గాచార్యకవివర్యునికంటె నీతఁడు భిన్నుఁ డని తెలియుచున్నది. ఇరువది రెండవ జైనతీర్థంకరుఁ డగు 'నేమినాథుఁడు' సంసారవిముఖుఁడై, తపోనిరతుఁడై యాబూపర్వతారణ్యములకు వెడలిపోయెను. దుర్భర మగుయావజ్జీవవిరహవేదనచే స్రుక్కి యాతనిసతి, రతి నైహికసుఖసుముఖుఁ జేసి తీసికొనివచ్చుటకై మేఘుని దూతగాఁ బంపుట యిందలియితివృత్తము. ఇందు నాలుగుసర్గలు గలవు; అందుఁ గ్రమముగా 50; 49; 55, 42, శ్లోకములు గలవు.

XV తులసీదూత:— 7

వైద్యనాథభట్టాచార్యునిచే, శా. శ. 1706 వ సంవత్సరమున రచింపఁబడెను. ఇందు 54 శ్లోకములు గలవు. మధురానగరమున నున్న శ్రీకృష్ణుని

5. "ఆత్మానన్దగ్రన్థమాల"—సంఖ్య, 25, ప్రకాశకుఁడు:- వల్లభదాసత్రిభువనదాసగాంధి, సెక్రెటరీ—'జైనాత్మానన్దసభ'-భావనగరము. 1924.

6. "శ్రీజైనాత్మానన్దగ్రన్థమాల" సంఖ్య-76; భావనగరము. 1924

7. ఈకావ్యముయొక్క వ్రాఁతప్రతి కలకత్తా "సంస్కృతసాహిత్యపరిషత్తు"లోనున్నది

సన్నిధికి, బృందారణ్యములోని గోపికలు, (శ్రీమహావిష్ణువనకు) శ్రీకృష్ణున కల్పితచేతోమోదప్రదాయక మగుతులసీదళమును దూతగాఁ బంపుట యిట వర్ణితవిషయము.

XVI నేమిదూతః— 8

విక్రమకవికృతము. పూర్వోపవర్ణిత "జైనమేఘదూత" యందలి యితివృత్తమే యీకావ్యమునఁగూడ వర్ణితము. ఇందు 123 శ్లోకములు గలవు. పూర్వోల్లిఖిత "చేతోదూత" (సం. XIII) వలెను, మేఘవిజయుని "మేఘదూతసమస్యాలేఖ" వలెను (స. XXXIII) చారిత్రసుందరగణికృత "శీలదూత" వలెను (సం. XXXVI) జినసేనుని "పార్శ్వాభ్యుదయము" వలెను "నేమిదూత" యందుఁగూడ కాళిదాసీయ "మేఘదూత" యందలి చతుర్థపాదములతో సమస్యాపూరణచమత్కృతి చూపఁబడినది. ఇట నేమినాథుని యొద్దకు నాతనిసతీతిలకము పర్వతమును దూతగాఁ బంపుట వర్ణితము.

*Sriman Krishnamacharya opines in his "History of the Classical Sanskrit Literature" pp. 128-29:—

"Vikrama was the son of Sangama. He flourished in the square of our modern Ceded Districts about the first half of the 17th cy. His Nemiduta is a beautiful little poem of 124 (126?) stanzas. 'Nemi' of the 'yadu' race, longing for salvation, gave up his riches and in his wanderings, took shelter in an 'Asrama' the same as was the resort of the forlorn 'Yaksha' of Kalidasa. His wife followed him and seeing her husband entirely imbibed ascetic tendencies, asked a mountain to carry a message. The story keeps close pace with the 'Meghaduta' and what is most wonderful is that every last line of the latter work is kept unhandled and the three other lines are framed to suit the meaning and the context. The poet had apparently an exercise in समस्यापूरणम्."

—। ఈకావ్యమునుండి కొన్నిశ్లోకములనుదాహరించెద ।—

౧ శ్లో॥ ప్రాణిత్రాణప్రవణహృదయో బన్ధువర్గం సమగ్రం
హిత్వా భోగాన్ సహకరిజనై రుగ్రసేనాత్మజాం చ
శ్రీమన్నేమిర్వనముపగతో మోక్షకామశ్చకార
స్నిగ్ధచ్ఛాయాతరుషు వసతిం రామగిర్యాశ్రమేషు. ౧

8. బొంబాయి "కావ్యమాల" II. గుచ్ఛము సంఖ్య: 7

౨. శ్లో. సిద్ధే స్సర్గం సమభిలషితః ప్రాణనాథస్య నేమేః
సా తన్వఙ్గీ విరహవిధురా తద్భిరోధిస్థితస్య
తస్సాఽమోహా ద్ధృతమనునయం శైలరాజం యయాచే
కామార్తా హి ప్రకృతికృపణా శ్చేతనాచేతనేషు. ౫

3. శ్లో. ఏతత్తుఙ్గం త్యజ శిఖరిణః శృఙ్గ మఙ్గీకురుష్వ
ప్రాజ్యం రాజ్యం ప్రణయమఖిలం పాలయ స్పన్ధవర్గే
రమ్యైహర్మ్యై శ్చిర మనుభవ ప్రాప్య భోగా నఖణ్డా
న్సోత్కణ్ఠాని ప్రియసహచరీసంభ్రమాలిఙ్గితాని. ౨౩

౪. శ్లో. అస్తాదద్రేః ప్రతిపథమధః సంచర స్నానవారేః
క్రీడాశైలం విమలమణిభి ర్భాసురం ద్రక్ష్యసి త్వమ్
అన్తఃకాన్తా రతరసగలద్భూషణైర్యో యదూనా
ముద్దామాని ప్రథయతి శిలావేశ్మభి ర్యౌవనాని. ౨౭

౫ శ్లో. తస్మిన్మద్య స్మరసిజరసాః ప్రాంశుశాఖావనామ
వ్యాజాదావిష్కృతకుచవలీ నాభికాఞ్చీకలాపాః
సంధాస్యన్తే త్వయి మృగదృశ స్తాన్విచిత్రా న్విలాసాన్
స్త్రీణా మాద్యం ప్రణయవచనం విభ్రమోహి ప్రియేషు. ౩౦

XVII పదాఙ్కదూత—9.

మహామహోపాధ్యాయ కృష్ణ (చన్ద్రకవి) సార్వభౌమప్రణీతము. ఈకవి సుగృహీతనాముఁడును, నవద్వీపా(Nuddea in Bengal)ధినాథుఁడు నగు కృష్ణచన్ద్రమహారాజుయొక్క జనకుఁడగు రఘురామరాయమహోదయుని యాస్థానపండితుఁడు. ఈకావ్యము శా. శ. 1645 లోఁ బూర్తి చేయఁబడెను. బృన్దావనవాసిను లగుగోపికలు మధురాపురమున నున్న శ్రీకృష్ణునిసన్నిధికి శ్రీకృష్ణపదాఙ్కము (పదచిహ్నము; Footprint) నభ్యర్థించుట యిందలి యితివృత్తము. కాళిదాసమేఘదూతకుఁ బిమ్మట వంగదేశప్రాచీనపండితు లీకావ్యమునే యతిమాత్ర మామోదింతురు.

---

9. (i) "కావ్యకలాపము"—హరిదాసహీరచంద్రప్రకటితము. (బొంబాయి; 1874) పుట ౯౩,

(ii) "కావ్యసంగ్రహము"—భువనచంద్రబసాక్ ప్రచురితము. (కలకత్తా; 1874.) పుట. 197.

* (From "AD. C. S. MSS. in the Madra: Got. O:. Mss. Libiry Vol. XX. No. 11859, page 7935.)

"Padankadutam is a small poem by Mahamahopadhyaya Krisna Sarvabhauma. Contains 46 stanzas. Apparently composed in imitation of Magha. The substance of the poem—a certain Gopi finding Srikrsna absent from her, sends to him his footmark as a messenger."

మద్రపురప్రాచ్యలిఖితగ్రంథాలయపత్రికనుండి "పదాఙ్కదూతము"లోని కొన్ని శ్లోకముల నుటంకించెద —

ప్రారంభశ్లోకములు —

"శ్లో. గోపీభర్తు ర్విరహ(వి)విధురా కాచిదిన్దీవరాక్షీ
ఉన్మత్తేవ స్ఖలితకబరీ నిశ్వసన్తీ విశాలా
అత్రైవాస్తే మురరిపురితి భ్రాన్తి దూతీసహాయా
త్యక్త్వాగేహం ఝటితి యమునామఞ్జుకుఞ్జం జగామ. ౧

శ్లో. అప్రాప్యైవ వ్రజపతిసుతం తత్ర కాలం కియన్తం
మూర్ఛాప్రాణా ప్రియతమసఖీ సఙ్గతా సఙ్గమయ్య
తస్యోపాన్తే కులిశకమలస్యన్దనాంగాదియుక్తం
పద్మాకారం మురహరపదస్యాఙ్కచిహ్నం దదర్శ. ౨

శ్లో. తస్మి న్నద్య న్నవజలధరధ్వాన మాకర్ణ్య భూయః
కన్దర్పేణ వ్యథితహృదయోన్మత్తతుల్యా యయాచే
ప్రజ్ఞాహీనం వచనరహితం నిశ్చలం శ్రోత్రహీనం
దాస్యం కర్తుం మురహరపదో లక్షణా పక్ష్మలాక్షీ. 3

శ్లో. రమ్యం యావ న్మురహరపదే శోభతే తావదేవ
త్వయ్యప్యాస్తే కులిశకమలస్యన్దనాంగాబ్జశాది
గోపీదాస్యప్రకటవిభయా సన్నిధౌ చక్రపాణే
ర్న్యాసే ధీరప్రముఖముఖరో నూపురో నప్రహీత. ౪

---

iii. "కావ్యసంగ్రహము"—I సంపుటము- పండితజీవానన్దవిద్యాసాగర భట్టాచార్య ప్రకటితము (కలకత్తా; 1888) పుటలు 507—530.

iv. "కావ్యసంగ్రహము"లాన్ హైబెర్లిన్ పండితప్రకటితము (కలకత్తా; 1847)

v. మతియుఁ గవిరత్న శ్యామచరణనారి దీనిని బెంగాలీలిపిలో, సంస్కృతవ్యాఖ్యానముతో బంగభాషానువాదముతోఁ బ్రత్యేకముగఁ బ్రచురించెను.

(Bengal Medical Library—Calcutti. Siki, 1826.)

కావ్యోపసంహారశ్లోకములు —

శ్లో. మూర్ఖా ఏవ క్షణిక మనిశం విశ్వమాహు ర్న ధీరాః
ఖేదో౽ప్యస్తం హరివిరహజః సర్వదైవాస్తి చిత్తే
నాన్యః శబ్దో వచన మపి యత్తాదృశం కస్యకిన్తు
ప్రేమై వాస్య ప్రియతమకృతం తచ్ఛగోపాఙ్గనాసు. ౧

శ్లో. శాకే సాయక వేదషోడశ (1645) మితే శ్రీకృష్ణశర్మార్పయ
న్నానందప్రదపద్మపద్మనఖదద్వన్ద్వారవిన్దం హృది
చక్రే కృష్ణపదాఙ్కదూతరచనం విద్వన్మనోరఞ్జనం
శ్రీలశ్రీయుతరామజీవనమహారాజాధిరాజాదృతః

XVIII. పవనదూత—10ధోయీకవిరాజకృతము. ఇతఁడు గౌడ(వంగ) దేశాధీశుఁడు నభినవవిక్రమార్కుఁడు నగులక్ష్మణసేనుని యాస్థానము నలంకరించిన పండితరత్న మష్టము(పంచకము)లో నొకఁడు. * ఉమాపతిధరుఁడు (పారిజాతహరణనాటకనిర్మాత?), జయదేవుఁడు (గీతగోవిందనిర్మాత), శరణుఁడు, గోవర్ధనుఁడు (ఆర్యాసప్తశతికారుఁడు), శ్రుతిధరుఁడు, ధోయీ యనుకవిపండిత మష్టము లక్ష్మణసేనునిసభ నలంకరించెను. కాని శ్రీచిన్తాహరణచక్రవర్తి నిర్మిత "పవనదూత" పీఠికవలన శ్రుతిధరుఁ డని 'ధోయీ'కి బిరుద మనియుఁ, లక్ష్మణసేనుని యాస్థానములో నయిదుగురుకవులు మాత్రము విలసిల్లి రనియుఁ దెలియుచున్నది.(Vide Pandit Chintaharana Chakravarti's 'Introduction to the Pavanadutam'—Pp. 2—4

జయదేవమహాకవి "గీతగోవిందము"లో "వాచఃపల్లవయ" తీత్యాది శ్లోకములో "ధోయీకవిక్ష్మాపతిః" అని వ్రాసియున్నాఁడు.

"పవనదూత" గద్యములో "ఇతి ధోయీకవిరాజవిరచిత"మ్మని యున్నది.

ధోయీకవి తన్నుఁ గూర్చి "కవిక్ష్మాభృతాంచక్రవర్తీ" అని 101 వ శ్లోకములోను, "కవినరపతి" యని 103 వ శ్లోకములోను, "పవనదూత"లో

10 మొదటనీ కావ్యము "వంగదేశీయాసియాటిక్‌సొసైటీపత్త్రిక"(J. A. S. B., 1905, pp. 53—68) లోఁ బ్రచురితము. పిమ్మటఁ బ్రత్యేకముగా శ్రీమత్పండితచిన్తాహరణచక్రవర్తిచే, పరిష్కృత, చారిత్రకభూమికతోడను, సంస్కృతలఘుటీకతోడను, పాఠభేదములతోడను, "సంస్కృతసాహిత్యపరిషద్గ్రంథావళిలోఁ (సంఖ్య 18) బ్రకటింపఁబడెను, 1936.

వ్రాసికొనియున్నారు. అందుచే ధోయీ "కవిరాజ" బిరుదాభిధానుఁ డని నిశ్శంకనీయముగఁ జెప్పవచ్చును.

బాలకవి, కవిరాజబిరుదభాజి యగు రాజశేఖరమహాకవి "కావ్యమీమాంస" యందు దశవిధకవుల నిట్లు నిర్వచించెను. (9 వ పుట)

"దశచ కవే రవస్థా భవన్తి. తత్రచ బుద్ధిమదాహార్యబుద్ధ్యోస్సప్రతిప్రశ్చ ఔపదేశికస్య త్వద్యథా. 1. కావ్యవిద్యాస్నాతకః 2. హృదయకవిః 3 అన్యాపదేశీ 4. సేవితా. 5. ఘటమానః 6. మహాకవిః 7. !విరాజః — 8 ఆవేశికః 9. అవిచ్ఛేదీ 10. సంక్రామయితా చ. * * * యో౽న్యతర ప్రబన్ధే ప్రవీణః స మహాకవిః. యస్తు తత్ర తత్ర భాషావిశేషే తేషుప్రబన్ధేషు తస్మిన్ తస్మింశ్చ రసే స్వతంత్రః స కవిరాజః.

ఇందు దశవిధకవులలో నారోహణక్రమమున నాఱవవాఁడు మహాకవి. ఏడవవాఁడు "కవిరాజు" బహుభాషానిష్ణాతుఁడు, వివిధప్రబన్ధప్రణేత, రసభావనిరంతరకవితాదక్షుఁడే "కవిరాజ" బిరుదార్హుఁడు. "కవిరాజు" మహాకవికంటె నధికుఁడు ధోయీ, రాజశేఖరోక్తకవిరాజలక్షణలక్షితుఁ డని మనమూహింపవచ్చును.* శ్రీచిన్తాహరణచక్రవర్తి మహాశయులు "పవనదూత" పీఠికలో ధోయీకవి కవితావైభవమును గూర్చి యిట్లు వ్రాసియున్నారు.

* "Judging from the available remnants of the works of Dhoyi, we can safely conclude that he was a poet of no mean order. In his 'Pavanaduta we find him using an elegant and easy going language interspersed occasionally with beutiful figures of speech. Though an imitation of Kalidasa's 'Meghaduta,' it still exhibits a good deal of poetic skill and in it, we meet with a good many specimens of really good poetry. .... The verses attributed to Dhoyi in the 'Saduktikarnamrta,' testify to his uncommon poetic talents and amply justify his title...............However, to do justice to ourselves, it ought to be stated here that Dhoyi, not unlike the multitude of Indian poets, is not free from conventionalism which sometimes seems to mar the beauty of his com-position. In the pathetic description which we get here of the heroine separated from her lord, we meet with a full display of poetic conventions. We have here the description of lotus-stems, sandal-paste, and all those usual things which poets have made a rule to describe as objects intended for the pacification of love.

fever. But he is found to have possessed the not very common power of being able to create quite a new and beautiful situation with the help of the most common place poetic conventions, which is apt to reveal the poet in him. Hence it is that the description of the love-pangs of the heroine to which thirty-one verses(63-94) are devoted by the poet, can surely be regarded as one of the finest products of Sanskrit Literature. The description is vivid, life-like and is full of pathos and does not consist merely of a useless jargon words. ....His imitation of Kalidasa goes to the extent of his incorporating sometimes some of the very expressions used by the latter...............But it must be said to the credit of Dhoyi that he is by no means a slavish imitator in as much as even in cases where there are palpable traces of his indebtedness to Kalidasa, he introduces something new and relishing which alone can entitle him to the rank of a great poet. *

లక్ష్మణసేనుఁడు ప్రాచీదిగ్విజయార్థము బయలుదేఱి, దక్షిణాపథముపై వెడలినపుడు, మలయాచలమున నివసించు 'కువలయవతి' యనుగంధర్వకాంత యాతనియం దతిమాత్రబద్ధానురాగయై, వసంతకాల మాసన్నము కాఁగా విరహవేదనను సహింపనోపక లక్ష్మణసేనునియొద్దకు వాసంతపవనుని దూతగాఁ బంపుట యీకావ్యమున నభివర్ణింపఁబడెను.

దూతకావ్యములలో నీకావ్యము ముఖ్యస్థానము నలంకరించుటచే దీనిం గూర్చి విశేషముగా వ్రాయఁబడినది.

*రసికాస్వాదనమునకై యీకావ్యసుధాబ్ధినుండి కొన్నిబిందువు లొసఁగఁబడుచున్నవి—

1. శ్లో. అస్తిశ్రీమత్యఖిలవసుధాసున్దరే చన్దనాద్రౌ
గన్ధర్వాణాం కనకనగరీ నామ రమ్యా నివాసః
హైమైః క్రీలాభవనశిఖరై రమ్బరం వ్యాలిఖద్భి
ర్ధత్తే శాఖానగరగణనాం యః సురాణాం పురస్య. ౧

2. శ్లో. తస్మిన్నేకా కువలయవతీ నామగన్ధర్వకన్యా
మన్యే జైత్రం మృదుకుసుమతోఽప్యాయుధం యాస్మరస్య
దృష్ట్వా దేవం భువనవిజయే లక్ష్మణం క్షోణిపాలం
బాలా సద్యః కుసుమధనుషః సంవిధేయా బభూవ. ౨

క. భూరిప్రసాదమధురిమ, ధారాగుంభ(ము)ల నంతతస్ఫూర్తోద
స్ఫారతముల నభ్రమండలి, గారిందు నన్నవరసప్రకాశపుఁ గవితన్. ౨౫

ఉ. జీవనమున్ హరించి యును, జెల్వఁ జూపియు, జన్మకోటికిం
గేవలహానిఁ జేసియును, గేరు నిముం డరుగన్ ఘనుఁడుం గా
జీవనవృద్ధి గైకొనుచుఁ జెల్వని కూర్చుచు జన్యసంగతుల్
కీవి నహించు రాజులు నటిష్ఠత గాంచె నదీవిలాసినుల్. ౨౬

గీ. పటుఘనాఘనమండలి ప్రసరదసమ
వర్షధారానిరస్తసంజ్వరత గాంచఁ
జాతకుఁ(డు) సద్గుణముఁ జెందు జగమునందు
విషమభావంబు గైకొను విస్ఫుటముగ. ౨౭

క. నవరసబంధుర మేఘము, నవిరళకర్ణాతికటుగవార్నిత మయ్యెన్
*అవగతరసావకర్షం, బవునే యుత్సృష్టరసమహత్త్వంబు మొగుల్. ౨౮

క. ఘనమండలి యత్యున్నతి, గనుఁ†దొల్తం బిదపఁ గరకకలితకుసుమజా
లనవజలసేకములఁ దా, మొనయుం పుదమ నీలకంఠముద మొనరించున్. ౨౯

చ. సరసఘనాఘనంగమున సంతతతాపము మాని భూమి దు
ర్భరతరపంకమగ్నతనుఁ బాల్పడి మొం బొకింప నద్ది యే
కరము నిదానమౌ జగదఖండసుఖంబున కాదిమూలమై
పరఁగు నపారసాధుఫలభారసమృద్ధికిఁ జిత్రమెంతయున్. ౩౦

చ. పడమటివెట్టచేఁ గను కఠంగురవేదన గాంచఁ జూచి తాఁ
జికిముని(పా)టుమై నిసురఁ జెందక నందకపాణి యప్పుడా
కడుసెగ పేరడంగఁ దన కాన్పు సుఖావహ గొండుకన్నులన్
బసలిక దీఱ చెల్వగొన వారిధిఁ గూర్చు ఫణీంద్రకన్యపై. ౩౧

క. ఉరుగర్జిత వాద్యధ్వని, సురుచిర కేకానినాదసుధ(గీ)తంబుం
దరుణతమయూరీనృత్యము, పరఁగ నాట్యంబు మిగుల భాసిల్లుచుండున్. ౩౨

గీ. ఘనతగర్జ జగద్రమ్యకత జనత్వ
మార్ద్రత ఘటిల్లెఁ గావున నచట భర్త్వ
ము‡త్కరమాటుచిలిమున్న యోజపురీజఁ
బొదలి వర్షాభువులు చాల రోదలు సేయు. ౩౩

సీ. నిర్ఘాతగర్జితవిరుదముకోపప్రసాదచిహ్నోక్తులు చాలఁదోలుక
విద్యున్నటీలాస్యవిలసనంబులు మీఱ నాపారకారుణ్యమతిశయిల్లఁ

---

*అవితరసావకర్షం-మూ. †దొల్త ఋపిదప-మూ. ‡మచికర్కస్నై యోజపు-మూ.

జాతకబర్హిణచతురార్థు లలరంగ జాతు లాయెవిస్తార మెనయ
ఫలహేతుధర్మసంధరణశక్తి చెలంగ సంతాపవార్తలు శాంతిగొనఁగ
రాజహంసవిలాసంబు రాణదోలఁగ, సముతవర్తిల్లు చున్నతస్థాన మెనసి
ధరణిపాలించె ఘనుఁడుచిత్రంబుగాఁగఁ, బాక మొక్కటి యెక్కువై పరఁగెఁగాని.
గీ. మానకృతమైనవిరహంబుఁ బూనసయ్యెఁ, దరళనయనల కవ్వేళ ధరణిలోన
ఘనకనంపాదిత ద్రవ్యగౌరవంబు, సాధికరణంబు కర్ణధారాళి నయ్యె. ౮౫
క. కట్టువడె నేటికాల్వ నడ, బెట్టగు వర్షములఁ గొనెను భేకముతోడన్
మిట్టమిట్టాటులపల్లెలు, గట్టిగ మొనచూపసాగెఁ గట్టులతోడన్. ౮౬
ఉ. కాలువలెల్ల బల్నదులకైవడిఁ గాంచె నదీలలామముల్
కేలి యొనర్పఁగాఁగడఁగెఁ గేవలమబ్ధి నతండు నీరమా
త్రాలయుఁడైనఁ దావికృతినందక యుండు వికారహేతువుల్
చాలమెలంగినన్ వికృతిసంగతిఁ గాంచునె ధీరచిత్తముల్. ౮౭

—। శరదృతువర్ణనము ।—

క. తరువాత శరత్సమయం, బరుదుగ ఘటిల్లె నంబుజాక్షస్వాపా
పరనామకబహిరంగము, హరియింపఁగఁజాలు నంతరంగం బనఁగన్. ౮౮
గీ. వారివాహరసారంగవర్ధమాన, బహునదీపంకబాహుళ్యపాటనక్రి
యాతిదక్షిణరామనామాభిరాము, మై శరత్కాల మామోదములరనమరె. ౮౯
సీ. కాలవశాగతఘనసీలతా స్థాయిభావభీనాదేశభద్రమూర్తి
సర్వసరిన్నీరసంపదసచ్ఛతాదివ్యాన్వవాల్మీకిదీవ్యసూక్తి(?)
రుచిరకేకివచోవిరుద్ధధిక్కృద్ధోమసమనఃభిన్నైకసత్రీయంబు(?)
సరసిజాహితబింబసత్త్వావ్యశోభాతిశయహేతుహితపరిష్కారమహిమ
మార్జితహరిప్రబోధగురూపదేశ, మఖిలహంసగణాకర్షణాఢ్యమంత్ర
మంబుజాతప్రభావ్యంజితాంజనంబు, దనరె నెంతయు శరదభిధానఋతువు.
క. సరసతరలక్ష్మిఁ బ్రసాద, స్ఫురణంబున నదులు మెలఁగఁ జోద్యంబగు నే
విరసితభావము నందియు, నరుదారఁ బ్రసన్నభావ మొందె నరుదుగన్. ౯౦
క. కలుషతఁ గడపెను శరదృతు, వొలయఁగ సుఖపారవశ్య మొదువ న్నదికాం
తలపులినకటితటంబుల, నలరారఁగఁ బూని రమలహంసకగణముల్. ౯౧
గీ. అలకబాధను నలరించి యువనిపంక, పటిమ వారించి యుద్యోగిబంధ మెడపి
శరము విడువక యాశరత్సమయ మెనయు, నటిబోటులకలుషత మీఱె మఱియు,

క. ఆతతి నంతయు విమలం, బై తనరు బ్రోషితాంగనాంబర మొకఁడున్
శ్రీతరుణోదుండై వి, ఖ్యాతిన్ వర్తిల్లునొక్కయంకము కొదగన్. ౯౪

క. జీవన మంతయు లోకో, జ్జీవనమున కిడుచుఁ గార్యసిద్ధి వడసి మై
కేవలఫలితంబుగఁ దా, బోవదె ఘనపాళి యకృపుంగవుదిశకున్. ౯౫

మ. పటుసంరంభవిలాస మొప్పఁగ జగత్ప్రాణుండు ప్రేరేప ను
త్కటగర్జాకృతశోక్తు లప్పటిల లోకత్రాణకై జీవనం
బటు వోనైచి యపారుఁడై ఘనజనుం డాహా వెలంబోయి దా
నటునిట్టున్ భ్రమియించు లబ్ధులకు సౌఖ్యం బబ్బునే స్వాత్యాతిన్. ౯౬

క. రాజధనుస్సులు నిర్జర, రాజధనుస్సుల మెలంగఁ*రాణంభోఁధ
శ్రీజనచంచలహృదయుం, భోజంబుల సీటికలఁక పూని వసించెన్. ౯౭

చ. నెలయనుమోము లక్ష్మునను సిద్ధపుఁగస్తురిబొట్టుఁ జెంద ని
స్తులఘనకేశపాశము ప్రసూనవిభాసిత మై మెలంగఁగా
విలసదనూనతారకలవింతరుచుల్ దిశలం జెలంగఁగా
వెలయుచు నభ్రలక్ష్మి యతివేల మొనర్చె ముదంబు చూడ్కికిన్. ౯౮

గీ. మధురరసము ప్రసన్నత మాన కూని
మధ్యవృత్తులుగొనుచు నిమ్నగలు కృతుల
చెలువు గైకొని మోదంబు సేయఁ బూనె
ఘనమగఁ బతత్ప్రకర్షంబు గలుగునేని. ౯౯

గీ. నీరసం బౌచు జాడ్యైకదూర మగుచు
సుప్రసన్నత గైకొని దీప్రవిష్ణు
పదమునందు మెలంగునప్పటిజలదము
పుణ్యపురుషునిభావంబు పొందు గొనియె. ౧౦౦

క. నెల ధీరలలితుఁ డయ్యెడు, నలనిర్జరపదవి రంగ మనదగుఁ దచ్ఛ్రీ
వెలుఁగునటియగును దారలు, లలితతదంజలివినిస్సరన్మృదుసుమముల్. ౧౦౧

గీ. లలితమై తోఁచునట్టి కళాపదంబు, వింతయై తోఁచు† నేల యవమాంతమైనఁ
దలఁపఁ జిత్రంబుగాదె ద్రుతప్రకృతికి, సమగుమై యుద్ది మిక్కిలి వెలయుచున్న.

క. మధురరససాధకంబై, యధిరాజమహారణక్రియాబోధకమై
యధిగతరససంకరవా, క్ప్రథితుం గొని యాశరత్తు ప్రౌఢిమ మెఱసెన్. ౧౦౩

క. ప్రకటితకాశాకాశా, వికలసవర్ణత శరత్తు విదితం బయ్యెన్
వికృతికిఁ బ్రకృతిత్వము గొని, ప్రకృతికి వికృతిత్వ మొందు భావన్నగుచున్

---

* రాణగొనుంబొం । ధారాచంచల - మూ† నె   రమాంతమైన-మూ.

—। హేమంతఋతువర్ణనము ।—

క. సర్వజగద్విజ్ఞానా, ఖర్వనిదానాబ్జమిత్రఘనరుచివిద్యా
సర్వస్వహృత్యవిద్యా, ఘూర్వహమై మించుమంచు దూకొనెఁ బిదపన్. ౧౦౫

ఉ. తమ్ములదాయ మేల్గనఁగఁ దాళక తమ్ములనేఁచ మంచుచి
చ్చు మ్మరియాదమీరి వడిఁ జొన్పఁగఁ దమ్ములతోడ నాత్మ స
ఖ్యమ్ముభరించు కల్వలను గాఁచియుఁ జెందెను మిత్రవర్గహా
తమ్ము నెఱుంగఁడయ్యె నుచితస్థితిఁ గాంచ జడుండు నేర్చునే. ౧౦౬

క. అహహాకారతఁ *గైరోన్న, మిహికాసమయంబునందు మిక్కిల నెగడుచున్
మిహికాసముదయ మంతట, రహి †సంసృతియునఁగ ‡వింత వ్రాయఁగవగునే.

ఉ. నింగికిముట్టి తోడుతన నీటుతొలంచెడు వింధ్యశైలముం
జెంగఁగఁ జేయు మంచుమల చిత్రముగా వడి రోదసుల్ గనం
బొంగుచుఁ గ్రమ్మెనో యనెడుబుద్ధి జగంబుల కావహిల్లఁగా
భంగము లేక యెల్లెడలఁ బర్వె హిమాని నిరంతరంబుగన్. ౧౦౮

క. మంచు గిరితరుల ముంచఁగ, వంచకభిల్లుండు వెదకు వలిమలతోఁగన్
ఎంచుకొనఁగడఁగి రమరు లుదంచితనిజనిలయనివసదామరతరులన్. ౧౦౯

క. అరూఢహిమ మడంపఁగ, నేరుపు గానఁడయ్యె నినుఁడు నెఱిఁబగటను నీ
'హారమివభాస్కరశ్రీ', స్ఫారోపమ యొనర మిగుల జతనంబడియెన్.

క. పదవర్ణస్ఫోటంబులు, గదియింపుచు ముఖపదముల ఘటియించఁ గడం
బదిలముగ ధ్వనులు శాబ్దిక, భిదురధరస్ఫూర్తి హిమము పెంపుమిగులఁగన్.

గీ. ముఖపదోచ్చయమున ధ్వనుల్ మొనయఁ జేయఁ
జాల నెనయించు రూపకమీలనముల
హిమకవి యొనర్చుదృష్టాంతకములగరిమ
సమజగత్కృతియుధరవ్రణములుగాని. ౧౧౨

—♦ శిశిరఋతువర్ణనము. ♦—

గీ. దాసిపిమ్మట మార్తాండభానుచండ, భావసంస్తంభనావధప్రాభవంబు
సంగతవసంతికాదృఢాలింగనైక, ఘటనచేటంబు నగుశీతకాల మొదవె.

చ. చలి యిడువేదనం బడఁగఁజాలక పద్మజశౌరిశంకరుల్
మొలఁతల నాననాబ్జమున మించునురంబున సామిమేనున

*శైలోని- †సంప్రాప్తి- ‡వింతరాయఁడగు నే మూ-

న్నిలుపుదు నవ్వేళం గడవ నేటికిఁ బాయరు తత్ప్రదేశముల్
జెలువలు గారవం బరుగఁ జేయఁగ న*ద్దళకోర్వ నేర్తురే. ౧౧౪

గీ. అగ్నిదివసాంతసమయవిన్యస్తమిహిర, పటుమహఃపూరసంపూర్ణబలుఁడుగాన
సంతతాత్మీయకేవలసన్నిధాన, కలన శీతంబు వారించుఁగా రొకింత.

ఉ. శీతముచేత బాధపడు చిత్రజగంబు భరింపఁగా జగ
త్త్రాత దినేశుఁ డీశ్వరతఁ దాల్చుచు నంబరమధ్యసీమఁ దాఁ
జాతురి నేగుచు న్నిటలచంచదచంచలదృష్టి కించిదు
న్నీతము చేసెఁ గావలయు నిమ్మి ఘటిల్ల హరించ శీతమున్. ౧౧౫

క. కాంతభృశాలింగితధృత, కాంతాకుచకుంభమధ్యగతసూక్ష్మబిలాం
భ్యంతరము గని యనంగత, కొంతయునలరుచును మదనుఁ డెడ కుంజలికిన్

చ. అరమెయినుండు నద్రిసుత యందపుఁ గౌఁగిలి లేక చిచ్చు క
న్నర కడు శీతలింపఁ జలి కడ్డము సేసెను గళనాళము
ర్భరగరళహిమ్న మంచుమలరాయనియల్లుఁడు దేటచందమా
మరసిగలో విషాళిఖరమా బలుకుండలి లోఁగఁగట్టుచున్. ౧౧౬

క. †చలికిన్లోఁగక నిలిచిరి, వలివెలుఁగులు విదలుచల్లువాఁ డొక్కరుఁడున్
విలసత్కాలాగరువౌ, వలిగుబ్బల నందిగొన్న వాఁ డొక్కరుఁడున్. ౧౧౭

క. అప్పప్ప యేరికైనన్, జెప్పంగా శక్యమౌనె శీతముమహిమల్
నిప్పుల కప్పులకుం దాఁ, దప్పక యన్యోన్యసదృశతను ఘటియించున్.

గీ. మూర్తికౌటిల్య మెంతేని మొనయఁ జేయు, నధరశబ్దప్రచారంబు లరఁ జేయు
శీతలరసాతిదూరతఁ జెందఁ జేయు, శిశిరకాలంబు దలఁప విచిత్ర మయ్యె.

శా. ఈరీతిన్ ఋతువ్రల్ విరాజిలఁగ నయ్యేణాక్షి పద్మేక్షణా
కారధ్యానరసానుభూతి ఘటితాఖండప్రమోదప్రవా
హారజ్యన్నిజవృత్తియౌచు హృదయం బన్యక్రియాజ్ఞానమూ
ఢ్యారూఢం బయి యొప్ప నక్కజపునిష్ఠం బూని యుండెంగడున్. ౧౨౨

క. జగదండమండనోజ్జ్వల, భగవత్పదవాచ్యనామ ప్రణమజ్జనతా
సుగమ నిగమాంతమానస, ఖగరాజారవితనూజకల్పమహీజా. ౧౨౩

గద్య ఇది శ్రీమద్రామచంద్ర చరణారవిందమిళిందాంతఃకరణ పోలూరి మాధవ
యజ్వసముజ్జ్వలత్కృపోచిత కటాక్షసాదిత పాండిత్యాభరణ ప్రభంజనవం
శాబ్ధి రాకాశశాంక నిరంతరారాధితవిచక్షణశశాంక అభినవనన్నయభట్టా
రక అహోబలకల్యాహ్వయకవి మహోపాధ్యాయభట్టారక ప్రణీతంబై
న కాళిందీకన్యాపరిణయం బనుమహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

---

*నద్దిన-మూ. †చలికిలోఁబడక నిలిచిరి-మూ.

శ్రీరస్తు.

కాళిందీకన్యాపరిణయము.

— పంచమాశ్వాసము. —

క. శ్రీపార్వతీసతీపతి, చాపవిలోపనపటిష్ఠ జలదాభలస
ద్రూపక జగత్ప్రదీపక, భూపకవరసార్వభౌమ పురుషలలామా. ౧

వ. దేవా దివ్యచిత్తంబున నవధరింపుము. ౨

— కృష్ణుఁడు ధర్మరాజుం జూడఁబోవుట —

చ. జగములఁ బ్రోవఁగా మనుజజన్మముఁ జెందు పురాణపూరుషుం
డగణితభక్తి సత్యసుతాదికయాదవు లంటికొల్వఁగాఁ
దగిలినప్రేమచేఁ దరలెఁ దన్నొకపెన్నిధిగాఁగ నెప్పుడున్
మిగిలెడుభక్తిచేఁ దలఁచు మేటి యమాత్మజు సానుజుం గనన్. 3

క. ఇంద్రారివైరి చనుచు ము, హేంద్రప్రస్థంబుచూచె నింద్రమహీభూ
సాంద్రసుమవిసరవిగళిద, తంద్రమరందైకపూరితస్ఫుటసరసిన్. ౪

సీ. సర్వభాషావచస్సంపన్నిధానంబు, సాధ్యసిద్ధవచోవిచారితంబు
శూరసేనాధారతారుచిమంతంబు, వ్యత్యయకారోక్తిపపత్యనుగత
మనుసృతభవిశలాపాయోగసిద్ధంబు, రేఫోపహతదృఢోల్లేఖితంబు
అన్యథాభావప్రహాణరూఢంబు, సప్తాంగరూపప్రశస్తమహిమ
మైవిరాజిల్లు చప్పభాషావిశేష, సముదయస్ఫూర్తి హసియింపఁ జాలునట్టి
పురవరంబు హరిప్రస్థపుణ్యనామ, మచ్యుతానందమునఁ గాంచె నచ్యుతుండు.

గీ. అపుడు శ్రుతులకు నెప్పుడు నబ్బఁబోని
యసమబాణమహావీరుసబ్బగాని
సవినసంప్రాప్తి యతిథివైభవము గాంచె
సుభగమహిమంపునమవర్తిసుతుశ్రుతులకు. ౫

గీ. వెన్నునాగమనంబుఁ దా విన్నయపుడ, ధర్మతనయుఁ డెకుర్వొంగఁ దరలఁబనిచె
ఘనతరానంద మగుఁతనమనసుతోడ, వాసవసుతాదిహితుల సేనాసహితుల.

ఉ. కూరిమిమీరఁ దన్నెదురుకోఁ బవనాత్మజు నాత్మవత్సుతుం
జేరిసుఖించు పుణ్యములఁ జేరిచి నమ్రసరోత్తమాంగుఁడై

ధీబల నింద్రనందనుని దేవభిషక్తనుజన్ములన్ సుభా
ధారవచస్సుధం జిలికి ధన్యులఁ జేయుచు నేగి యంతటన్. ౮

మ. ఒకచో మాధురిఁ గుల్కు బల్కుగములింపొందఁగ వేదోక్తచోఁ
బ్రకటప్రౌఢవచోవిగుంభనలఁ దీవ్రస్ఫూర్తివర్తిల్ల నే
కదోషంబును లేక కావ్యమణి జోకం గాంచు నాస్థానిలో
వికచన్నాయకరత్నమై యనురుక్తిస్వీకాంతు నీక్షింపుమా. ౯

చ. నతు లొనరించుపుణ్యుల కపారతసౌఖ్యవిధానదక్షమా
గతి ఘటియించునప్పరమకారణతత్త్వము ధర్మమూర్తికి
న్నతి యొనరించెఁ బ్రాక్స్వజనిసమ్మతి సంప్రతి తన్నిరంతరో
న్నతి కగుఁ గారణం బని జనప్రకరంబు నుతుల్ ఘటింపఁగన్. ౧౦

క. చాఁగిలిమ్రొక్కి నయప్పర, యోగీశ్వరు గ్రుచ్చి యెత్తి యోగీశహృదా
భోగసమనిజభుజాంతర, యోగింగా ధర్మతనయుఁ డొనరించెఁ గడున్. ౧౧

మ. అలవేదాంతసరస్వతీసముపగూహం బేఁ గైకొని య
బ్బలు తేజంబు తనంతఁ దానె నిజదోర్గ్రంథంబు గోఁజిక్క ను
త్కలితానందపయోధిఁ దేలుచు నజాతద్వేషి సన్నోబలపు
ణ్యులు లేరంచు మదిన్ గణింపుమ వరేణ్యున్ శౌరిఁ బల్లైం దగన్ ౧౨

గీ. జలజనయన యిహాముత్రఫలవిధానఁ, మూలకారణ మని మదిఁ జాల నమ్మి
నీకుపదభక్తి చేకొని నిలిచినాఁడ, నితరము నెఱుఁగఁగద యిట నీవె సాక్షి.

ఉ. అట్టిఁడివాఁడ నే నెటుల నంతటిదాతకవాప్తకాముకున్
గట్టిగఁ గొన్ననీకు శుభకల్పనసేసెద నూరకుండఁగాఁ
గిట్టను గావ నాదికవి(?)గేరవ దుష్టుఁ ద్రుంచి శిష్టున్
దిట్టముగాఁగఁ బ్రోచికొనుదేవర వై జగ మేలుమంచొగిన్. ౧౪

ఉ. లెక్కకుమిక్కు జన్మముల లేఁతకుఁ దక్కి సభక్తి నే నతుల్
మిక్కిలి నీకొనర్చితి సమిద్ధగుణాకర తత్ఫలంబులై
దక్కెను *వాయనప్రతియుఁ దావకసన్మతియున్ సహానులన్
నిక్కము ధిక్కరించితిని నిస్తులపుణ్యయశస్సమృద్ధులన్. ౧౫

గీ. తమము హరియించి వస్తుతత్త్వంబుఁ దెలుప
నీవ కాకన్యదేవత నేర్పుఁ గనదు
దురితసంహార జగతి ఖద్యోతుమహిమ
యొనరు నేరీతిఁ దలఁప ఖద్యోతమునకు. ౧౬

---

*వాదనశ్రుత రూ-మా.

వ. ఇట్లుచితాశీర్వచనరచనాపురస్సరవిరస్సర ద్విగుణితమహాభృతాభ్యుదయంబుల శ్రీ
వక్షోరుహంబులు పూరించుచు నుదంచితరోమాంచకంచుకితసర్వాంగుండై
సర్వమంగళాయితనిజాంగసంగసంగతాభంగురసుఖం బెట్టకేలకు సకలి
యమునతోఁ బుట్టువు గారాబుం బట్టి వేల్పురాక్ట్టు దిట్టంపుటానసంబు వె
ట్టికకం దధివసించి బ్రహ్మాండభూగోళజంబూద్వీపభూపాలపురహరిప్రస్థ
న్నిలయతత్సభాతత్సింహాసనాశ్రయోత్తరోత్తరోత్కర్షనిష్కర్షతత్పరు లగు
తత్రత్యకవులవాక్ప్రసారంబులు సహారంబులై వెలయ నుత్తరోత్తరసూక్తు
లం దత్కృతప్రశ్నప్రయత్నంబు సఫలంబుగా ననుగ్రహించి సహభోజన
సహశయ్యాసహాసనసహసంభాషణాదిక్రియల యమాత్మజా సానుజాఁ గృ
తార్థుం గావించె నిట్లు కతిపయదివసంబులు గడువ నంతట నొక్కదివసంబు
న దివసేశ్వరునిమనుమనియనుమతంబున మృగయావిహారవిలాససమాలింగి
తాంతఃకరణుండై సత్యభామారమణుండు సత్యకాపత్యప్రముఖయాదవ
వీరులు చేరికొల్వ బలారినందనుం డనుసరింప గుణవృద్ధిసమాశ్రయత్వం
బున సనాదేశవిసయత్నతిక్ప్రత్యాహారవర్ణసవర్ణత మెఱయు శునాగ్రసరు
లగ్రసరులై నను దేర సమానశబ్దప్రతిషేధనిష్ఠాధారత "నిష్ఠాసంజ్ఞాయాం
సమానశబ్దప్రతిషేధ" ఇతివార్త్తికోక్తి ననుసరింపు దద్గుణవిసయతం గృ
తసర్వాదినిపాతగతవహించుట సర్వప్రాతిపదకంబు నవహసింపుచు(?) ద్వితీ
యవక్రతమ ద్వితీయక కవర్గచతుర్థవర్ణప్రతిపాదితనాదమేదురీకృత రోదసీ
కుహరంబు లగుకౌలేయకతల్లజంబులు మదికి నుల్లాసంబుగా వెన్నాడ వా
గురజాలప్రముఖప్రధానసాధనసామగ్రీసముదగ్రు లగునగణితమృగయాప్ర
కాండు లండగొన నామలింగానుశాసనంబుకైవడి సింహాదివర్గ సంమిళి
తంబై మహారాజాస్థానపగిది నానావిధకవిప్రౌఢోక్తిసంకులంబై ప్రాకృతం
బుకైవడి వల్మీకభవనిదానంబై తర్కంబుచెన్నున నతికర్కశప్రమేయంబై
ఛందంబుభాతి మత్తేభశార్దూలవిక్రీడితలక్షణలక్షితంబై భరతంబురీతి సిం
హవిక్రీడితహరిణప్లుతకరిహస్తప్రసర్పితాకలితంబై యుత్తమకావ్యంబువడు
పున నవాచ్యమహిమంబై యలంకారంబు తెఱంగున ననుమితమవిన్యా
సంబై మీమాంసక విధంబున నానాగమప్రభూత శాఖాపైఖరీప్రకాశంబై
పాణినీయంబునపుడు వృద్ధాంగగోత్రాశ్రితంబై త్రిలింగభాషానుశాసనం

ఏతస్మా ద్విర మేన్ద్రియార్థగహనాత్ —

భవరతి విషయస్పృహ లేక విషమదుఃఖావహము సుఖము సుశ్రేయం

బవు స్వాత్మభవముఁ బొందఁగ, నవు శ్రీ వెల్లూరి వేంకటాచలరమణా. ౫౭

మోహం మార్జయ —

హరుఁ గొలువక మమతను మది, సిరిగోరు వనులు నేరుగులు చిలువలు జ్వాలల్

వే ఱపులు తరగలు తిరములె, యరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా.

పశుద్వయనిరూపణము —

మనసు శశిధరుని గొలువక, ధనమేలో కోరు బుద్బుదము లూర్ములు మె

ఱుపులు చిలువలు తిరములె, యనువుగ వెల్లూరి వేంకటాచలరమణా.

చేతశ్చిన్తయ మారమాం —

నరవభ్రూకుటి వేశ్యగు, సిరిఁ గోరక బొంతగప్పి చేతన కాశీ

పురి భిక్షాన్నము దిన మే, లరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౬౦

అగ్రేగీతం సరసకవయః —

వెనుక నెదుటఁ బార్శ్వములఁ, గన వీచోపులును గాణకవులుంత సుఖం

బనవలె లేదె తపముసే, యనవలె వెల్లూరి వేంకటాచలరమణా. ౬౧

ప్రాప్తాః శ్రియః సకలకామదుఘాస్తతః కిం —

కలిమి గలిగి మిత్రుల ధని, కులఁ జేసి విరోధిసిరులు గొన నేరుగు మ

ర్త్యులతనువు లనిత్యము లై, యలరుదు వెల్లూరి వేంకటాచలరమణా. ౬౨

భక్తిర్హరౌ మరణజన్మభయం —

జనుఁడు మమకారముడిగియు, ధనవికృతులు విడిచి శివుని దలఁచిననుఁ జే

రిన నింద్రపదవి సేమిటి, కనువుగ వెల్లూరి వేంకటాచలరమణా. ౬౩

తస్మాదనన్త మజరం పరమమ్ —

హరిహరముఖదేవులు వే, దతికము లజరము వికాసిత మచంతంబై

కరఁగెడు బ్రహ్మము సుకర, మ్మరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౬౪

పాతాళమావిశసి —

హరిదంతరము లతలమం, బర మిలఁ జలమునఁ దిరుగు మనుజులమనసే

మఱి మైన న్నిను దలఁపదు, హరసఖ వెల్లూరి వేంకటాచలరమణా. ౬౫

కిం వేదైః స్మృతిభిః పురాణపఠనైః —

మనుజులు కోమటిబేరం, బున వేదపురాణశాస్త్రము లనుచు ద్యాగా

లవి బ్రదుకుదు నినుఁ దెలియక, యవిశము వెల్లూరి వేంకటాచలరమణా.

యతో మేరు శ్శ్రీమాన్—
శరధు లిగుర మేరువు వడ, ధరవనఁ గరికర్ణచపలతనువులు తిరమా
వరు లేల మోహ ముడుఁగరో, హరనుత వెల్లూరి వేంకటాచలరమణా. ౬౭

గాత్రం సఙ్కుచితం—
విసక వలువదలి లాలై, కనరా కంగంబు వంగి గతిచెడి వృద్ధై
నను సఖసుతసతులొల్లరు, ననుపఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౬౮

వర్ణం సితం శిరసి వీక్ష్య—
తలనరసిన వృద్ధుల నెమ్మ, కలుగలచండాలబావిగతిఁ జెల్వాలు ద
ప్పులఁ గాంచి పాసి పాయుదు, రలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౬౯

యావత్స్వస్థమిదం శరీరం—
ఇల జర రుజ లేకింద్రియ, బలము గలిగి నపుడె తత్త్వభావజ్ఞుఁడు గా
కిలు గాల బావి త్రవ్విన, వలదునె వెల్లూరి వేంకటాచలరమణా. ౭౦

తపస్యన్తస్సన్తః—
పలుచదువులు చదువందవము, నలువవదాన్యులను గొలువ జనులకుఁబ్రొద్దే
దిల పాయు వల్పతరమై, యలరుచు వెల్లూరి వేంకటాచలరమణా. ౭౧

దురారాధ్యాశ్చామీ—
దొరలు చపలచిత్తులు మఱి, మృరుఁడు తుదుఁ జరని వారకము సుఖములు దు
ర్భరములు జ్ఞానమె మేలౌ, నరయుఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౭౨

మానే మ్లాయిని ఖణ్డితే చ—
సిరిలేక యర్థిఁగడపుదుఁ బొజనరహితుఁడయి (కష్టు) ప్రాలేయమహీ
ధరమాశ్రయింపఁగాఁ దగు, నరయుఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౭౩

రమ్యాశ్చన్ద్రమరీచయః—
చెలిమోము వనము కావ్యము, నెలతప్పులు హితులు గాక నిర్వాణ మెదం
దలఁచినదనుకిను రమ్యము, లలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా ౭౪

రమ్యం హర్మ్యతలం—
వీగరుదనిలచేఁ దీకము, వగిది యనుచు గాని చెలులపాటల మేశల్
దిగవిడిచి వనులనిలుతురె, యగధర వెల్లూరి వేంకటాచలరమణా. ౭౫

ఆసంసారాత్త్రిభువనమిదం—
వినఁగన లేదేనాఁడై, నను విషయవశా*వివశమనఃకరిఁ గలుపం
† గను నాలానం బెవ్వం, డనియును వెల్లూరి వేంకటాచలరమణా. ౭౬

* గృహీత-మనఃకరి మా † ఘనమగు నాలానంబెవ । డనకలె-మా

యదేతత్స్వచ్ఛందం—

కలుగు సుగోష్ఠింబుణ్యము, ఫలమెన్న వశంబుగాదు స్వైరగుఁడా ని
శ్చలవిద్య శమము జ్ఞానికి, నలవడ వెల్లూరి వేంకటాచలరమణా. ౭౭

జీర్ణాఏవమనోరథాశ్చ—

తలఁపులు వయస్సు సుగుణ, మ్ములు స్వర్థముబోవఁగాయముఁడు రాఁగా మ
ర్త్యులకు శివుండే దిక్కగు, నలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౭౮

మహేశ్వరేవాజగతామధీశ్వరే—

జగదంతరాత్మకుఁడు హరి, జగదీశుఁడు శివుఁ డిరువురు సములైన శివుం
దగ భక్తి గొలుతు నను నొకఁ, డగధర వెల్లూరి వేంకటాచలరమణా. ౭౯

స్ఫురత్స్ఫారజ్యోత్స్నా—

కనదిందురుచిధవళసుర, ధునిపులినములందు బామ్మశోదయాంబకుఁడై
ఘనుఁడు నిసి బలుకు శివహర, యనుచును వెల్లూరి వేంకటాచలరమణా. ౮౦

వితీర్ణేసర్వస్వే—

ధీరులు సాత్త్వికులై నం, పారముడిగి సంపదల విసర్జించి పర
శారదనిశ నెన్నుదు రహి, హారుఁ వెల్లూరి వేంకటాచలరమణా. ౮౧

కదావారాణస్యాం—

ధరఁగాపీనధరుండై, కరములు ముకుళించి కాశి గంగాస్థలి శం
కర పార్వతీశ యనుబుధుఁ, డరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౮౨

వత్సద్వయనిరూపణము—

ఇలఁ గాశిని గంగాలట, ములఁ గోఁచి ధరించి కేలుమోడ్చి గిరీశా
యళికాక్ష యని దినము గడ, పలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౮౩

స్నాత్వాగాంగైఃపయోభిః—

ఇల గంగోదకముల సుమ, ఫలముల శివపూజ చేసి భక్తినగములఁ
నిలిచి భవ మెడలు నెపుడను, నలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౮౪

ఏకాకీ నిస్పృహశ్శాన్తః—

కరపాత్రుఁడు నిస్పృహుఁడై, హరుఁ దలఁచుచు శాంతుఁడై దిగంబరుఁడై క
ర్మరహితుఁడెపు డౌనని బుధుఁ, డరయును వెల్లూరి వేంకటాచలరమణా. ౮౫

పాణింపాత్రయతా—

భిక్షాన్నము కరపాత్రల, భక్షించి జగము తృణముగ భావించియు ఫా
లాక్షుదయఁ జిత్సుఖముగను, నక్షయ వెల్లూరి వేంకటాచలరమణా. ౮౬

కౌపీనం శతఖణ్డజర్జరతరం—
ఖలకంథాకౌపీనం, డిలభిక్షాశి వసిశయుఁ డభీష్టగుఁ డాని
శ్చలమతికి రాజ్యమేమిటి, కలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౮౭
బ్రహ్మాణ్డమణ్డలీమాత్రం—
ఘనుఁడు బ్రహ్మాండమాత్ర, మ్మన కైలాసవను మత్స్యాదులు గంతులిడఁగా
వః గాసులు చలియించునె, యనువుగ వెల్లూరి వేంకటాచలరమణా *౮౮
మహాశయ్యాపృథ్వీ—
నెల దివ్వె వితానము దివి, యిల తల్పము కేలు దిండు నీద సురటిగాఁ
జెలిమా క్తిగ దొరవలె యతి, యలరును వెల్లూరి వేంకటాచలరమణా.౮౯
వస్తుద్వయనిరూపణము—
ఇల శయ్య దివ్వెశశి కరు, వలి చామర దిండు చెయిగఁ బ్రాప్తిపువలె ము
క్తిలలనఁ గూడి యతికర, మ్మలరును వెల్లూరి వేంకటాచలరమణా.† ౯౦
చణ్డాలః కిమయం—
యతియో(మాలఁడొ)శూద్రుఁడొ
మతిమంతుఁడొ ద్విజుఁడొ యనుచు మనుజులు పలుకఁగా
మతిభేదము నొందఁడు యతి
యతిపతి వెల్లూరి వేంకటాచలరమణా. ౯౧
హింసాహీనమయత్నలభ్యమశనం—
జగతినహింసాసాధ్యము, లగుతృణవా(తాది)మెసఁగి యువఁ బరుండుఁగా
మృగఘణులవలెను యతి యల, రగధర వెల్లూరి వేంకటాచలరమణా.౯౨
గఙ్గాతీరేహిమగిరి—
తలఁపు శివుఁ జేర్చి(హిమగిరి), శిలయోగి సమాధినిద్రఁ జెందినమైపు
ల్గులు రాచుకొనఁగ సుదినము, లలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౯౩
పాణిః పాత్రం పవిత్రం—
కరపాత్రభిక్షమన్నము, ధరతల్పము దిక్పటంబు దైన్యమసంగం
బిరకొన యతికిని ధర్మము, లరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా ‡ ౯౪
క. ధరభర్తృహరికృతంబై, పరఁగిన శ్లోకములు కందపద్యంబులుగా
§నరసింగకవిరచించెను, సరుసుగ వెల్లూరి వేంకటాచలరమణా.

---

* మాతర్లక్ష్మి భజస్వ — అను శ్లోకమునకుఁ బద్యము లేదు. † భిక్షాశీజనమధ్యసఙ్గరహితం— అను శ్లోకమునకుఁ బద్యము లేదు. ‡ మాతర్మేదినితాతమారుత— అను శ్లోకమునకుఁ బద్యము లేదు.
§ వెల్లాల నరసింగయ్య— జటప్రోలు— కొల్లాపురము అని యమత్రిక గ్రంథ చింతామణియయూ ఖములోఁ గలదు.

శ్రీరస్తు.

భద్రగిరిశతకము.

భల్లా పేరకవికృతము.

సీసపద్యములు.

శ్రీజానకీమనోరాజీవషట్పద పదపంకజాశ్రితపద్మగర్భ
గర్భనిర్భేదశంకరబాణతూణీర నీరజబాణసన్నిభశుభాంగ
యంగజవైరిశరాసనభేదన దనుజవిద్వేష సుందరముఖాబ్జ
యబ్జబాంధవకులాధ్యక్ష నీరదవర్ణ వర్ణితామరమానివరకలాప
పవననందనసన్ముఖభక్తపాల, పాలకడలిని విహరించుపద్మనాభ
భద్రగిరివాస శ్రీరామభద్ర దాస, పోషబిరుదాంక రఘుకులాంబుధిశశాంక.

పద్మభవస్తోత్ర పావనచారిత్ర పంకజదళనేత్ర బహుపరాకు
దైతేయశిక్షణ ధర్మవిచక్షణ భక్తసంరక్షణ బహుపరాకు
వారిధిబంధన వరభక్తచందన భరతాదివందన బహుపరాకు
తాటకభంజన తాపసరంజన పరమనిరంజన బహుపరాకు
భద్రగిరినుండి వచ్చునీపాకశమంబు, విశ్వవిఖ్యాతిసేయక విడువనింక
భద్రగిరివాస శ్రీరామభద్ర దాస, పోషబిరుదాంక రఘుకులాంబుధిశశాంక.

పదియురెండేడులఁ ప్రాయంపువాఁడవై మించి తాటక నెట్లు ద్రుంచినావొ
రణశూరు లగుదైత్యగణములఁ బరిమార్చి కౌశికునవ మెట్లు కాచినావొ
తరములఁబట్టి యెత్తగరాని హరువిల్లు చెఱకు కైవడి నెట్లు విఱిచినావొ
సంగరరంగవిశారదుఁ డైన భార్గవరాము నేరీతిఁ గడపినావొ
కాని తెలియదు యప్పటిక్రమముఁ దలఁపఁ
దురకదొర లన్న భీతిలి యుఱుకుదొరవు
భద్రగిరివాస శ్రీరామభద్ర దాస
పోషబిరుదాంక రఘుకులాంబుధిశశాంక. 3

కాకంబుగాదు వేగమె బాణమెక్కించి కాపుకా పనిపించి కాచి విడువ
నదధిగా దపసిపై నహాంగఁగాఁ జూచి బాణాగ్రమున నిల్పి భక్తిఁ బ్రోవఁ
జిత్రమృగముగాదు సీతమెప్పులకునై వెంటాగి వనవీధి వంటితఱుమఁ
బుడమి నెన్నంగ బంధుఁడుగాఁడు భుజబలశీల్ నఱికిపాఱఁగనైన నరకుగొనక
నవసిఁ దురకల నదరరా దనితలంచి, వలసపోతిరి మీసరివారునవ్వ, భద్రగ

ఖరదూషణాదుల ఖండించితి నటన్న యామిక మదిలోన నడఁచి వైచి
మాయామృగంబును మర్దించితి నటన్న గర్వంబు మనసులోఁ గట్టిపెట్టి
వాలి నొక్కమ్మునఁ గూలనేసితి నన్న సాహసోక్తులు మదిఁ జక్క విడిచి
రావణకుంభకర్ణనిశాచరులఁ బరిమార్చితి ననుప్రజ్ఞ మదిని విడిచి
యోడపై నెక్కి తురకలజాడఁ గాంచి
యలుకఁ దగునయ్య మీవంటి దొరల కెందు, భద్ర. ౫

నున్నతీలోగిఁ జేయఁ జూతురో యని వేగ మేలుకొంటిరి యిలమేలుగలదె
గుడుగుడీపొగలు పైకొనఁ జూతురోయని వలసపోతిరి సరివారు నగరె
మును కలావును దినుమనియందురోయని పాఱిపోయితిరింత పాటిగలదె
లుడిపీ యఫీమాదు లిడఁజూతురోయని యోడ మెక్కితిరి మీరొగిధరిత్రిఁ
గులము గలిగిన నెందైన స్థలముగలద
టనుచు భక్తులిదిగవాడి చనఁగఁ దగునె, భద్ర. ౬

చెప్పినట్టులు వినఁజేయు నోపిక కొండచఱియలయందుండు చరియ దుంప
తూండులు దినుశక్తి వాఁడికోఱలు గల తులువమృగాలలోఁ మెలఁగుయుక్తి
జడలు దాలుచునేర్పు జడదారులనుగూడియుపమఁ బఱుతాల్మివనుకులందుఁ
బండుకష్టతరంబు పర్ణశాలలయందుఁ గాఁపురములు సేయు క్రమము తొల్లి
తల్లి కోరికి చెల్లింప ధరణిలోన
నేర్చితి నటన్నఁ బలుమాఱు నెఱపఁ దగునె, భద్ర. ౭

రఘువంశమున కెంతరట్టడి దెచ్చితి వరుసఁ బోలవరంబు వలసపోయి
సాఁకుమాఁకల కెంతచులకన దైతివి వరుసఁ బోలవరంబు వలసపోయి
భక్తవితతి కెంతభయము పుట్టించితి వరుసఁ బోలవరంబు వలసపోయి

* * * * *

దశరథునిగర్భమునఁ బుట్టి దశశిరస్కుఁ
దునిమినటువంటి దొరకిది దొడ్డతనమె, భద్ర. ౮

శైకవరము జ్ఞాపకము వచ్చెనో మళ్ళ వనములఁ జరియింప వసుధలోన
నీలాద్రిపతిఁ జూచి నేరిచికొంటివో వలసలుపోవ నీవసుధలోనఁ
బట్టినపతికిఁ జెప్పఁదలంచి పోతివో వలసపేరిడుకొని వసుధలోన
రామలదేవు కారణజన్ముఁడని తోఁచి వరమీయఁ బోతివో వసుధలోన
లేక యిది యేమివింత ముల్లోకములను
జడిసి వేంచేసితి నటన్న జడుపుగాదె, భద్ర. ౯

సౌమిత్రికైనఁ దోఁచకపోయెనా యిల్లు పోవరాదని నీకు బుద్ధితెలుప
సీతవైనను మీకుఁ జెప్పలేదాయెనా యిల్లువెళ్ళుట మహాహీనమనుచు
హనుమంతుఁ డిపుడు మీయాజ్ఞకు వెలదెనా యపురుగాదని మిమ్ము నడ్డగింప
శిష్టరాజగు మీవసిష్ఠు లేఁడాయెనా యిది బుద్ధిగాదని యెఱుఁగఁ జెప్పఁ
భద్రగిరినుండి శ్రీవీరభద్రగిరికి, వలసపోవుటయిది యేమి వాంఛయయ్య, భద్ర.

హనుమంతు నెచ్చోటి కనిపితిరో మీకు జనుపుట్టినయట్టిసమయమునను
సుగ్రీవుఁ డేఁగనాఁ జొచ్చియుండెనొ మీకుజనుపుట్టినయట్టిసమయమునను
అంగదుఁ డేవంక కరిగిపోయెనొ మీకు జనుపుట్టినయట్టిసమయమునను
జాంబవదాదు లెచ్చటనుండిరో మీకు జనుపుట్టినయట్టి సమయమునను
కపులు మీచెంత నుండిన రిపులకేల
యోడి వేఁచేతురో మీర లోడమెక్కి, భద్ర. ౧౨

పట్టాభిషేక సంభవవియోగము జటావల్కలము వనవాసములను
యతిపూజ గొనుటలు యతిగతిఁ దిరుగుట లాలిఁ గోల్పోవుట లడవులందు
సంచరించుటలు నిశాచర బాధలు చెందుచు బుద్ధిమతిఁగు లెంచ మొండె
మునుగూల్చుట యదానవిని ముక్కుఁ గోయుట క్రోఁతి నేయుట బ్రహ్మకుల జుఁజంపు
టిల్లు వెళ్లుట లాదిగా నిపకులమున
నెనయ మీనాఁడె ధరఁ గల్గె నవర జనులు, భద్ర. ౧౩

భరతశత్రుఘ్నులు వరశంఖచక్రముల్ సౌమిత్రి శేషుఁడు జనకతనయ
యిందిర కపులెల్ల బృందారకులటంచు స్మృతులెల్లఁ గొనియాడ నతివినోద
లీలలు గల్పించి చేలమై కేవలమానుషచర్యలు పూని దకట
వలసలు మీకేల వనవాసములవేల వైకుంఠవాసివి వరుసతోడ
మీబలపరాక్రమము లెల్ల మీ రెఱుఁగక
తోలఁగి పోవచ్చునే తురకలకు జడిసి, భద్ర. ౧౩

మునలిమానులతోడ ముచ్చటాడఁగ లేక తురకల కెదురుగా నడుగలేక
మ్లేచ్ఛుల మన్నించి సెలవు లీయఁగలేక పారసీకుల బాధ పడఁగలేక
యుచ్ఛిద్రకర్తుల యాజ్ఞ నుండఁగలేక యపసవ్యలిపులతె న్నరయలేక
చేఁఖానులకుఁ దాజీము లీయఁగలేక మును నమాజుధ్వనుల్ వినఁగలేక
పాటిపోవుట యిది యేమి ప్రజ్ఞ గొనఁగు
నెటఁగి యేమొంప శాయుండ నిడఁగవలయు, భద్ర. ౧౮

తెలివి తెచ్చుకయుండఁ దెన్నుపీక్షింపక వాహనంబులమీఁద వాంఛ లిడక
ద్వారపాలకులకు దారి చెప్పక భక్తగణముల కెల్లను గనులఁబడక
సొమ్ములచందుగల్ చూడ నొల్లక కపి బలముల నెల్లను బిలువనీక
సౌమిత్రి కరిగెడి జాడ చెప్పక వేగ సీత నెత్తుక యతిశీఘ్రమునను
గలను పై నెక్కి మీవంటిఘనులు తొలఁగి
పోవఁ జేసినె వలన లీపోలవరము, భద్ర. ౧౨

సొమ్ములు బీబీలసొగసు కప్పన చేసి వాహనంబుల నశ్వవాహనులకుఁ
బంచపాత్రలు సురపానవర్తనులకుఁ బళ్ళెరంబులు మాంసభక్షులకు
శతకోపములు విప్రశఠులకు బంగారుతబుకులు బలుదునేదారులకును
గిన్నెలు వరుస నెంగిలిముచ్చులకుఁ బట్టపీతాంబరంబులు పింగళాక్షు
లకు నొసంగియు భక్తుల వికలపఱుపఁ
బాఱిపోతిరి మీరున్నయూరు విడిచి, భద్ర. ౧౩

సంచరించిరిగదా సముదాపసవ్యలు విమలబృందావనవేదికలను
పీటఁబుచ్చిరిగదా విరులచేఁ జెన్నొందు ఘనమల్లికాపుష్పవనచయంబు
గభుచేసిరిగదా కళ్యాణమండపాగారవాహనగృహాంగణము లెల్లఁ
గొల్లలాడిరిగదా కోమలనవవీధికల నొప్పు దివ్యగంగాఝరములఁ
జూఱపట్టిరి పురమెల్లఁ జొచ్చి విప్ర
మందిరము లన్ని తురకలు మత్తులగుచు, భద్ర. ౧౪

సంస్కృతాంధ్రోక్తులసారంబు లుడివోయె నవసవ్యభామల సమరె జగము
పౌండరీకాదులఁ బసుబంధనము దప్పి కటికిమేఁకల జపాల్గలిగెనూళ్ళు
కర్పూరచందనాగరుధూపములు వాసి గంజాయిపొగలచేఁ గప్పెఁ గుళ్ళు
వేదశాస్త్రంబు వెలయు శాఁపలపట్ల మొల్లాఖురానులు మ్రోగెవహహ
యేమి చెప్పుదు మీమాయ లెవ్వరెఱుఁగఁ
గలరు బ్రహ్మాదులకు నైన వలవి గాదు, భద్ర. ౧౫

ధర్మపేఁటనివాసు ధైర్యంబు విడనాడె వేఁటగోపాలుఁడు మాటలుడిగెఁ
బాలవంచపురీశు బలహీనత వహించెఁ గృష్ణసాగరపయ్యక్రిందఁ జూచె
రామానుజవరపురాము లూరక యుండెఁ బిరివెడిసామి యుబ్బరముగదిరెఁ
బన్నశాలీశుఁడు బహుళభంగులఁ దపించె శ్రీరామగిరివాసుఁ జింతనొందె
భద్రకడనుండి శ్రీవీరభద్రుకడకు
వలస వేంచేయుఁదలఁచిన వార్త వినియు, భద్ర. ౧౬

తురకలతో మైత్రి సలుపకలేవైతివి లోకత్రయము నెట్లు సాఁకఁగలవు
గర్నలుగుండ్ల దాకకోర్వలేవైతి పరుసుబలంబు నెట్లాఁకఁగలవు
నీస్థలంబున నీవు నిలువలేవైతివి భక్తుల నెట్లు కాపాడఁగలవు
మానవాధీశ్వరు మరువ సాధ్వినవాఁడ వమరారులకు నెట్టులభయమొసఁగె
దకట నిను మనమున నమ్మిఁట్టిజనులఁ
దోలగించేం చేసితివి తురకలకుఁ జడిసి, భద్ర. ౨౦

శ్రీరామచంద్ర లీక్షితిని నీరసమదె "అక్బద్భవై"రను వచ్చులమర
గోవి దళబ్దుఖల్ గుతీ మాలి "బాహా సీర యాహూసే"నను వల్లులావహిల్లె
గరుడాశ్వగజరథవరవాహనములచే బరఁగువీథుల నీ కీర్తి ప్రథలఁ జెందె
సత్రశాలాంగణల్ చలువ పందిరులు బబ్బరచి ఖాసాలచప్పరములయ్యె(?)
మత్స్యమాంసాదికముల సమరెనుగోద
రేవు లెవ్వటఁగన్న గోలీలనమరె, భద్ర. ౨౧

హనుమంతు ముట్టి సర్వాంగ మెంగిలి చేతఁ దీరి పట్టిల మాయఁజమిరెనొకఁడు
గరుడాళువారి రెక్కలు ముక్కు చెక్కులు నొక్కి మండపముపై నెక్కెనొకఁడు
ఎ,లెరుమన్నారు నింటిలోన నమాజు చదివి తా దసిబిసి పలిపెనొకఁడు
వరుసఁ బన్నిద్రాళువారి నొక్కు ముక్కు డొక్కులాడించి డొకె నొకఁడు
యెంగిలి చేసింది శాంతమేమిటికిఁ దలఁప
వరుస మారలు తిరుపల్లెపట్టు సెడల, భద్ర. ౨౨

అతిరసములు గావు నారగించి పముారి కోరమీసంబులకొనలుదులుపఁ
దిరుపేసములు గావు తీరుగా భుజియించి పోరలి యాడుచుఁ జిన్ని బొజ్జ నిమర
దధ్యోదనముగాదు తగినంత భక్షించి గట్టునఁ ద్రేన్చి బాగాలనముల
వడలుగావు సయోధ్యవాసులతోఁ గూడి ముచ్చటదెలుపుచు మొనసి మెసవఁ
జేయు పణ్యారములు గావు చిత్తగింపఁ
గినియు జాల్దుంగు...జంగీబలములు, భద్ర. ౨౩

పుల్లాది బిర్యాణంబు పులిహోర గిరలు మెక్కువారికి రసనపై వాంఛగలదె
శర్కర యంగళ్ళఁ జడిగొన్నవారికి బ్రాణంబుపైఁ నిచ్ఛవర్తకున్న
వైష్ణవవర్గోక్తి వర్తించువారలు తురకఁ ప్రభులపై నలుగఁ గలరె
ఉభయవేదాంతసదూహనుండెడువారు మంత్రాంగశక్తుల మలుపఁ గలరె
దేవమానవశక్తుల తెకవు వదలి
తురకదోంల నీకెత్తితిలిమటుకు దొరవు, భద్ర. ౨౪

సొగసుగా శంఖచక్రగదల్ ధరించుట తడఁబాటు చతురహస్తమున వెలయు
ఘనతగా శరశరాసనములు దాల్చుట పురజనంబులకు నద్భుతముగాఁగ
హావుసుగా సూర్యపుత్రాదులాక్రోఁతిసేనల నేలుటలు సూర్యకులములోనఁ
బ్రజ్ఞగా పతితపావనబిరుదాంకంబు చూపుట లెల్ల బల్లోచద్యమాగను
యౌవనబలములు నల్గడ ల్గవిపింమ్ము
దోఁచుకొనువేళ శౌర్యంబు దాఁచితేటి, భద్ర. ౨౫

శంఖంబు కడుబీదజంగంబు కడ నున్నఁ *బూరించి తన పొట్టపోసికొనును
చక్రంబు కమ్మరిసరసనుండిన వేఁడ్క గుండ్రలైనను జేసికొను రయమున
గద సుకాలీవానికడ నున్న వేవేగ గోనె లైనను నెత్తుకొను ముదమునఁ
దగ నాల్గుచేతు లుద్ధంపాకుఁ గల్గిన నిఁక నింతరాజ్యంబు నేలుకొనును
స్వామి మీకేలయివి వృథా సరసముగను
వారివారికి దయసేయు వరుసతోడ, భద్ర. ౨౬

సరసప్రబంధానుసంధానములు గావు మొల్లాఖురానుల మ్రోఁత గాని
మహీ మహీసురుల నమస్కారములు గావు మల్లెలుసేయు సమాజ గాని
తగ నర్చకులు సేయు తళిహాలుగావు లావు పొలావుడేకిసా ల్పొల్పుగాని
చందనాగరుధూపనమితిగాదు గుడాకుగంజాయిపొగలసంఘంబుగాని
బలసి తిరునాళ్ళకేతెంచు ప్రజలుగారు
ఘనతరంబైన తురకలష్కరులు దెలియ, భద్ర. ౨౭

కన్నీరు నించిన పసిఁడికొప్పెలె మీకు సారాలు నిండు సీసాలబారు
దాసులు తెచ్చు తీర్థపుబిందెలే మీకుఁ బారసీకుల మద్యభాండవితతి
భువి భక్తులొనరించు భోగంబులే మీకుఁ దురకలు సేయు కందూరిచయము
కళ్యాణవేదికాగ్రమునుండు హోమకుండంబులే పీర్లగుండములు మీకుఁ
గాకయుండిన నిట్లేల కాఁకపుట్ట
దవనిఁ దురకలుంచి దుమెండాడునపుడు, భద్ర. ౨౮

గజరథఘీంకారఘంటారవంబులు దగవిన్నఁ జెవులు చిందరలుగొనెనొ
కంచుఫిరంగుల ఘననినాదము విన్నఁ జెవ్వున గుండియల్ జల్లుమనెనొ
యవనాశ్వఖురపుటజపముననఁ దిశలెల్లఁ గదిసిన పెందూళి గప్పుకొనెనొ
అరబుసిద్దీల పెల్లాడు గొడ్డుఁజొచ్చి తోలుదోల్తఁ బదములు తొట్రుపడెనొ

---

* పూరించు=నొత్తుటయూ

కలముపైనెక్కి తిరి మీాసఘనతవిడిచి
క్రమముచే సంగరస్త్రైణఁ గట్టుకొన్రు, భద్ర. ౨౯
భరతాదిమహాజస్త్వయులకు నీపాటి పారసీ చెప్పించు పంతముడిగి
వ్యాసాదిమునిగణప్రతతి నెలను ఖురానులు చదివింపఁగాఁ దలఁపుసేయు
వరఁగ నింద్రాది దిక్పాలకశ్రేణికి నెరిసమాజులు సేయు నేర్పు నేర్పు
వాఁగింకలేవు వాశ్వాగాములకు వేగ సున్నతిల ప్రయత్న మొన్నఁజేయు
చేయుకొందినఁ దురకలు చెపుగువాండ్రు
హస్తవిడి వచ్చి రింక మీాగాఁగ లేరు, భద్ర. ౩౦
సర్వాంగి తురకలు సవరించినా రింతె సీలిమాసం బైన నెధరింపు
మణికిరీటము మ్లేచ్ఛుపుని కిచ్చితి వింతె శోభితమైనను దాల్పుమేపుమీఁఱ
భావాలు యవనులపాలు చేసితి వింతె ముచ్చలైనం గాళ్ళ కిచ్చగించు
ఢిల్లీశ్వరునికూఁతు నిల్లాలిఁగా మూఁక యేలితి వింతె మీా కెగ్గు లేల
మతము విడుచుటలెల్ల సమ్మతము మీాకు
రామకులమున బ్రజ్ఞలు గలవె తలఁప, భద్ర. ౩౧
గరుడధ్వజము లన్న కాఁతుచే నుంటిరో డాలైన తగటుజెండాలు చూచి
తమనిత్యసేవవాద్యము లనుకొంటిరో యరబుబాజాల నెయ్యంబుఁ జూచి
తిరువాళ్ళ సంగళ్ళతి రనుకొంటిరో సరిలేని దండబాజాల్గఁ జూచి
వరుసశోభిత భక్తవరు లనుకొంటిరో దరిలేని బలుసుబేదార్లఁ జూచి
కాఁక భువి నిభరాహిమఖానుఁ డెంత
మేటి వానవులనఁ గెల్చు మేటికరము, భద్ర. ౩౨
అప్రభైతో యని యాదరింతురుగదా తురకలతో మైత్రి నెరవనైతి
రాము రామనుదుఁ దాజీము లిత్తురుగదా యూరినుండిన మిమ్మూరూఅకించి
• కదదిమిల్లా (?) యని కౌఁగిలింతురుగదా మొకురుగా నగిన బెదరు లేక
కప్పురవిడి మాల్ ఘనత నిత్తురుగదా నజరువట్టిన మద్దెనజరుగలిగి
కానివని చేసితివి పోటు కానివలెనె
వరుసఁ దురకలపై నల్గివలసపోయి, భద్ర. ౩౩
అరబుసిద్దీం దివ్యాక్షలో వర్తించి చేరి మేఁకల జపాసీయు లేక
వరుసతో ధరియించు వరభూషణములిచ్చి యుడుకునూ నెలఁ జేయుయుంచ లేక
నెట్టికల్లియు వారిఁ జేయునిర్బంధంబు పాదిమీఁకుఁ గనులఁ జూడ లేక

తమకుమాస్త్రా యనఁదగునశ్వరాయుని కరుణమీఱంగను గాంచలేక
తొలఁగిపోతిరి మీావంటిదొరలనమ్మి
కొలువఁదగునయ్య దీనులఁగొలఁదిమీఱ, భద్ర. ౩౪
విల్లునమ్ములఁ గట్టి వెల్గులోఁ జొన్పనా బెదరిపోయెడి దొరబిడ్డలకును
చేతిచక్రము గొల్మిఁ జేర్పనా వెన్నిచ్చి పాఱిపోయెడినరపాలురకును
ఛత్రధ్వజము లెల్ల నరసిరోఁ ద్రొక్క నా తొలఁగిపోయెడియవనకులజులకును
బంటువంతములెల్లఁ బాథోధిఁ గల్పనా వరుసఁ దప్పిన రఘువంశజులకు
అనుచు ఖేచరులెల్ల మిమ్మఁ గతొల్లె
చెలఁగి సింహాసనంబున స్థిరుఁడవగుచు, భద్ర. ౩౫
శంఖంబుకోనమై చాకీలనిలిపితే నేసీయానసిపోవ నీతరంబె
చక్రంబుఁ దెమ్మని స్వార్లను బంపితే యది మల్పుకోను మీాయయ్యతరమె
గదఁ దెమ్మనుచు వేగ గరిడీలనంపితే తిప్పించుకోను మీాతాతతరమె
ఖడ్గంబుకోనమై ఖావంకుమళ్ళితే తిరిగి పోరాడ మీాదేవ్రతరమె
వరుసఁ దురకల గతిదెల్సి వలసవోయి
నిల్పితివి ఛాత్ర మీాపాటిసీరచెల్లు, భద్ర. ౩౬
ఈపాటిదొర వాట మెఱిఁగి యామంధర కైకకు నుపమలు గఱపె వేడ్క
నీపాటిదొర వాట మెఱిఁగి మీాపినతల్లి వెఱవక మిము నిల్లు వెడలఁగొట్టె
నీపాటిదొర వాట మెఱిఁగి వేగ సుమిత్ర కొడుకును సాయంబుగూర్చి పంపె
నీపాటిదొర వాట మెఱిఁగి శూర్పణఖ రావణుతోడ నీస్థితి వరుసఁ జెప్పె
నెఱుఁగ కవనిజ మీావెంట నేఁగుదెంచి
చెఱనుబడియుండదే ధైర్యవరునియిట, భద్ర. ౩౭
శంఖంబులోఁ గీర్తిచంద్రిక లిమిడెనో కనుకట్టవాయె సంగరమునందుఁ
జక్రంబులోన భూచక్రంబు దాఁగెనో బలమీాయదాయె నిబ్బరముగదుర.
గదలోన ఛాత్రంబు నొదిఁగెనో యరులపై రాణింపదాయె గర్వంబుదక్కి
కత్తిలోఁ గోపంబు నొత్తిగిలుండెనో తురకలపైఁ జొరనుఱుకదాయె
సామి యిదియేమివింత మీాసాహసంబు
లెందు వేంచేసె నరులపై మందగించి, భద్ర. ౩౮
ఈపాటిదొర వాట మెఱుఁగక మిము నమ్మి దేశస్థులెల్లరు దిగులుపడిరి
యీపాటిదొర వాట మెఱుఁగక మిము నమ్మి భక్తులెల్లరుమ్లేచ్ఛబాధఁబడిరి

యీపాటిదూర వాట మెఱుఁగక మిము నమ్మి సెట్టిపల్లియ వారు మట్టమైరి
యీపాటిదూరవాటమెఱుఁగకమిమునమ్మి తుర్వరాయఁడు భూవలాయనంబు
నొందె నీపాటిదూరవాట ముండెటింగి
కదనమునకుఁ దురుష్కుఁడు గదిసెనహహా, భద్ర. ౩౯

భుక్తాన్న శేషంబు పొసఁగ దాసులకిమ్మి దినములు గడుపుజగ్గన్నఘనుఁడు
తనుగానకుండ గందముమేన నలఁదించుకొని నిమ్మనల్లు నప్పనవిభుండు
బీదసాదల దోఁచి వృథిని... కొన్న(?)పన్నిద్ధ్యు వేంకటపతినృపాలుఁ
డొడయఁడైమణిదెచ్చిముకుముకోవల జొచ్చిదాఁగియుండెనువరదనవరుండు
వార లెల్లను మీపాటి వారు గారె
యొదిఁగియుండిరి యుగచర్య లూహచేసి, భద్ర. ౪౦

శబరివిందయ్యెనే వరభసంబున మీకు భావింప రామలదేవుభక్తి
హనుమంతుఁడయ్యెనే యతిసాహసుండగుజోగివంతులయుక్తిఁజూడమీకు
సుగ్రీవుఁడయ్యెనే సొరిది గోవందొర కష్టానుఘనుఁడు మీకార్యమునకు
ఘనఋశ్యమూకమయ్యెనె రాజమహేంద్రవర మెన్నమీమనోవాంఛదీర్ప
గాక యుండిన నిచ్చటి రాక కేమి
కారణం బెన్న మీవంటిఘనుని కరయ, భద్ర. ౪౧

జోగివంతులకు మెచ్చులు వల్లఁబోతివో యింగిరీజులప్రాపునిచ్చగించి
తురకరూకముదాల్చు శతీవద్వనోమ్లేచ్ఛసంహార మొనరింప జగమెఱుఁగ
శాఖామృగంబుల జతగూర్చ ఋశ్యమూకముఁ జేరఁబోవుటో క్రమముతోడ
నన్నుధన్యునిఁ జేయ నాచేతఁబద్యము ల్చెప్పింపఁబూనుటో యొక్కమీఱఁ
గాక యిదియేమిమీవి ముల్లోకములను
వలన వేంచేసితిరటన్న నలుసుగాదె, భద్ర. ౪౨

అరయంగ మీకు భద్రాచలం బయ్యెనే పొలుపుమీఱఁగ రాజుపోఁపరము
కోవెలప్రాకారగోపురాలయ్యెనే తిలుపులులేని కన్దడకవీథ్యు
కళ్యాణమండపాగారంబు లయ్యెనే సంతమూమిళ్లలోఁ జప్పరములు
భువినెన్నఁగా రథోత్సవ మయ్యెనేమీకు వాహనరహితప్రవర్తనంబు
మేలు రాజ్యంబు తురకలపాలు చేసి
హరవృషభమధ్యమున నుండు టగ్గలమునె, భద్ర. ౪౩

గోవిందరాజులు గురులఘుత్వము మదిఁ దలఁపక మీవెంటఁ దగిలె నెట్లు
రంగనాయకులు శ్రీరంగాధికారంబు నెఱుఁగక యేరీతి నేఁగుదెంచె
నరసింహుఁ డుగ్రంబు నట్టేటిలోఁ గల్పి వెడఁగుగానెటువలె వెంట వచ్చె
క్షేత్రపాలకుఁడైన శ్రీరామలింగంబు ప్రమథులతో నెట్లు పాఱిపోయె
నహహ పావనగుణము లీకందఱకును
సంభవించెనుగాఁబోలు జగము లెఱుంగ, భద్ర. ౪౪

బిబ్బీలసిబ్బెంపుబిగువుగుబ్బల నీకు వజ్రాలపతకముల్ వఱలవలెనొ
పారసీకాంతలపావల్లయందు నీకు త్యాలచేరులు మురియవలెనొ
తురకబిత్తరులపెందుఱుముల బంగారు మొగలిరేకులు వేడ్క మురువవలెనొ
యవనాబ్జవదనల నవకంపుమేనులఁ బీతాంబరంబులు పెనఁగవలెనొ
కాకయిదియేమి నీసొమ్ములోకమెఱుఁగ
మానవులు వేగహరియించి మన్నఁగలరె, భద్ర. ౪౫

తూర్పునాఁటి తెఱుంగుదొరతనంబులు గావు తొమ్మాలెలందినంతోవడను
దక్షిణదేశపుఁ దమిళసాములుగారు విరిదొంగములు గొని వేడ్కఁ జెంద
పశ్చిమమహారాష్ట్రప్రభువరేణ్యులుగారు పాదతీర్థంబున మోదమంద
నుత్తరదేశపుటాంధ్రరాజులుగారు దర్శనమాత్రానఁ దనివి నొంద
యవను లర్థాతురు లటంచు నవయొఱంగి
వస్తువాహనవిధవము ల్వదిలి తహహ, భద్ర. ౪౬

శ్రీమంతు లెల్లను దెప్పించుకొనక రారో మీస్థలానకు రూఢిమెఱయఁ
గాలుపంపి చక కదలరో మీ మొఖాసాల కెల్లను గదు శాశ్వతముగ
సనదులు పుట్టక చనుదెంచరో యగ్రహారికు లెల్లమహాదరణల
వరుసతోడుత వరవానాలు లేక వే. చేయరో భూసురశ్రేణి కెల్లఁ
దఃరక లెల్లను మీశ్రీవ ద్రోహకుండ
ధరణి తాఖీమలిడ్యక తరలినారు, భద్ర. ౪౭

ద్వాత్రింశదాయుధోద్ధరణంబు గావించి నెంఁదుపాకుంల పట్ట నేరవైతి
సకలదానవులను సంహరించుచెఱింగి తురకలతోఁ బోరనెఱుఁగవైతి
కుక్షిలో లోకముల్ కుమురుసేయుట నేర్చి వరుసనసొమ్ములు దాఁపనరయవైతి
పదునాల్గులోకముల్ పాలించుటమొఱంగి నీగు రాజ్యము గావనేరవైతి

వవనిఁ దెల్లనివెల్లఁ బాలదుచుం జమ్మి
మోనపోతిరి గర్వంబు మొదలఁదొట్టి, భద్ర. ౮౮

అగ్నివర్ణాదిపీనాగ్రేసరులకంటె మిక్కిలి సోల్గాదు లక్ష జముగ
వృశ్చికరోమాదిపీఠుల కిచుమడే సిఫఘమై పేరుల సిద్ధిబలము
ఇంద్రజిదాదుల కెక్కుడే తలపోయ ధరణిలోపలఁ గుమందాను లరయ
నవనిరాక్షసమాయాధిక మేలెక్కించు మొగలాయమర్గంబు మొగిఁదలంపఁ
బోనఁగఁ ద్రేతాయుగంబురక్కసులకంటెఁ
గలియుగము నాఁటితురకలు ఘనమెవిరాకు, భద్ర. ౮౯

కపులచేఁగ జపింపఁ జకలదైత్యులు గారు జెంజరీవాల్కాల చెఱుఁగుదొరలు
తాళ్ళచే నడిపిన రాక్షసావళి గాదు వడినెన్న ఫారుజవానుగములు
లగ్గలువట్టింప లంకాపురముగాను మహిఁజావరగడీదుహాలుగాని
పిలిచికొల్వియు విభీషణుండిలఁ గాఁడు బిగిగ్గుఅలియారుబేగుగాని
చేసితివి మ్లేచ్ఛులతో వంగచేసి వెలుపు
గలవఁబూనియు వెలపిన క్రమముదోఁప, భద్ర. ౯౦

పితృవాక్యమునకునై పినతల్లికోరికి గమువఁగా నరీతిఁ గడఁగినావా
కడఁగినవాఁడవై ఖరదూషణాదిరాక్షససమూహము నెట్లు చదిపినావా
చదిపినవాఁడవై శాఖామృగశ్రేష్ఠు నేగతి బంటుగా నేలినావా
యేలినవాఁడవై యెటువలెఁ గపులలంఘన వార్ధి నేక్రియఁ గట్టినావా
కట్టి లంకాధిపుని నెట్లు కొట్టినావొ
యిట్టి ధైర్యము గలదొరవట్టి వరయ, భద్ర. ౯౧

సోమకాసురునితోఁ జొచ్చి పాథోరాశి మత్స్యమైసుఖలీల మరగినావా
కూర్మరూపముచేతఁ గుంభినిఁ జోరఁ బాతి ద్రేఁగుచే బైటికి వెళ్లలేవా
వరహా(?)వతారమై వసుధకోరాడిన సిగ్గుచే మూలలఁ జేగినావా
బాలునివల్లు వెంబడి వేగరా నుక్కుఁగంబంబులోడాఁగఁ గడఁగినావా
కాక నిజరూపమున నున్న ఖలులు సీయు
చేఁతలకు నూరకుంకువే చేయనుఅని, భద్ర. ౯౨

బలిచేత దానంబు ప్రార్థింపఁబోతివో కబ్జరూపముచేతఁ గుటిలబుద్ధిఁ
బరశుహస్తుడవై పార్థివావలి ద్రుంచి ధరయేలఁబోతివో ధర్మరీతిఁ
మునుకటివనవాసమునఁ జొరడియో కాసను దుప్పకోఁ బోతివో కుడుపు లొనక
తడయుక గొల్లబిత్తరుల నిత్తఱిఁ జేరి కరుణింపఁబోతివో రాముకేళి

నహహ బద్ధుఁడవై ఖాను లాఁగడముఁ
 జేయుకను లన్ని చూచెదు సిగ్గెఱుఁగక, భద్ర. ౫౩
అవనిలో పలఁ గాలయవనునినాఁటి నీపాఱుఁబోతుగుణంబు పాయదయ్యెఁ
 గోఁచిబాఁపండవై కోరిన బలినాఁటి మంకుబిచ్చపుబుద్ధి మానదయ్యెఁ
 బరఁగఁగఁ బితృవాక్యపరిపాలనమునాఁటిదుడుకుకట్టెతనంబుతొలఁగదయ్యెఁ
 బండాలచెంత దూర్భాషలాడినాఁటి పుసిమొండితనంబు పోవదయ్యె
 నేఁటికైనను నే నన్నమాట వినక
 తొలఁగి యిట్లుండుటకు నేమితోఁచదకట, భద్ర. ౫౪
తాటిపండులుదిని తేసినవానికి శాల్యన్నమన్న ముచ్చటయు గాదె
 దుంపతూఁడులు దిని దొర నన్న వారికిఁ బరమాన్నమన్న సంబరము గాదె
 తపుడు రొట్టెలచేతఁ దపము చేసినవారికి క్షీరసాలన్న నెయ్యంబు గాదె
 నారచీరలు గట్టినట్టివారికిఁ బట్టుపీతాంబరము లన్నఁ బ్రియము గాదె
 చెంచుముద్దియ విడి దారగించినట్టి
 దొంగకు రాజులవిందన్న దొడ్డ గాదె, భద్ర. ౫౫
క్రూరదానవులను జీరిన చక్రంబు మొరవలు వోయెనో మొక్కవడెనో
 పగతుర శిరములు బద్దలుగాఁ జేయు గద త్రుప్పువట్టెనో కమికె నొక్కొ
 రావణాదులమీఁద రవళించు పెనువిల్లు నడిమికి విఱిగెనో నారి తెగెనో
 శత్రువర్గము నెల్ల సమయించు పెనుదూపు కాకంబు మ్రింగెనో కాడువడెనో
 కాక యిదియేమి యవనులు కాకుచేసి
 మండపాగారములు మట్టుమసలి రహహ- భద్ర. ౫౬
తాటకపై నగ్రతరముగా వెడలిన బాణం బదెక్కడఁ *బాసెనొక్కొ
 ఘనసుబాహునిబట్టి ఖండించి వైచిన శరమ దెచ్చోటికి సరిగె నొక్కొ
 చిత్రమృగము మీఁదఁ జిందు చెండాడిన మార్గణం బెక్కడ మడిసెనొక్కొ
 వాలిపై నవలీల వ్రాలి జీవము గొన్న యాశుగం బెచ్చట నడఁగె నొక్కొ
 యవని యవనులు మీ రాజ్య మాక్రమించి
 యేలుకొనుచున్నతఱిఁ జాలమాలితికట, భద్ర. ౫౭
అంగదసుగ్రీవహనుమదాదులకు లోల్లుదతాలుఁ దొడిగించు గతుమీఁద
 జాంబవత్ప్రముఖాది శాఖామృగమ్ముల గరడియాడింపఁగాఁ దలంపు

*పాఱెనొక్కొ-మూ.

విషయసూచిక.

పరిషత్ప్రయోజనములు.

తెనుఁగుభాషను, వాఙ్మయమును, అభివృద్ధి నొందించుటయు, ఆవిషయమునఁ బరిశ్రమ చేయువారలకుఁ బ్రోత్సాహ మొసంగుటయు నీపరిషత్తుయొక్క ప్రయోజనములు. ఈపనిని నెఱవేర్చుటకై యవలంబింపఁదగు మార్గములలోఁ గొన్ని యిక్రిందఁ బొందుపఱుపఁబడు చున్నవి:—

i తెలుఁగుభాషలోని పదములకు వ్యుత్పత్తి చెందలగువానిని నిరూపించుచు లక్ష్యసహితముగ నర్థమును వివరించు సర్వంకష నిఘంటు వొకటి రచించి ప్రచురించుట;

ii తెలుఁగుభాషకు సజాతీయేతరభాషలతోఁ గలసాదృశ్యములను సాకల్యముగ నిరూపించుచు నొకవ్యాకరణము రచించి ప్రచురించుట;

iii ఆధునికశాస్త్ర గ్రంథరచనయందుఁ బ్రయోగించుటకునై పారిభాషికపదములను నిర్ణయించి వివరించు నొకశబ్దకోశమును సిద్ధముచేయుట;

iv ఆంధ్రదేశప్రాచీనచరిత్రాంశపరిశీలనకుఁ బ్రోత్సాహ మొసంగుటయు, లభ్యములైన వానిలో మిక్కిలి విశ్వసనీయములైన యాధారముల సాహాయ్యమున సవిస్తరముగాఁ దెలుఁగు దేశముయొక్కయుఁ బ్రజలయొక్కయుఁ జరిత్ర మొకటి రచించి ప్రచురించుటయు;

v సర్వవిషయములనుగుఱించి చేయఁదగు గ్రంథరచనకుఁ బ్రోత్సాహ మొసంగుట;

vi ఆంధ్రభాషలోని మంచిగ్రంథములఁ బండితపరిష్కారము చేయించి నిర్దుష్టముగఁ బ్రచురించుట;

vii తెలుఁగుభాషకును వాఙ్మయమునకును సంబంధించిన విషయములను జర్చించు నొక పత్రికను బ్రకటించుట;

viii తెలుఁగువాఙ్మయమునకు సంబంధించిన విషయములను గుఱించి చర్చించుటకుఁగాను సాంవత్సరికసభల నేర్పాటుచేయుట;

ix తెలుఁగు సాహిత్యవిషయమునఁ బరీక్షలఁ గావించి పారితోషికములను, సాహిత్య పట్టములను, యోగ్యతాపత్రికలను నొసంగుట;

x ఒక పుస్తకభాండాగారమును స్థాపించి సాగించుట ఇందు ప్రధానముగాఁ దెలుఁగు గ్రంథము లుండవలయును; వ్రాఁతప్రతులుగూడ నుండవలయును;

xi తెలుఁగుభాషయొక్కయు వాఙ్మయముయొక్కయు నభివృద్ధికి నుపకరించు నన్ని కార్యములను జేయుట.